RNI.No. APTEL/2014/57702
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam

Classified Ads English / Telugu
- బహిరంగ ప్రకటనలు
- లీగల్ నోటీసులు
- ఉద్యోగ
- వ్యాపార

Change of Name | Lost of Documents | Legal Notices
Wanted Employees | Real Estate | Public Notices
సెల్: 9247698676

# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal

రిపోర్టర్లు కావలెను...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా
పని చేయుటకు ఆసక్తిగల,
అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.
- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్
సెల్: 9247698676


సంపుటి : 12 ‖ సంచిక : 84 ‖ గుంటూరు ‖ ఆదివారం, జూలై 27, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 1.00 ‖ పేజీలు : 12



## నాడు స్పీకర్ చేతిలో చివాట్లు తిన్నా

- సోమనాథ్ ఛటర్జీ లోక్‌సభ స్పీకర్‌గా ఉన్న సమయంలో ఆయనను తొలిసారి కలిసినప్పుడు ధూమపానం చేసే ఎంపీల కోసం స్మోకింగ్ రూం ఏర్పాటు చేయాలని కోరా
- ఆ అలవాటు లేని వారికి ఇబ్బంది కలగదని ఆయనను అభ్యర్థించా
- కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు

# బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ప్రమోషన్ లక్ష్యం



- 5 రోజులు.. 29 కార్యక్రమాలు
- సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన
- తొలిరోజు తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం
- ముఖ్యమంత్రి వెంట మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, నారాయణ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు
- ప్రవాసాంధ్రులను ఏపీ అభివృద్ధిలో భాగస్వామ్యం వహించేలా
- ఏపీ నుంచి ఎగుమతులు పెంచడానికి..

**అమరావతి**


రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు ఆకర్షించడం, బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ప్రమోషన్ లక్ష్యంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్ లో పర్యటించనున్నారు. శనివారం హైదరాబాద్ నుంచి సింగపూర్‌కు ప్రయాణమవుతున్న సీఎం... జూలై 27 ఉదయం 6:25కి సింగపూర్ చాంఘీ ఎయిర్‌పోర్ట్‌కి చేరుకుంటారు. ఐదు రోజుల పాటు సింగపూర్‌లో ఆ దేశానికి చెందిన పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులతో సమావేశం కానున్నారు. అలాగే వివిధ ప్రాంతాలను సందర్శించనున్నారు. ముఖ్యమంత్రి - మిగతా3లో



### ఏపీ మద్యం కేసు..

## నిందితుల నివాసాల్లో సిట్ సోదాలు

- ఏపీ మద్యం కుంభకోణం.. రాజ్ కసిరెడ్డి సంస్థల్లో సిట్ సోదాలు
- ఇప్పటికే అరెస్టు చేసిన బాలాజీ గోవిందప్ప భారతీ సిమెంట్స్‌లో డైరెక్టర్‌గా ఉండటంతో ఆ కంపెనీలో సోదాలు
- రాజ్ కసిరెడ్డికి చెందిన రీసోర్స్ వన్ కంపెనీలో కూడా సిట్ సోదాలు
- ఇప్పటికే అరెస్టు అయిన చాణక్యకు చెందిన టీ గ్రిల్ రెస్టా రెంట్‌లో కూడా సోదాలు
- ఏపీ లిక్కర్ స్కాం భారతి సిమెంట్ కేంద్రంగా నడిచిందని అనుమానాలు



## హిరాకుద్ జలాశయానికి వరదపోటు

- ఈ జలాశయం గరిష్ట నీటి మట్టం పరిమితి 630 అడుగులు కాగా ప్రస్తుతం 609.39 అడుగులు
- జలాశయం లోనికి ప్రతి సెకన్‌కు 2.51 లక్షల క్యూసెక్కులు
- సెకనుకు 2.75 లక్షల క్యూసెక్కులు వరద నీరు విడుదల

## లొంగిపోయిన అగ్ర మావోయిస్టులు

- ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా
- ఇటీవల ప్రజల్లో బాగా చైతన్యం వచ్చింది
- పోలీసు బలగాలు ఎప్పటికప్పుడు జాయింట్ ఆపరేషన్‌లు చేస్తున్నాయి
- ఏపీ పోలీసులు ఫీల్డ్ లెవల్లో బాగా పని చేసి మంచి ఫలితాలు చూపించారు
- వయలెన్స్ పోతేనే ఎక్కడైనా అభివృద్ధి సాధ్యమవుతుంది
- గతంలో లొంగిపోయిన మావోయిస్టులకి కూడా నేడు రివార్డులు అందజేస్తున్నాం
- మావోయిస్టులు పునరాలోచన చేయాలి

**విజయవాడ**

ఇద్దరు మావోయిస్టు అగ్ర దంపతులు శనివారం సరెండర్ అయ్యారు. మావోయిస్ట్ పార్టీలో సుమారు 34 సంవత్సరాలకు పైగా పనిచేసిన సీనియర్ మావోయిస్టులు జోరిగె నాగరాజు అలియాస్ కమలేశ్, ఆయన భార్య మేడక జ్యోతీశ్వరి అలియాస్ అరుణ ఏపీ పోలీసుల ఎదుట లొంగిపోయారు. - మిగతా3లో






## సైనికులకు న్యాయ సేవ

- 'దేశానికి రక్షణ కల్పించండి.. మీ సమస్యలతో మేం పోరాడుతాం'
- నల్సా ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ సూర్యకాంత్
- 'నల్సా వీర్ పరివార్ సహాయతా యోజన 2025' ప్రారంభం


## ప్రమాదంలో రాష్ట్ర ఆర్థిక స్థిరత్వం

- మరింతగా దిగజారిన ఏపీ ఆర్థిక స్థితి..
- వైఎస్ జగన్ ఆందోళన
- ఆదాయాలు లేకపోగా శరవేగంగా అప్పులు పెరుగుతున్నాయ్
- ప్రభుత్వ విధానాలతో ఏపీ అప్పుల్లో కూరుకుపోయింది
- మొదటి త్రైమాసికంలో రాష్ట్రంపై ఆర్థిక ఒత్తిడి ఏర్పడింది
- ఏపీలో ఆర్థిక స్థిరత్వం, నిర్వహణ సరిగా లేనేలేదు



**తాడేపల్లి**

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి పాలనలో దిగజారిన ఆర్థిక పరిస్థితిపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరపు మొదటి త్రైమాసికంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్రంగా దిగజారిందని గణాంకాలతో సహా పేర్కొన్నారాయన. కాగ్ విడుదల చేసిన మంత్లీ కీ ఇండికేటర్ ప్రకారం.. రాష్ట్ర ఆర్థిక స్థిరత్వం ప్రమాదంలో ఉందని వైఎస్ జగన్ అభిప్రాయపడ్డారు. ఆ నివేదికలో.. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ వనరులు (పన్నులు, - మిగతా3లో



## ముంబై-పుణే ఎక్స్‌ప్రెస్‌వేపై భారీ ప్రమాదం

- 20 వాహనాలు ఢీ
- ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించగా సుమారు 16 మంది గాయాలు
- ఎక్స్‌ప్రెస్‌వే పలు గంటలపాటు వాహనాలు
- 5 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్



## రాబోయే రెండు రోజులు ఏపీలో వర్షాలే.. వర్షాలు

- పలుచోట్ల భారీ వర్షాలు పడే అవకాశం
- ఉత్తరకోస్తా తీరం వెంట బలమైన ఈదురు గాలులు
- ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలి
- మత్స్యకారులు వేటకు వెళ్లకూడదు
- విశాఖపట్నం వాతావరణ శాఖ అధికారుల వెల్లడి

# వందనం... అయోమయం



- తల్లికి వందనం పథకం అనేక మందికి అందలేదు.
- అనేక కారణాలతో పథకం వారికి అందకపోవడంతో గ్రామ, వార్డు సచివాలయాల చుట్టూ తిరుగుతున్నారు.
- అన్ని అర్హతలున్నా తమకు పథకం నగదుఅందలేదని తల్లిదండ్రులు ఆందోళన
- సాంకేతిక కారణాలను చూపి వారికి నగదు జమ చేయలేదు
- దీంతో రాష్ట్ర వ్యాప్తగా తల్లికి వందనం కోసం తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారు

**విజయవాడ**

తల్లికి వందనం పథకం అనేక మందికి అందలేదు. అనేక కారణాలతో పథకం వారికి అందకపోవడంతో గ్రామ, వార్డు సచివాలయాల చుట్టూ తిరుగుతున్నారు. తల్లికి వందనం పథకం కింద ఏడాదికి పదమూడు వేల రూపాయలు ఒక్కొక్క విద్యార్థికి ప్రభుత్వం ఇస్తున్న నేపథ్యంలో అన్ని అర్హతలున్నా తమకు పథకం నగదుఅందలేదని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. సాంకేతిక కారణాలను చూపి వారికి నగదు జమ చేయలేదు. దీంతో రాష్ట్ర వ్యాప్తగా తల్లికి వందనం కోసం తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారు. - మిగతా3లో

# సంపాదకీయం

## మహిళా సాధికారత ఆవశ్యకత

ఎల్ఐసి కేవలం ఒక కార్పొరేట్ దిగ్గజం మాత్రమే కాదు, దేశాన్ని బాగా అర్థం చేసుకున్న విశిష్ట ప్రభుత్వ రంగ సంస్థ. మహిళలకు ఉపాధి కల్పనలో దాని స్థానం ప్రత్యేకం. 1960లలో భారతదేశంలో తాను అందించే పాలసీలు కేవలం బీమా రక్షణకే పరిమితము కాకుండా, సేవింగ్స్ అంశంపై కూడా ఎల్ఐసీ దృష్టి పెట్టింది. పిల్లల చదువులకూ, యువతుల పెళ్లిళ్లకూ అందివచ్చేలా మధ్యంతర, తుది చెల్లింపులు, బీమారక్షణ ఉండే పాలసీలను రూపొందించింది. సంస్థ చొరవ కారణంగా చాలా మంది గృహిణులు ఎల్ఐసి ఏజెన్సీ తీసుకుని విశేషంగా రాణించారు.ప్రస్తుతం ఎల్ఐసి సంస్థలో మొత్తం ఏజెంట్ల సంఖ్య 14.80 లక్షలు పైబడి కాగా , అందులో మహిళా ఏజెంట్ల సంఖ్య ఐదు లక్షలు పైమాటే.మూడేండ్లపాటు పరిమితులతో కూడిన స్టైఫెండ్‌ను చెల్లించే బీమా సఖి అనబడే ఒక ఉపాధి పథకం మహిళల కోసం ప్రత్యే కంగా జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి) అమలు పరుస్తున్నది. 2024 డిసెంబర్ 9 ప్రధానమంత్రి చే ప్రారంభించబడిన ఈ పథకం కేవలం నిరు ద్యోగ మహిళలకోసం రూపొందించబడింది. ఈ మధ్యకాలంలో ఈ పథకం కింద 2 లక్షల పైగా మహిళా ఏజెంట్లను (2,05,896)ఎల్ఐసి నియమించింది.సౌత్ సెంట్రల్ జోన్ పరిధిలో (తెలంగాణ, కర్నాటక, ఆంధ్రప్రదేశ్) ఇప్పటికే 45 వేల మంది బీమా సఖులుగా నియామకాలు పొందారు. ఐఆర్డిఎఐ నిబందనలానుసారం ఈ పథకం కింద ఎల్ఐసిలో ఏజెన్సీ తీసుకుని నిర్దేశిత పరిమిత వ్యాపారం సేకరించిన ప్రతి ఒక్కరికీ మొదటియేడు రూ.7వేలు, రెండవయేడు రూ.6వేలు, మూడో యేడు రూ.5వేల స్టైఫెండ్ చెల్లించబడుతుంది. ఈ పథకం దేశంలోని నిరుద్యోగాన్ని రూపుమాపుతుందని చెప్పలేం గానీ అర్ధంతరంగా చదువును ఆపేసి ఉపాధి నిస్సహాయతలో ఉన్న ఔత్సాహికులకు ఇది మంచి అవకాశమని చెప్పవచ్చు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నత చదువులు మానేసిన చాలామంది సబలలకు తమను తాము మలచుకునేందుకు ఇది ఒక సదవకాశం. ఈ పథకాన్ని ప్రారంభించడానికీ, తదనంతర ప్రక్రియలకు ఎల్ఐసి వ్యయప్రయాసలకోర్చి ఉండవచ్చు. అయితే ఎల్ఐసి లక్ష్యాలలో భాగంగా గ్రామీణ ప్రాంతాలకు బీమా వ్యాపారాన్ని విస్తరింపజేయాలంటే బీమా సఖి ఒక మంచి ప్రయత్నమే. ఇందులో అంచెలంచెలుగా ఎదిగే అవకాశమూ ఉన్నది. వీరు ఐదేళ్లు ఏజెంట్‌గా పనిచేస్తే, అప్రెంటిస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ అవడానికి అర్హత పొందుతారు.నిర్ణీత సర్వీసు, వయసూ దాటిన తర్వాత గ్రాట్యుటీ, వారసత్వ కమీషనూ లభించే వెసులుబాటూ ఉన్నది.గత ఆర్థిక సంవత్సరంలో బీమా సఖి పథకం ద్వారా రూ 62.36 కోట్లు చెల్లించిన ఎల్ఐసి,ఈ ఏడాది రూ 520 కోట్లు చెల్లించాలని లక్ష్యం పెట్టుకుంది.

కోవిడ్-19 మహమ్మారి బీమాను ప్రాథమిక ఆర్థిక అవసరంగా చూసేలా బీమా వైపు ప్రజల దృక్పథాన్ని మార్చింది. ఇండియా స్పెండ్ సర్వే ప్రకారం, భారతీయ కుటుంబాలు తమ ఆదాయంలో 39శాతం రుణ వాయిదాలపై, 32శాతం వారి అవసరాలకు, 29శాతం విచక్షణా వ్యయంపై ఖర్చు చేస్తాయి.అత్యల్ప నికర పొదుపు ఉన్నప్పటికీ, ఎల్ఐసి చక్కటి మార్కెటింగ్ వ్యూహంతో జీవిత బీమా రంగంలో ముందంజలో ఉంది.ప్రభుత్వరంగ బీమా సంస్థలు విస్తృత వర్గాల ప్రజలను చేరుకోవడానికి ప్రత్యేక మైన, తక్కువ ఖర్చుతో కూడిన, సులభంగా అర్థమయ్యే ఆరోగ్య ప్రణాళికలను రూపొందిస్తున్నాయి. సంఘటిత రంగ ఉపాధులలో మహిళా భాగస్వామ్యం దేశంలో నామమాత్రమే. అందుకే ఇలాంటి ప్రయత్నం ఆహ్వానించదగినదే. ప్రభుత్వ, ప్రయివేటు వ్యవస్థల్లోని సంఘటిత, అసంఘటిత రంగాలన్నీ ఇలాంటి ప్రయత్నాలకు శ్రీకారం చుట్టాలి. ఎందుకంటే నైపుణ్య లోపం యువతలో ఎక్కువవుతుండటం వల్ల ఉపాధి సాధన కష్టమౌతున్నదని అంతటా వినిపిస్తున్న రాగం. అందుచేత నైపుణ్య స్థాయిని బట్టి నూతనా విష్కరణల ద్వారా కొత్త ఉపాధిని కల్పిస్తే క్రమం తప్పని స్థిరత్వం ఏర్పడటం సులభం. కానీ అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టీకరణల ద్వారా జరుగుతున్న ఉపాధి కల్పనలో మధ్యవర్తుల ప్రమేయం పెరిగి యాజమాన్యమిచ్చే మొత్తం పారితోషికంలో కోతలు పెట్టి చెల్లిస్తున్నారు.

అంతే కాకుండా ఉన్న ఉపాధిలోనే జీవిత కాలం కొనసాగవలసి వస్తుంది. కానీ ప్రభుత్వ రంగంలో ఉపాధి పొందినప్పుడు పారితోషికంలో కోతలేవీ లేకపోవడమే కాకుండా కాలక్రమేణా రావలసిన ఎదుగుదలలో ఎలాంటి నష్టమూ ఉండదు.

65శాతం మంది భారతీయులు 35 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గలవారు. ఈ యువ మార్కెట్‌ను ఉపయోగించుకోవడానికి ,ఈ యువతరం విభిన్న అవసరా లను తీర్చడానికి, గ్రామీణ ప్రాంతాల్లో ఏజెంట్ల నైపుణ్యాలను పెంపొందించడానికి ఒక క్రమబద్ధమైన ప్రచారాన్ని పెంచడానికి, తద్వారా బీమా విస్తృతిని పెంచడానికి బీమా సఖి పథకం ఉపయోగపడవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో బీమా సఖి యోజనను ప్రోత్సహించడానికి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖతో ఎల్ఐసి ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. గ్రామీణ కుటుంబాలకు వారి కుటుంబ ఆదాయాన్ని మెరుగుపరచడం దీని ప్రధాన ఉద్దేశ్యం. బీమా ఉత్పత్తుల వినూత్న రూపకల్పనను ఎల్ఐసి చేపడుతున్న ఈ సందర్భంలో, బీమా సఖి ద్వారా నియామకాలు పొందిన వారు తమ కుటుంబ ఆదాయాలు పెంచుకోవడమే గాక, గ్రామీణ ప్రాంతాల్లో బీమా వ్యాప్తికి దోహద పడతారని ఆశిద్దాం.

# భారత ఖ్యాతిని చాటిన అబ్దుల్ కలామ్



అబ్దుల్ కలామ్.. ఈ పేరు తెలియని భారతీయుడు ఉండడంటే ఆశ్చర్యం లేదు. భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయుడు ఆయన. ఓ మధ్య తరగతి కుటుంబంలో జన్మించి.. నిరంతర శ్రమతో ఉన్నత శిఖరాలు అధిరోహించిన ఆయన జీవిత ప్రస్థానం నిజంగా అద్భుతం. దేశం కోసం పెళ్లి చేసుకోకుండా బ్రహ్మచారిగా ఉండిపోయిన ఆయన జీవితం ఆదర్శం. అనితర సాధ్యమైన విజయాలను తన ఖాతాలో వేసుకోవడం గొప్పతనం. శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా దేశానికి సేవలందించిన కలాం. హార్ట్ స్టంట్ రూపొందించడం లోనూ పాత్ర పోషించారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి అబ్దుల్ కలాం. భారతదేశంలో ఉన్న అతికొద్దిమంది గొప్ప శాస్త్రవేత్తల్లో ఏపీజే అబ్దుల్ కలాం ఒకరు. ఆయన జయంతి ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా జరుపుకుంటారు. అబ్దుల్ కలాం తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరం లో ఒక ముస్లిం కుటుంబంలో 1931 అక్టోబర్ 15న జన్మించాడు. తండ్రి పేరు జైనలబుద్దీన్ మరాకాయర్, తల్లి పేరు అషియమ్మా జైనబుల్బుద్దీన్. అబ్దుల్ కలాం పూర్తి పేరు అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలాం ఆర్థికంగా వెనుకబడిన, కుటుంబానికి సహాయం చేయడానికి చిన్న వయసు లోనే న్యూస్ పేపర్లు వేసేవాడు. రామేశ్వరానికి కొద్ది దూరంలో ఉన్న రామనాథపురంలో స్కెచ్ మెట్రిక్యులేషన్ స్కూల్లో పదో తరగతి వరకు చదువు కున్నాడు. చదువు అంత అంత మాత్రమే అయినప్పటికీ నేర్చుకోవాలనే తపన ఎక్కువగా ఉండేది. స్కూల్లోనే ఉపాధ్యాయుడు ఒకసారి సముద్రపు ఒడ్డుకు తీసుకువెళ్లి పక్షి ఎలా ఎగురుతుందో చూపించాడు. అప్పటి నుండి కలాం కూడా పక్షిలా ఎగరాలను కున్నాడట. ఎలాగైనా పైలెట్ కావాలని అనుకున్నాడు. తరువాత తిరుచ్చిలో సెయింట్ జోసెఫ్ కళాశాలలో డిగ్రీ పట్టా పొందాడు. కలాం తన చిన్ననాటి కోరిక నిజం చేసు కోవడానికి మద్రాసులోని ఎమ్ఐటీల్లో చేరాడు. ఐతే ఇన్స్టిట్యూట్ లో చేరాలంటే వెయ్యి రూపాయలు ఫీజు కట్టాల్సి వచ్చింది. కానీ ఆయన తండ్రి దగ్గర లేనపుడు కలాం అక్క తన రెండు గాజులు అమ్మి ఫీజ్ కట్టింది. ఎలాగైనా బాగా చదివించాలని ఉన్నతమైన స్థానంలో చూడాలని తన కుటుంబ సభ్యులు పడుతున్న కష్టాన్ని తన మీద వాళ్లకు నమ్మకాన్ని చూసి చలించి పోయాడు. చివరకు స్కాలర్షిప్ సహాయంతో ఎం ఐ టి లో ఏరోనాటికల్ ఇంజనీరింగ్ పూర్తి చేయగా, అందులో నాటికల్ ప్రవేశ పరీక్షల్లో 8 ఉద్యోగాలు ఉంటే తనకు 9వ స్థానం రావడంతో తృటిలో పైలెట్ అయ్యే అవకాశాన్ని కోల్పోయాడు. కలాం తన చిన్ననాటి కల చేజారి పోయింది. 1960 కలాం డీఆర్డీఓ (%ఐ=ఐూ%)లో ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఎస్టాబ్లిష్మెంట్ లో శాస్త్రవేత్తగా చేరారు. అక్కడ భారత సైన్యం కోసం ఒక ఓవర్ క్రాఫ్ట్ డెవలప్ చేయడం ఆయన పని. కొన్ని రోజులకి ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్ రీసెర్చ్ నుండి కలాం కి ఇంటర్వ్యూకు రమ్మని పిలుపు వచ్చింది. ఇప్పుడు దీనినే ఇస్రోగా పిలుస్తున్నారు. ప్రొఫెసర్ విక్రం సారాభాయ్ ఇంటర్వ్యూ చేశారు. అలా కలాం రాకెట్ ఇంజనీరుగా సెలక్ట్ అయ్యారు. విక్రం సారాభాయ్, కలాం కలిసి ఇస్రో ను ఎంతగానో అభివృద్ధి చేశారు. 1962లో భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రోలో చేరి, ఇతర శాస్త్రవేత్తలతో కలసి అనేక కృత్రిమ ఉపగ్రహాలను విజయ వంతంగా ప్రయోగించారు. రోహిణి ఉపగ్రహాన్ని జూలై 1980లో విజయవంతంగా భూమి సమీప కక్ష్యలోకి వదిలిన భారత దేశపు తొలి స్వదేశీ ఉపగ్రహ ప్రయోగ వాహనంని అభివృద్ధి చేయడంలో ప్రాజెక్టు డైరెక్టరుగా ఆయన కృషి ఎంతో ఉంది. శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి అబ్దుల్ కలాం. క్రమంలో ఆరు నెలలపాటు రాకెట్ లాంచింగ్ టెక్నిక్ మీద ట్రైనింగ్ కోసం అమెరికాలోని "నాసా" వెళ్లే అవకాశం దక్కింది. భారత్ నుండి అంతరిక్షంలోకి శాటిలైట్ పంపాలనేది ప్రొఫెసర్ సారాభాయ్ కోరిక. శిక్షణ పూర్తి అయిన తర్వాత కలాం... సారాభాయ్ మరియు సతీష్ సహకారంతో "రోహిణి" అనే శాటిలైట్ ని అంతరిక్షంలోకి పంపడానికి ఎస్ఎల్వి-3 అనే రాకెట్ ని అభివృద్ధి చేశారు. దేశంలోని ప్రజలందరికీ ఎస్ఎల్వి-3 మీదే కళ్ళు ఉన్నాయి. కలాంతో పాటుగా అక్కడ ఉన్న ఎంతోమంది కష్టపడి నిర్మించిన 22 మీటర్ల పొడవైన ఎస్ఎల్వి-3 లాంచ్ అయింది. 315 సెకండ్ తర్వాత సెకండ్ స్టేజ్ పేలిపోయి సముద్రంలో కుప్పకూలి పోయింది. కలాంకు ఏదో తెలియని ఆవేదన. దేశ ప్రజల అందరి కళ్లు ఆవిరై పోయాయి. మళ్ళీ తిరిగి 1980 2 వ ఎస్ఎల్వి-3 రెడీ చేశారు. మొదటి దాని లాగానే ఇది కూడా ఫెయిల్ అవుతుందని వ్యాఖ్యానించారు. 18 జూలై 1980 లో ఎస్ఎల్వి-3 రోహిణి విజయ వంతంగా ప్రవేశ పెట్టింది..అంతరిక్షం లోకి శాటిలైట్ ని పంపగలిగే కెపాసిటీ ఉన్న దేశాల లిస్టులో భారతదేశం కూడా చేరింది. భారత అంతరిక్ష ప్రయోగాలు పునాదులు పడ్డాయి. ఆ నాటి ప్రధానమంత్రి గాంధీ ఫోన్ చేసి ప్రత్యేకంగా అభినందించారు. ఆ తర్వాతి సంవత్సరం 1981లో కలాంకు పద్మభూషణ్ అవార్డు దక్కింది. ఆ తరవాత మన ఆర్మీ కోసం అగ్ని, పృథ్వి, నాగ్, ఆకాశ్ త్రిశూల్ వంటి శక్తివంతమైన మిస్సైల్ లు తయారు చేసి మన దేశాన్ని ఎవరి మీద ఆధారపడని ఒక శక్తివంతమైన దేశంగా మార్చారు. అందుకే కలాంను మిసైల్ మాన్ అంటారు. ఆయన నాయకత్వంలో ఇస్రో ఎంతో అభివృద్ధి చెందింది. 1982లో, ఆయన డీఆర్డీవో డైరక్టరుగా తిరిగి బాధ్యతలు చేపట్టి గైడెడ్ మిస్సైల్స్‌పై దృష్టి కేంద్రీకరించారు. అగ్ని, పృథ్వి, క్షిపణి మిస్సైళ్ళ అభివృద్ధి చేసి ప్రయోగించడంలో కీలక పాత్ర పోషించారు. అంటే దేశానికి తొలి మిస్సైల్‌ను అందించిన ఘనత ఆయనదే. అందుకే ఆయనకు "మిస్సైల్ మాన్" అనే పేరు కూడా వచ్చింది. ఆ తర్వాత జూలై 1992లో దేశ రక్షణ మంత్రికి సాంకేతిక సలహాదారుగా నియమితులయ్యారు. అలాగే, భారత ప్రభుత్వానికి ప్రధాన సాంకేతిక సలహాదారుగా కేబినెట్ హోదాలో కొనసాగారు. అబ్దుల్ కలాం కృషి ఫలితంగా 1998లో పోఖ్రాన్-%××% అణుపరీక్షలు విజయ వంతంగా పూర్తి చేయడం జరిగింది. ఈ అణు పరీక్షతో భారతదేశాన్ని అణ్వస్త్ర రాజ్యాల సరసన చేర్చిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఇంటిగ్రేటెడ్ గైడెడ్ మిస్సైల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగ స్వామిగా ఆయన్ను "మిస్సైల్ మాన్" అని పిలుస్తారు. 1898లో వాజ్ పేయి ప్రధానమంత్రి సమయంలో అమెరికన్ శాటిలైట్స్ కి దొరకకుండా "పోక్రాన్" అనే ప్రదేశంలో "ఆపరేషన్ శక్తి" అనే పేరుతో విజయవంతంగా న్యూక్లియర్ టెస్ట్ చేయడంలో కలాం పాత్ర ఎంతగానో వుంది. గత ఎన్డీయే ప్రభుత్వ హయాంలో వాజ్‌పేయి ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో అంటే 2002 జూలై 18వ తేదీన భారత రాష్ట్రపతిగా ఎన్నిక కాగా, జూలై 25న రాష్ట్రపతి భవన్‌లో అడుగు పెట్టారు. ఆయనకు నాటి ఎన్డీయే మిత్రపక్షాలతో పాటు ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ కూడా మద్దతు ఇవ్వడంతో 90 శాతానికి పైగా ఓట్ల మెజార్టీతో రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. అబ్దుల్ కలాం మన దేశానికి ఏ రాజకీయ అనుభవం లేకుండా పదకొండవ రాష్ట్రపతిగా ఎన్నికైన జ్ఞాని. కలాం సమయంలో ఎక్కవ మందిని కలుసుకున్న రాష్ట్రపతిగా, పీపుల్స్ ప్రెసిడెంట్ అని అంటారు. అబ్దుల్ కలాం గారు పెళ్లి చేసుకోలేదు. అంతేకాదు, వైద్య రంగంలో పోలియో బాధితుల కోసం, తేలికపాటి పరికరాల రూపకల్పన చేయడానికి ఎంతో కృషి చేశారు. భారత ప్రభుత్వం "భారతరత్న"' "పద్మవిభూషణ్", "పద్మభూషణ్" పురస్కారాలతో గౌరవించింది. అబ్దుల్ కలాం పూర్తిగా శాకాహారి. మద్యపాన వ్యతిరేకి. బ్రహ్మచారి. మత ఘర్షణలను నిరసించే శాంతి కాముకుడిగా పేరు గడించారు. ఈయన వింగ్స్ ఆఫ్ ఫైర్, సైంటిస్ట్ టు ప్రెసిడెంట్ వంటి అనేక పుస్తకాలను రచించారు. 84 సంవత్సరాల వయసులో జూలై 27, 2015 సోమవారం సాయంత్రం షిల్లాంగ్‌లోని ఏఐఎంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ అబ్దుల్ కలాం మధ్యలో కుప్పకూలి పోయి, స్థానిక బెథాని ఆస్పత్రికి తరలించబడి, 45 నిమిషాల వ్యవధిలోనే కన్నుమూశారు.



రామ కిష్టయ్య సంగన భట్లు...

# అనితర సాధ్యాలు...సంగం లక్ష్మీబాయి సేవలు

తెలంగాణ సాయుధ పోరాటంతో పాటు స్వాతంత్ర్య సంగ్రామంలో మహిళలను ముందుండి నడిపించిన ధీర వనిత ఆమె. బాలికల, స్త్రీల సంక్షేమం కోసం నిరంతరం తపించి, జీవితాంతం చిత్తశుద్ధితో పాటుపడిన సేవా నిరతికి ప్రతిరూపం ఆమె. స్వాతంత్ర్య సమర యోధురాలుగా తామ్రపత్ర గ్రహీత ఆమె. శాసన సభ్యురాలిగా, విద్యా మంత్రిణిగా, ఆంధ్రప్రదేశ్ సామాజిక, సంక్షేమ సలహా బోర్డు కోశాధికారిణిగా, హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ మహిళా విభాగం కన్వీనర్‌గా, ఆంధ్ర మహిళా సభ సభ్యురాలిగా, అంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ బాధ్యు రాలిగా సమర్థ వంతంగా పనిచేసి, ప్రశంసలు అందుకున్న బహుముఖ ప్రజ్ఞాశాలి ఆమె. ఆమే ఆంధ్రప్రదేశ్ నుండి లోక్‌సభ సభ్యురాలైన తొలి మహిళగా గుర్తింపు పొందిన సంగం లక్ష్మీబాయి. సంగం లక్ష్మీబాయి(జూలై 27, 1911 – జూన్ 3, 1979) 1911, జూలై 27 న ఘటకేసర్ సమీపం లోని ఒక కుగ్రామంలో జన్మించారు. బాల్యం లోనే తల్లిదండ్రులు, చిన్నతనం లోనే వివాహమై భర్త చని పోవడంతో ఆమె అనాథ అయ్యారు. చాలా చురుకైన బాలిక కావడంతో మద్రాసు ఆంధ్ర మహిళా సభలో చదువుకునే అవకాశం లభ్యమైంది. కార్వే విశ్వ విద్యాలయం, ఉన్నవ లక్ష్మీ బాయమ్మ ప్రారంభించిన శారదా నికేతన్, మద్రాసు ఆర్ట్స్ కళాశాలలో చదువు కున్నారు. అక్కడ ఉన్నత చదువుల అనంతరం తిరిగి హైదరాబాద్‌కు చేరుకున్నారు. నారాయణ గూడలో ఉన్న రాజా బహదూర్ వెంకట్రామిరెడ్డి ఉమెన్స్ కాలేజ్ హాస్టల్ బాధ్యతలు చూసు కుంటూనే మరోవైపు స్వాతంత్ర్యో ద్యమంలో కీలకపాత్ర పోషించారు. ఎంతోమంది మహిళలను ఉద్యమాల్లో భాగస్వాములను చేశారు. ఆమె సాంఘిక సేవలోనే పూర్తి సమయం వెచ్చించి ఆ తర్వాత రాజకీయాలలో చేరారు. ఆమె విద్యార్థిగా ఉన్న రోజులలో సైమన్ కమీషన్ ను వ్యతిరేకించారు. ఉప్పు సత్యాగ్రహం (1930-31) లో క్రియాశీలంగా పాల్గొని ఒక సంవత్సరం జైలు శిక్ష అనుభవించారు. స్వామి రామానందతీర్థ ఆధ్వర్యంలో సాగిన నిజాం వ్యతిరేక ఉద్యమంలో ముఖ్య పాత్ర వహించారు. 1932లో శాసనోల్లంఘనలో పాల్గొని అరెస్ట్ అయి రాయవెల్లూరు జైలులో శిక్ష అనుభవించారు. ఆమె వినోభా భావే యొక్క తొలి పాద యాత్రకు తెలంగాణలో సారథ్యం వహించారు. 1950లో భూదానో ద్యమ యాత్ర కోసం తెలంగాణకు వచ్చిన ఆచార్య వినోబా బావే ఉపన్యాసాలను తెలుగులోకి అనువదించారు. ఆయన సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు 16 గ్రామాలు తిరిగి 314 ఎకరాల భూమిని సేకరించారు. 1947-48లో తెలంగాణ విమోచనోద్యమం లోనూ పాల్గొన్నారు. విమోచన అనంతరం సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఆమె 1952 లో నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం నుంచి హైదరాబాదు రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యారు. బూర్గుల రామకృష్ణారావు కేబినెట్‌లో విద్యాశాఖ సహాయ మంత్రిగా 1954 నుంచి 1956 వరకు బాధ్యతలు నిర్వర్తించారు. ఆమె హయాంలోనే తెలంగాణ జిల్లాల్లో బాలికల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలు ప్రారంభమయ్యాయి. మంత్రిగా సంపాదన మొత్తాన్ని స్త్రీ సేవాసదన్‌కు ఉపయోగించారు. 1955లో దాన్ని తన సహచరులైన కేవీ రంగారెడ్డి, ఎ.శ్యామలాదేవి, పి.లలితాదేవి, పాశం పాపయ్య, ఎం.భోజ్‌రెడ్డితో కలిసి ఇందిరా సేవా సదన్‌గా రిజిస్టర్ చేయించారు. తద్వారా అనాథ మహిళలు, శిశువులకు ఉచిత విద్యనందించారు. సంతోష్ నగర్ చౌరస్తాలో ప్రస్తుతం ఐ.ఎస్.సదన్ గా పిలవబడుతున్న ప్రాంతంలో ఆమెకు రెండెకరాల స్థలంలో ఇల్లుండేది. తమ సొంత ఇంటిలోనే అనాథ శరణాలయాన్ని ప్రారంభించారు. అదే కాకుండా రాధికా మెటర్నిటీ హోమ్, వసు శిశువిహార్, మాశెట్టి హనుమంతు గుప్తా బాలికల ఉన్నత పాఠశాలల యొక్క స్థాపనలో ఆమె పాత్రలు మరిచి పోలేనివి. లక్ష్మీబాయి సేవల గురించి తెలుసుకున్న నాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ స్వయంగా వచ్చి సాయం చేశారు. నాటి డిప్యూటీ సీఎం కొండా వెంకట రంగారెడ్డితో పాటు ఇందిరా గాంధీ కూడా సేవా సదనం నిర్వహణకు తోడ్పాటు అందించారు. 1957లో మెదక్ నియోజక వర్గం నుండి 2వ లోకసభకు ఎన్నిక య్యారు. 1962 లో 3వ లోకసభకు ఎన్నికయ్యారు. మూడవ సారి 1967లో 4వ లోకసభకు వరుసగా మెదక్ లోకసభ నియోజకవర్గం నుండి ఎన్నికయ్యారు. హైదరాబాదు యాదవ మహాజన సమాజం అధ్యక్షురాలిగా, అఖిల భారత విద్యార్థి సంఘం ఉపాధ్యక్షు రాలిగా, హైదరాబాదు ఫుడ్ కౌన్సిల్, ఆంధ్ర యువతి మండలి అధ్యక్షురాలిగా పని చేశారు. ఆంధ్రప్రదేశ్ సామాజిక సంక్షేమ సలహా బోర్డుకు కోశాధికారిణిగా, హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెస్ మహిళా విభాగ కన్వీనరుగా ఉన్నారు. ఆమె పద్దెనిమిదేళ్ల పాటు ఆంధ్ర మహిళా సభ సభ్యురాలిగా ఉన్నారు. ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, అఖిల భారత కాంగ్రెసు కమిటీ బాధ్యురాలిగా కొన్నాళ్లు పని చేశారు. స్వాతంత్ర్య సమర యోధురాలిగా గుర్తించిన భారత ప్రభుత్వం ఆమెకు తామ్రపత్రం ఇచ్చి గౌరవించింది. 1979లో మరణించే వరకు లక్ష్మీబాయి స్త్రీలు, బాలికల సంక్షేమం కొరకు నిర్విరామ, అసమాన కృషి చేశారు.

# మూత్రపిండాల వైద్యంలో ఆద్యుడు

భారతదేశ వైద్య రంగ చరిత్రలో అత్యంత గౌరవనీయ స్థానం పొందిన వైద్యులలో డాక్టర్ రాజ్ వీర్ సింగ్ యాదవ్ ముందుంటారు. ఆయనే భారత దేశంలో మొట్టమొదటి మూత్రపిండ మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించిన శస్త్ర వైద్యుడు. ఆయన విజ్ఞాన పూరిత వైద్య నైపుణ్యంతో పాటు దేశ ప్రజల ఆరోగ్య సేవలో చేసిన అసాధారణ కృషికి గుర్తింపుగా పద్మశ్రీ అవార్డు వరించింది. దేశానికి వైద్యపరంగా మార్గ దర్శకుడిగా నిలిచిన ఈ మహోన్నత వ్యక్తిత్వం గల వైద్యుని జీవితాన్ని, సేవలను సవివరంగా విశ్లేషిద్దాం.డాక్టర్ రాజ్ వీర్ సింగ్ యాదవ్ 1937 జూలై 27న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం లోని బదౌన్ జిల్లాలోని నౌలిహరనాథ్పూర్ గ్రామంలో జన్మించారు. ప్రాథమిక విద్య తర్వాత లక్నో విశ్వ విద్యాలయానికి అనుబంధంగా ఉన్న కింగ్ జార్జ్ మెడికల్ కాలేజీలో వైద్య విద్యార్హతలు పొందారు. 1961లో ఎంబీబీఎస్, 1964లో ఎంఎస్ (జనరల్ సర్జరీ) పూర్తి చేశారు. తరువాత 1974లో ఇంటర్నేషనల్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్, 1977లో అమెరికన్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్ సర్టిఫికెట్లను పొందారు. ఈ సాంప్రదాయ, అంతర్జాతీయ ప్రమాణాల నైపుణ్యం ఆయనకు వైద్యరంగంలో విశిష్ట స్థానం కల్పించింది. 1973లో చండీగఢ్‌లోని ప్రఖ్యాత పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ లో ఆయన నేతృత్వంలో భారతదేశపు మొట్టమొదటి మూత్రపిండ మార్పిడి శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించ బడింది. ఈ ఆపరేషన్ వైద్య చరిత్రలో ఘనతను సాధించిన మైలురాయిగా నిలిచింది. ఆ కాలంలో సాంకేతిక పరిజ్ఞానం పరిమితంగా ఉండగా, ఓ రోగికి కొత్త జీవితం ప్రసాదించడం అతని వైద్య నైపుణ్యం, ధైర్యానికి అద్భుత ఉదాహరణ. ఇది కేవలం వైద్య విజయం కాదు, దేశ ప్రజారోగ్య చరిత్రలో ఒక గొప్ప ఉపాధి క్షేత్రాన్ని తెరలేపిన సంఘటన. ఆయన వైద్య సేవలు ఢిల్లీ ప్రభుత్వాసుపత్రులలో, ముఖ్యంగా రామ్ మనోహర్ లోహియా ఆసుపత్రి, గ్రేటర్ కాలకజీ ఆసుపత్రి వంటి ప్రఖ్యాత ఆసుపత్రులలో కొనసాగాయి. ఆయన శస్త్ర వైద్య విభాగానికి నాయకత్వం వహిస్తూ అనేకమంది శిక్షణ పొందిన వైద్యులను ట్రాన్స్ప్లాంటేషన్ స్పెషలిస్టులుగా తీర్చిదిద్దారు. కేవలం రోగుల సేవే కాకుండా, వైద్య విద్యార్థుల విద్యను, పరిశోధనను ప్రోత్సహించారు. ట్రాన్స్ప్లాంటేషన్‌కు సంబంధిత నైతిక, న్యాయపరమైన విధానాల రూపకల్పన లోనూ ఆయన గణనీయమైన పాత్ర పోషించారు.ఆయన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం 1982లో పద్మశ్రీ అవార్డుతో డాక్టర్ రాజ్ వీర్ సింగ్ యాదవ్‌ను సత్కరించింది. మూత్రపిండ మార్పిడి శస్త్ర చికిత్సల రంగంలో భారత దేశంలో ఈ అవార్డు అందుకున్న మొట్టమొదటి వైద్యుడు ఆయనే. అంతేకాకుండా, దేశ అధ్యక్షులు నీలం సంజీవ రెడ్డి, జ్ఞానీ జైల్ సింగ్, ఆర్. వెంకటరామన్‌లకు గౌరవ వైద్యుడిగా సేవలందించారు. ఇది ఆయన వైద్య నైపుణ్యానికి, వ్యక్తిత్వ మహిమాన్వితానికి అద్దం పడే ఘనత.ఆయన సేవా భావాన్ని, దాతృత్వాన్ని మరింత విస్తరించేందుకు "రాజ్ వీర్ సింగ్ యాదవ్ ఫౌండేషన్" స్థాపించబడింది. ఈ సంస్థ భారతీయ సమాజాల్లో ఆరోగ్య, విద్య, సాధికారత తదితర రంగాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంది.డాక్టర్ యాదవ్ 2016 ఫిబ్రవరి 4న మరణించారు. ఆయన మరణం దేశ వైద్య సమాజానికి తీరని లోటు. కానీ ఆయన వేసిన పునాదులపై వేలాది మంది వైద్యులు నేడు దేశవ్యాప్తంగా మూత్రపిండ మార్పిడి సేవలందిస్తున్నారు. ఆయన చూపించిన మార్గం, నిబద్ధత, మానవతా విలువలు వైద్యసేవలోనూ, సామాజిక రంగాల్లోనూ చిరస్థాయిగా నిలుస్తాయి. వైద్య విజ్ఞానానికి, సేవాభావానికి మహోన్నత ప్రతీకగా నిలిచిన డాక్టర్ రాజ్ వీర్ సింగ్ యాదవ్ గురించి చెప్పినప్పుడు "వైద్యో నారాయణో హరిః" అన్న వాక్యం సహజంగా గుర్తుకు వస్తుంది. ఆయన జీవితానికి, సేవా యాత్రకు అదే యథార్థ కీర్తి.

# పిల్లల జీవితాల్లో కీలక భూమిక అమ్మనాన్నలదే !

"మాతృదేవోభవ, పితృదేవోభవ" అంటున్నది హిందూ సమాజం. అమ్మ లేనిదే జన్మ లేదు. నాన్న లేనిదే లోక జ్ఞానం కలగదు. అమ్మ బుడిబుడి అడుగులు వేయిస్తే, నాన్న బిడ్డ చేయి పట్టి లోకాన్ని పరిచయం చేస్తాడు. అమ్మ నాన్నలే ఆది దేవతలు. శిశువుకు తొలి గురువు అమ్మ అయితే రెండవ గురువుగా నాన్న నిలుస్తాడు. పిల్లల్ని కనడానికి ముందు నుంచే అమ్మనాన్నలు సంతానవృద్ధి కోసం తమ జీవితాలను అంకితం చేస్తారు. గర్భం దాల్చిన అమ్మ నవ మాసాలు కడుపులో బిడ్డను మోసి, పోషించి, ప్రసవ వేదనను అనుభవించి, బిడ్డను కని, తను పునర్జన్మను పొంది మురిసి పోతుంది. శిశు దశ నుంచి పెరిగే ప్రతి క్షణం నాన్న పాత్రతో పాటు త్యాగం అనన్యసామాన్యంగా ఉంటుంది. అమ్మనాన్నలకు పిల్లలే ప్రపంచం, వారి అభివృద్ధే ఆనందం, వారి నవ్వులే తమ అంతిమ లక్ష్యం అని మనకు తెలుసు. తల్లితండ్రులు అయ్యే వరకు అమ్మనాన్నల పాత్ర మనకు పూర్తిగా అవగతం కాదు. నేటి డిజిటల్ యుగంలో పిల్లలకు, తల్లితండ్రులకు మధ్య ఏవో తెలియని తెరలు అడ్డుపడుతున్నాయి. తల్లితండ్రులు పిల్లలతో గడపడానికి విలువైన సమయమే సన్నపూసైంది. తల్లిదండ్రుల ప్రాధాన్యాన్ని గ్రహించి, వారితో జీవితకాలం చేతిలో చేయి వేసి నడవడం, పిల్లలతో తల్లిదండ్రుల సంబంధాలు బలపడడం, జీవిత చరమాంకంలో తల్లితండ్రులకు ఆసరాగా ఊతకర్ర వలె నిలవడం అనే లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని నాటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ తీసుకున్న నిర్ణయం మేరకు ప్రతి ఏట నాలుగవ ఆదివారం, అనగా 27 జూలై 2025 రోజున "నేషనల్ పేరెంట్స్ డే లేదా జాతీయ తల్లితండ్రుల దినోత్సవం" పాటించడం 1995 నుంచి ఆనవాయితీగా మారింది. తల్లితండ్రులు పంచే బేషరతు ప్రేమ, పెంపకంలో చూపే ప్రత్యేక శ్రద్ధ, పిల్లల ఎదుగుదలలో చూపే అలుపెరుగని తపనలకు ప్రత్యామ్నాయం లేదు. పిల్లలు ఎదిగిన తర్వాత తమ తల్లితండ్రులను అక్కున చేర్చుకొని, ఊత కర్రగా మారి, వారి ఆయురారోగ్యాలకు మనస్ఫూర్తిగా దోహదపడాలి, అమ్మానాన్నల రుణం కొంతైనా తీర్చుకునే ప్రయత్నాలు చేయాలి. తల్లి ప్రత్యక్ష పేగు బంధం పరమ పవిత్రం. తండ్రి తెర వెనుక త్యాగాలు పిల్లల ఎదుగుదలకు మూల స్థంభాలు. జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం రోజున తమ జన్మ ప్రదాతలను తగు రీతిలో దైవ సమానంగా సన్మానించుకోవాలి. కుటుంబ పెద్దలుగా తల్లితండ్రులు తమ పిల్లలకు జీవితకాలం పాటు రక్షణ గొడుగులు. కుటుంబానికి ఇల్లు తండ్రి అయితే ఆ ఇంటి దర్వాజకు ఆకు పచ్చ తోరణం, గడపకు పసుపు పారాణి లాంటి శుభం అమ్మ అవుతుంది. 2025 జాతీయ తల్లితండ్రుల దినం వేదికగా ఎదిగిన పిల్లలకు తల్లితండ్రులను చూసుకునే బాధ్యతలను వివరించడం జరగాలి. తల్లితండ్రులు పిల్లలకు భావోద్వేగ మద్దతు, అవసర పోషణను అందించడం, ఉజ్వల భవితకు బాటలు వేయడం, లోక జ్ఞానాన్ని అందించడం, సంస్కారాలను నూరి పోయడం, క్రమశిక్షణ కల్పించగలగడం లాంటి ప్రధాన అంశాలపై దృష్టి పెడతారు. వృద్ధ తల్లిదండ్రులు పిల్లల నుండి ఆప్యాయతను మాత్రమే కోరుకుంటారని నేటి యువత తెలుసుకోవాలి. పిల్లల శారీరక, మానసిక, సామాజిక, భావోద్వేగ, ఆధ్యాత్మిక అభివృద్ధికి అమ్మానాన్నలు హద్దులు లేని మద్దతు ఇస్తారు. పిల్లల కనీస అవసరాలను తీర్చడం, విద్యాబుద్ధులు నేర్పించడం, సంరక్షణ బాధ్యతలు తీసుకోవడం, నైతిక శిక్షణను ఇవ్వడం, ప్రోత్సాహ స్ఫూర్తిని అందించడం, వివిధ సమయాల్లో అవసర సహాయం చేయడం, అవ్యాజమైన ప్రేమ – అనంతమైన ఆప్యాయతలను పంచడం, మానవ సంబంధాలను ఏర్పరచడం లాంటి గురుతర బాధ్యతలను తల్లిదండ్రులు స్వచ్ఛందంగా, తమ జీవిత ఏకైక లక్ష్యంగా తీసుకుంటారు. అలాంటి అమ్మానాన్నలను ఎదిగిన పిల్లలు చక్కగా, గౌరవంగా, భాద్యతగా, ఆప్యాయంగా చూసుకోవడం, వారి త్యాగాలకు ధీటుగా పిల్లలు తిరిగి రుణం తీర్చుకోవడం కనీస కర్తవ్యం అని తెలుసుకొని మసలు కోవాలి. అమ్మానాన్నలను ఆది దేవతలుగా భావించాలి, వారి రుణాన్ని కొంతైనా తీర్చుకునే విశ్వ ప్రయత్నం చేయాలి.

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





మంచిర్యాల జిల్లా జూలై 26(వుదయం ప్రతినిధి): ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం ఉదయం 8 గంటలకు జిల్లా కేంద్రంలోని షెడ్యూల్డ్ కులాల సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, వసతి గృహ పరిసరాలను పరిశీలించి, మెస్ కమిటీ సభ్యులతో రోజువారి ఆహార పట్టిక అమలుపై వివరాలు అడిగి తెలుసుకుని, విద్యార్థినులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు ఇతర అన్ని సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించడం జరుగుతుందని, ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నిత్యవసర సరుకులు వినియోగించాలని, విద్యార్థులకు వేడి భోజనం, శుద్ధమైన త్రాగునీరు అందించాలని తెలిపారు. వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వసతి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థినుల మానసిక పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సరైన మార్గ నిర్దేశం చేసి వారిలో మనోధైర్యాన్ని కల్పించాలని సంక్షేమ అధికారిని ఆదేశించారు. వసతి గృహ సంక్షేమ అధికారి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. వసతి గృహంలో నెలకొన్న నీటి సమస్య కలెక్టర్ దృష్టికి తీసుకురాగా బోర్ వెల్ మంజూరు చేసి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం మంచిర్యాల పట్టణంలోని సాయికుంటలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు అందుతున్న సదుపాయాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వర్షాకాలం అయినందున విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకు పాటించవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు సిహెచ్. దుర్గాప్రసాద్, సహాయ సాంఘిక సంక్షేమ అధికారి ఎం. రవీందర్, వసతి గృహ సంక్షేమ అధికారి డి. చందన సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోటరీక్లబ్ సెంట్రల్ 3150 ఆధ్వర్యంలో ప్రోటీన్ పౌడర్, పండ్ల పంపిణీ




వరంగల్, జూలై 26(వుదయం జిల్లా ప్రతినిధి) : రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ అధ్యక్షులు మదూరు గణేష్ సెక్రటరీ పొన్న హరినాథ్ కోశాధికారి బండారు కుమారస్వామి, సభ్యుల సీకేఎం హాస్పిటల్ ఆర్ఎంఓ మురళి ఆధ్వర్యంలో నిర్వహించిన పౌష్టికాహారం లోపంతో ఉన్న వందల మంది గర్భిణీ స్త్రీలకు శస్త్రచికిత్స చేసుకున్న మహిళలకు ఉచితంగా ప్రోటీన్ పౌడర్ పండ్ల పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ సర్వీస్ లో భాగంగా ఆర్ ఎం ఓ అడిగిన వెంటనే 180 లీటర్ల ఐదు డస్ట్ బిన్స్ హాస్పిటల్ నందు పరిశుభ్రత లో భాగంగా ఓపీ ఆవరణలో ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ వరంగల్ 3150 స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు %¯అ% బేతి అశోక్ బాబు, జూలూరి కృష్ణమూర్తి ,పోరండ్ల రత్నాకర్ ,మొగిలి చంద్రమౌళి, కిరణ్ కుమార్ ,కోడం రాజేందర్ ,రమేష్ , చీర తిలక్ ,సతీష్ కుమార్ ,డ్యూటీ డాక్టర్లు ,సిబ్బంది ,పోలీసు వారు ,మెడికల్ షాప్ యజమాని యాదగిరి ,ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు రోటరీ క్లబ్ వరంగల్ అధ్యక్షులకు మరియు సేవ సంస్థ సభ్యులకు ఆర్ ఎం ఓ మురళి కృతజ్ఞతలు తెలిపారు.

# మరికల్ బస్టాండ్ లో వరి నాట్లతో నిరసన తెలిపిన బిఆర్ఎస్



మరికల్ మండలజూలై 26(వుదయం ప్రతినిధి): కేంద్రంలోని శనివారం మరికల్ బస్టాండ్ గుంతలు గుంతలుగా ఉండడంతో టిఆర్ఎస్ మండల నాయకుడు ఎల్ తిరుపతయ్య సమావేశంలో మాట్లాడుతూ గుంతలు గుంతలు గా ఉండడంవల్ల పార్టీ నాయకులు వరినాట్లతో నిరసన తెలిపారు మరికల్ బస్టాండ్ అధ్వానంగా ఉందని మరి ఇంతకుముందు మాజీ ఎమ్మెల్యే ఎస్సార్ రెడ్డి కోటి 70 లక్షల రూపాయలు మంజూరు చేశారని మరియు ఇంతవరకు కనీసం పనులు చేపట్టలేదని ఆయన అన్నారు అధికారులు వెంటనే స్పందించి సిసి రోడ్లు వేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు బసంతయ్య సూరి టిచంద్రశేఖర్ అచ్చు శీను రవి గౌడ్ కమల్ తోపాటు అధిక సంఖ్యలో టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ



మధిర జూలై 26 (వుదయం ప్రతినిధి) 100 రోజులు కార్యాచరణ ప్రణాళికలో వనమహోత్సవంలో భాగముగా శనివారం మధిర మున్సిపల్ కార్యాలయం నందు మధిర కమిషనర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం 17,18 వార్డులలో మొక్కల పంపిణీ కార్యక్రమము నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమములో మున్సిపల్ అధికారులు మెప్మా ఆర్పీలు,స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.

# గురుకులాలను సందర్శించిన తహసీల్దార్ రాంబాబు



మధిర జూలై 26 (వుదయం ప్రతినిధి) మధిర మండలం కృష్ణాపురం గ్రామంలో ఉన్న జ్యోతిబా పూలే మరియు సాంఘిక సంక్షేమ పాఠశాలలు,కళాశాలలను మధిర మండల తహసీల్దార్ పరిశీలించడం జరిగింది. ఎడ తెరపి లేని వర్షాల నేపథ్యంలో మధిర మండలంలోని గురుకులాల్లో వసతులను పరిశీలించడం జరిగింది. వర్షాల వలన కలిగే వివిధ సమస్యలు వివరాలను అడిగి తెలుసుకున్న తహసీల్దార్ రాంబాబు తగు చర్యలను తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచించారు.

# నెట్టెంపాడు కుడి కాలువకు భూసేకరణ త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ బి.ఎమ్ సంతోష్**

గద్వాల జూలై 26 (వుదయం ప్రతినిధి) జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు.

శనివారం కలెక్టర్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్లో పెండింగ్ ఆయకట్టు భూ సేకరణ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు (కుడి కాలువ) కు సంబంధించి భూసేకరణ పనులను సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. భూసేకరణ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే రైతులకు నోటీసులు అందజేయడం జరిగినందున భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం కింద 99/బి, 100 ప్యాకేజీ కింద మంజూరైన చెక్కులను అందజేసేసి భూములను వెంటనే



స్వాధీనం చేసుకొని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సమన్వయలతో పనులను వేగవతంగా చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస రావు, జిల్లా ఇరిగేషన్ అధికారి శ్రీనివాసరావు, ఇరిగేషన్ శాఖ డి ఈ, ఏ ఈ లు, గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్, ధరూర్ తహసిల్దార్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్లపాడులో అక్రమనకు గురైన ఎస్సీ కాలనీ భూమిని సర్వే చేసి బోర్డర్స్ ఏర్పాటు చేయాలని మండల తహసిల్దార్ కి వినతి పత్రం.



మధిర జూలై 26 (వుదయం ప్రతినిధి) మధిర మండలం తొండలగోపవరం గ్రామపంచాయతీ శివారు గ్రామం తొర్లపాడు ఎస్సీ కాలనీకి సంబంధించిన భూమి సర్వేనెంబర్ 17వ నెంబర్ ప్రభుత్వ పట్టా భూమి అక్రమనకు గురైంది అక్రమణదారులు ఆక్రమించిన భూమిలో వ్యవసాయం చేస్తున్నారు. ఇట్టి ఎస్సీ కాలనీ భూమి సర్వే చేసి ఇట్టి భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని చుట్టూ బోర్డర్ ఏర్పాటు చేయాలని ఇట్టి భూమీలో కమ్యూనిటీ హాల్,లైబ్రరీ ఇతర అవసరాల ఏర్పాటుకు కేటాయించాలని ప్రజల కోరుతున్నారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మద్దాల ప్రభాకర్,అమరయ్య,లాలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో దొంగతనానికి పాల్పడిన వ్యక్తి అరెస్ట్

మంచిర్యాల, జూలై 26(వుదయం ప్రతినిధి): ఆలయంలో దొంగతనానికి పాల్పడిన దొంగను పోలీసులు అరెస్టు చేశారు. జన్నారం మండల కేంద్రంలోని కేతేశ్వర కంకాలమ్మ ఆలయ సముదాయంలోని శివాలయంలో దొంగతనానికి పాల్పడిన అశోక్ ని అరెస్టు చేసినట్లు లక్షెటిపేట సిఐ రమణమూర్తి, జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు.

# చికిత్స పొందుతూ యువతి మృతి

చెన్నూరు, జూలై 26(వుదయం ప్రతినిధి):రామకృష్ణ పూర్ కు చెందిన లావణ్య తండ్రి సత్యంతో కలిసి పెద్దపల్లికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా పెద్దపల్లి మండలం అప్పన్నపేట వద్ద ఈనెల 15న జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి సత్యం అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయాల పాలైన లావణ్య ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందినట్లు ఎస్సై మల్లేష్ తెలిపారు.

# కాగజ్‌నగర్‌లో ఫర్టిలైజర్ షాపులపై కలెక్టర్ తనిఖీలు

కాగజ్‌నగర్, జూలై 26(వుదయం ప్రతినిధి): కాగజ్‌నగర్ పట్టణంలో కొమురంభీం జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దౌత్రే, సబ్ కలెక్టర్ శ్రద్ధ శక్లా శనివారం ఫర్టిలైజర్ షాపులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎరువుల నాణ్యత, ధరలు, లైసెన్స్ లేదని గట్టి పరిశీలన చేసి, డీలర్లను నియమాలు పాటించాలని హెచ్చరించారు. స్టాక్ రిజిస్టర్లు, ఇన్వాయిస్లు పరిశీలించి, ఉల్లంఘనలకు కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. రైతుల హితాన్ని కాపాడేందుకు ఇలాంటివి కొనసాగుతాయని కలెక్టర్ తెలిపారు.

## ఆన్ లైన్ తరగతులు ప్రారంభించిన ఎమ్మెల్యే కలెక్టర్

మానకొండూరు, జూలై 26(వుదయం ప్రతినిధి): విద్య ద్వారా మాత్రమే పేదరికంను నిర్మూలించవచ్చని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. ఇల్లంతకుంట మండలం రహింఖాన్ పేట గ్రామంలో శనివారం తెలంగాణ మోడల్ స్కూల్ లో ఆన్ అకాడమీ ద్వారా ఆన్ లైన్ తరగతులను స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక తనిఖీల్లో భాగంగా పలు పోలీస్ స్టేషన్లను, కార్యాలయం లను సందర్శించి తనిఖీ చేసిన జోగుళాంబ జోన్ డి.ఐ.జి. ఎల్.ఎస్. చౌహాన్





గద్వాల జూలై 26 (వుదయం ప్రతినిధి) వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం రోజు జోగుళాంబ జోన్ డి.ఐ.జి, ఎల్.ఎస్. చౌహాన్ కోదండపూర్ లోని ఆలంపూర్ సర్కిల్ కార్యాలయాన్ని, అలంపూర్, గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్లను, జిల్లా పోలీస్ కార్యాలయంను జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు తో కలిసి సందర్శించి ఆయా స్టేషన్ ల రికార్డ్స్ ను, పరిసరాలను, పోలీస్ స్టేషన్ లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను, జిల్లా పోలీస్ కార్యాలయం లో ఆయా సెక్షన్ అధికారుల రికార్డ్స్ ను తనిఖీ చేశారు. అందులో భాగంగా కోదండపూర్ లోని ఆలంపూర్ సర్కిల్ కార్యాలయాన్ని పరిశీలించారు. సర్కిల్ కార్యాలయానికి సంబంధించిన సర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్ , క్రైం డైజెస్టర్ రికార్డు, ప్రభుత్వ ప్రాపర్టీ రిజిస్టర్, పిటిషన్ రిజిస్టర్ లను పరిశీలించారు. సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ లలో డయల్ 100 కాల్ రాగానే వెంటనే ఆయా పోలీస్ స్టేషన్ ల సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య ను పరిష్కరి%శీ%చేటట్లు చూడాలని, అలాగే బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించేటట్లు ఆయా ఎస్సై ల ద్వారా చర్యలు చేపట్టాలని ఆలంపూర్ సి. ఐ రవి బాబు కు సూచించారు. తరచుగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేయాలని, సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలనీ సూచించారు. ఆలంపూర్, గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్ లను సందర్శించి వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, ఎస్ హెచ్ వో, మెన్ రెస్ట్ రూమ్ , లాక్ అప్ రూమ్ ను తదితర ప్రదేశాలను పరిశీలించారు. స్టేషన్ లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ, సెంట్రీ రిలీఫ్ బుక్, డ్యూటీ రోస్టర్, విలేజ్ రోస్టర్, ప్రాసెస్ రిజిస్టర్, బీట్ డ్యూటీ బుక్స్, సస్పెక్ట్ చెక్ రిజిస్టర్, సుపీరియర్ ఆఫీసర్స్ విసిటింగ్ బుక్స్, ఫైనల్ రిపోర్ట్స్ తదితర రికార్డ్స్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో డి.ఐ.జి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాధ్యతగా విధులు నిర్వహించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ ప్రజల అంచనాలను చేరుకోవాలని అన్నారు. పోలీస్ స్టేషన్ ల నందు 5ఎస్ ను ఎవరి పరిధిలో వారు నిత్యం అమలు అయ్యేటట్లు చూసుకోవాలని, డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని, సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించు కోవాలని సూచించారు. రౌడీ షీటర్స్, సస్పెక్ట్స్, పాత నేరస్థులపై నిఘా పెట్టాలని బ్లూ కోల్ట్స్ సిబ్బందికి అధికారులకు సూచించారు.

**జిల్లా పోలీస్ కార్యాలయ తనిఖీలు**

జిల్లా పోలీస్ కార్యాలయ తనిఖీ కి వచ్చిన గౌరవ డి.ఐ. జి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయ పరిసరాలను పరిశీలించారు. జిల్లా పోలీస్ కార్యాలయం లో వివిధ విభాగాలు అయిన ఎస్ బి, డి సి ఆర్ బి, రికార్డులను, ఏ- సెక్షన్, బి- సెక్షన్ విభాగాల రికార్డులను, హెడ్ క్వార్టర్స్ కు సంభందించిన ప్లాటూన్ రికార్డ్స్, అడ్మిన్ స్టోరీ రికార్డ్స్, బెల్ ఆఫ్ ఆర్మ్స్ (ఆయుధాల) రికార్డ్స్ లను, ఎమ్ టి సెక్షన్ రికార్డ్స్, హోం గార్డ్స్ రిజిష్టర్ లను, డాగ్ స్క్వాడ్ రికార్డులను, రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సంధర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో విభాగాల సిబ్బంది పని తీరును ఎస్పీ డి.ఐ.జి కి వివరించారు. కార్యాలయ సిబ్బంది తో మాట్లాడుతు పోలీస్ సిబ్బంది సర్వీస్ కు సంబందించి వచ్చే విన్నపాల ఉన్నతాధికారుల ఆదేశాల పై ఎప్పటికపుడు పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు ఎస్పీ తీసుకుంటున్న చర్యలపై డి . ఐ.జి సంతృపి వ్యక్తం చేశారు. తెలంగాణ వనమహోత్సవం కార్యక్రమం మాలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంతో పాటు అలంపూర్ సర్కిల్ కార్యాలయం, అలంపూర్, గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీతో కలిసి మొక్కలు నాటారు. అలాగే ప్రతి పోలీస్ శాఖ భూములలో పోలీస్ స్టేషన్ అవరణంలో వనమహోత్సవంలో భాగంగా విరివిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్పీ వై. మొగులయ్య, జిల్లా పోలీస్ కార్యాలయ ఏ.ఓ సతీశ్ కుమార్, సాయుధ దళ డి.ఎస్పీ నరేందర్ రావు, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, ఆలంపూర్, గద్వాల్, శాంతి నగర్ సీఐ లు రవి బాబు, శ్రీనివాస్, టాటా బాబు జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సైలు సిసి లోహిత్ రెడ్డి, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 15 కోట్ల తో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి జూలై 26 (వు దయం ప్రతినిధి) నియోజకవర్గ పరిధిలో 15 కోట్ల నిధులతో శనివారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు జూపల్లి నుండి నెమలిగుట్ట తాండ వరకు రెండు కోట్ల 70 లక్షలతో BT రోడ్డు(3.2 కిలోమీటర్లు) 9 కోట్ల వ్యయంతో జూపల్లి నుండి వంగూర్ గేట్ వరకు బీటీ రోడ్డు నిర్మాణం మరియు

కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ లో 49 లక్షల రూపాయల వ్యయంతో షాపింగ్ కాంప్లెక్స్ మరమ్మతులు మరియు రెండు కోట్ల 70 లక్షలతో రూఫింగ్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు

ఈ సందర్భంగా మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన రైతుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్వకుర్తి ప్రాంతా అభివృద్ధికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పది సంవత్సరాల లో చేయని అభివృద్ధి రెండు సంవత్సరాల లోపే చేసి చూపించామని పేర్కొన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, భూపతి రెడ్డి, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ కుమార్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ ఉమామ నీల యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్ శ్రీనివాస్ రెడ్డి,, సురేందర్ రెడ్డి, పర్వత రెడ్డి, హరికిషన్ నాయక్, మార్కెట్ డైరెక్టర్లు కేశముల కృష్ణ, రాజశేఖర్, రషీద్, పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ఆటో కార్మికుల ఆధ్వర్యంలో ధర్నా




మరికల్ మండల జూలై 26(వుదయం ప్రతినిధి): కేంద్రంలో తాసిల్దార్ ఆఫీస్ దగ్గర శనివారం ఆటో కార్మికుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పివెంకటేష్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు

ఆయన ఈ సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎలక్షన్లో మహాలక్ష్మి పథకం క్రింద ఆటో డ్రైవర్లకు జీవనోపాధి లేక ఇబ్బందుల గురవుతున్నారని సీఎం దృష్టికి తీసుకు వెళ్లడంతో ప్రతి సంవత్సరానికి 12,000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు డబ్బులు ఇవ్వలేదని ఆయన ఆయన అన్నారు మరియు ప్రమాదవసత్తులో మరణించిన లక్ష రూపాయలు ఇన్సూరెన్స్ మరియు అంగవికలాంగులకు 50 వేల రూపాయలు ప్రభుత్వం ఇయ్యాలని ఆయన అన్నారు తాసిల్దార్ రామకోటికి విన్నర పత్రం ఇచ్చారువెంటనే ప్రభుత్వం స్పందించి ఆటో కార్మికులను ఆదుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో గుడిసె కురుమన్న వడ్ల సంతోష్ కుమార్ కె రాజారెడ్డి వి కిషోర్ నాయక్ కే కురుమన్న శ్రీకాంత్ అంజి కే కృష్ణయ్య బి ఆంజనేయులు నరసింహులు గౌడ్ బ్రహ్మానంద రెడ్డి శ్రీను రాములు గౌడ్ కేశవులు తదితరులు పాల్గొన్నారు

## శోభ కిరాణా స్టోర్ ను ప్రారంభించిన మాజీ డిప్యూటీ మేయర్...



కుత్బుల్లాపూర్, జులై 26,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శోభ కిరాణ, జనరల్ స్టోర్ ను నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు మాజీ డిప్యూటీ మేయర్ ను స్థానిక నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మంజునాథ్,191 ఎన్టీఆర్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ రాజేష్, వైస్ ప్రెసిడెంట్ పవన్, జనరల్ సెక్రటరీ పగడాల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి కె.వి.మోహన్, మాజీ ప్రెసిడెంట్ కృష్ణ, కాలనీ వాసులు పూర్ణ, మల్లారెడ్డి, తిరుపతి, ప్రదీప్, మాధవ్ రావు, జితేందర్, రామ్ పర్వేష్, రవీందర్ రెడ్డి, సంపత్, బాలాజీ, రామ్, ఓం ప్రకాష్, బేతపూడి రాజు, మల్లేష్, రామ చారీ, కొండా బాబు,చారీ, స్వామి, బాల కోటయ్య, స్టోర్ యజమానులు శోభ, ఉపేందర్, పవన్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## భరోసా సెంటర్ ద్వారా బాధిత మహిళలకు రక్షణ భరోసా...

### జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్



జగిత్యాల జూలై 26 (వుదయం ప్రతినిధి) లైంగిక వేధింపులు గృహ హింసకు అత్యాచారం కు గురైన బాధితులకు న్యాయ వైద్య సైకాలజికల్ సపోర్టు వంటి సేవలు ఒకే దగ్గర అందించాలన్న సంకల్పంతో భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ తెలిపారు శనివారం జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో భరోసా సెంటర్ యొక్క పని తీరు బాధిత మహిళలకు అందుతున్న సేవల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా లైంగిక భౌతిక దాడులకు గురైన బాధితులకు భరోసా సెంటర్ లో కల్పించే న్యాయ సలహాలు సైకలాజికల్ కౌన్సెలింగ్ వైద్య పరంగా తీసుకుంటున్న చర్యలు మహిళల వేధింపులపై నమోదు అవుతున్న కేసుల వివరాలు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు పొక్సో అత్యాచారా కేసులలో బాధితులను హక్కున చేర్చుకొని వారిలో ధైర్యాన్ని నింపి వారి సమస్యకు సత్వర పరిష్కారం దిశగా అన్ని రకాల సేవలను భరోసా సెంటర్ నందు అందించాలన్నారు డ్యూటీ పరంగా ఎలాంటి సమస్యలున్న మా దృష్టికి తీసుకురావాలని ఒక్కొక్క విభాగానికి చెందిన సిబ్బంది అందిస్తున్న సేవలను వివరంగా అడిగి తెలుసుకొని తగు సలహాలు సూచనలు చేశారు భరోసా సిబ్బందిని ఉద్దేశించి ఎస్పి మాట్లాడుతూ బాధితులకు న్యాయం అందించడంలో ఎలాంటి అలసత్వం చూపరాదని రాత్రి పగలు అని తేడా లేకుండా ఎల్లవేలలా పిల్లల మహిళల రక్షణకు అందుబాటులో ఉండాలని సూచించారు బాధితులకు ఎలాంటి అసౌకర్యం కలగనీయకుండా అన్ని శాఖల అధికారులతో కో ఆర్డినేషన్ తో విధులు నిర్వహించాలన్నారు భరోసా సెంటర్ సేవల గురించి జిల్లాలో విద్యార్థులకు మహిళలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించలని భరోసా సెంటర్ సిబ్బందికి సూచించారు జిల్లాలో భరోసా సెంటర్ ప్రారంభమైన నాటి నుండి సత్ ఫలితాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న భరోసా సిబ్బందిని ఎస్పీ అభినందించారు ఈ సమీక్ష సమావేశంలో సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ భరోసా సెంటర్ కో ఆర్డినేటర్ అనూష లీగల్ అడ్వయిజర్ మౌనిక భరోసా సిబ్బంది సుజాత ప్రతిభ సునీత లక్ష్మీ పాల్గొన్నారు

## వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి...

### ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలి... జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్



జగిత్యాల జూలై 26 (వుదయం ప్రతినిధి) వర్షాకాలం సీజనల్ వ్యాధులు పై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు డెంగ్యూ మలేరియా వ్యాధులు ప్రబలకుండా అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు ఆరోగ్య కేంద్రం ఆవరణంలో పేషంట్ల గదులలో శుభ్రంగా ఉండేలా చూడాలని పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు శనివారం పెగడపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపి సేవలు ఐపీ సేవలు రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్ ఐపీ రికార్డ్స్ మెడికల్ ఫార్మసి ఫీవర్ రిజిస్టర్ పరిశీలించి డాక్టర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు రోజుకు ఎన్ని ఓపి లను చూస్తున్నారని అడిగి తెలుసుకున్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని చుట్టు పక్కల ఖాళీ ప్లేస్ ఆవరణంలో పిచ్చి మొక్కలు ముండ్ల చెట్లు తొలగించి వెంటనే శానిటేషన్ చేపించాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ప్రమోద్ కుమార్ ఎమ్మార్వో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## నేడు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం..

పరకాల జులై 26 (వుదయం ప్రతినిధి): నేడు ఆదివారం రోజున ఉదయం 10:00 గంటలకు పరకాల పట్టణంలోని లలిత కన్వెన్షన్ లో పరకాల మరియు నడికూడ మండలాల్లో శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం ను ఏర్పాటుచేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు,బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి,ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరుకానున్నారు. కావున పరకాల,నడికుడ,పరకాల పట్టణ,ఆత్మకూరు,దామెర, గీసుగొండ, జి డబ్ల్యు ఎం సి ,సంగెం మండలాల బిఆర్ఎస్ పార్టీ మండల,గ్రామ అనుబంధ సంఘాల అధ్యక్షులు,కార్యదర్శులు,కమిటీ సభ్యులు,మాజీఎంపీపీలు,జెడ్పీటీసీలు,ఎంపీటీసీలు, సర్పంచులు, ,కార్పొరేటర్లు,సొసైటీ,మార్కెట్ చైర్మన్లు,డైరెక్టర్లు,యూత్ నాయకులు,నాయకులు,కార్యకర్తలు,పార్టీ శ్రేణులు,అభిమానులు తప్పకుండా హాజరై కార్యక్రమంను దిగ్విజయం చేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు.

## మండల తాహసిల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ...

### జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



జగిత్యాల జూలై 26 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం తహసిల్దార్ కార్యాలయం ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ శనివారం జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్బంగా కలెక్టర్ తెలంగాణ ప్రభుత్వం గత నెల కిందట నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తు ను క్షుణ్ణంగా పరిశీలించి వచ్చే ఆగస్టు నెల 14 వరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు అదే విధంగా మీ సేవా సర్టిఫికెట్లను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సర్టిఫికెట్లను ప్రజలకు అందించవలసిందిగా అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ పెగడపల్లి మండల తహసిల్దార్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి



జన్నారం, జూలై 26(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని ఇందనపల్లి గ్రామంలో శనివారం రోజున న్యాయ సేవ వ్యవస్థలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి లక్షెట్టిపేట ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ సాయి కిరణ్ పాల్గొన్నారు. అందరి మేలుకోసమే చట్టాలను తయారు చేస్తారని, ప్రజలకు మేలు చేయడానికి చట్టాలను రూపొందించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష,లక్షెట్టిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమిరెడ్డి సత్తన్న, వైస్ ప్రెసిడెంట్ నలినికాంత్, సీనియర్ న్యాయవాదులు కిరణ్ కుమార్, పద్మ, తాజుద్దీన్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రవిందర్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీధర్ చారి, హైటికాస్ ప్రతినిధి వెంకట్, గ్రామపంచాయతీ అధికారుల, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలను బహిష్కరిస్తాం.ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్



జన్నారం, జూలై 26(వుదయం విలేకరి) అటవీ ఆంక్షలను వెంటనే తొలగించకపోతే స్థానిక ఎన్నికలను బహిస్కరిస్తామని ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ అన్నారు. జన్నారం మండలాన్ని కవ్వాల్ టైగర్ ఫారెస్ట్ పేరుతో అభివృద్ధికి దూరం చేస్తున్నారని అటవీ ఆంక్షలను వెంటనే తొలగించాలని శనివారం రోజున మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి వారు ర్యాలీ నిర్వహించారు. గత 11రోజులుగా ఆంక్షలు తొలగించాలని కవ్వాల్ చౌరస్తా వద్ద చేస్తున్న దీక్ష కు మద్దతు తెలిపారు. ఈ సంధర్భంగా అయన మాట్లాడుతూ జన్నారం మండలంలో అటవీ అధికారుల ఆగడాలు రోజు రోజుకు మితిమీరి పోతున్నాయన్నారు. అటవీ ఆంక్షల పేరుతో భారీ వాహనాలను జన్నారం మండలం మీదుగా అనుమతించకపోవడంతో అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం రోజున జన్నారంకు వచ్చిన ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు కనీసం దీక్ష ప్రాంగణానికి రాకపోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. అటవీ ఆంక్షలు సమస్యను ఎమ్మెల్యే తీర్చని పక్షంలో రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు సాయి చరణ్, ఈశ్వర్,ప్రదీప్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సేంద్రీయ పద్ధతిలో అధిక దిగుబడి

### ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి



రాయపర్తి జులై 26 (వుదయం ప్రతినిధి): వరి : సేంద్రీయ పద్ధతిలో సాగు చేసినట్లయితే అధిక దిగుబడి లు వస్తాయని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి అన్నారు. మండలం మొరిపిరాల గ్రామంలో రైతుల అవగాహన సదస్సులు లో వ్యవసాయ ఏరువాక సైంటిస్ట్ సారంగం, పాల్గొని తదనంతరం ఆయన మాట్లాడుతు వరి సాగు చేసే రైతులు పచ్చి రొట్ట పైరుగా సాగుచేసిన పెసర, జీలుగ మొదలగు పచ్చి రొట్ట పైర్లను పూత దశలో %బ్యూ% వేసుకొని నేలలో కలియ దున్నాలి. కలుపు యాజమాన్యం : నాటు వేసిన 3-5 రోజుల లోపు ప్రేటిలా క్లోర్ 600 మి. లి. లేదా ప్రిటిలక్లోర్ంసేఫనర్ ( %ూశీటఙ) 600ఎశ్రీ% లేదా ప్రిట్లాక్లోర్ ంబెన్సలఫురాన్మెథయిల్ (%శ్రీఖఅంశీఇ జూశీషవతీ) 4ఎస్త్ర శీతీ%ప్రిట్ లా క్లోర్ం పైరాజోసెలఫురాన్ (%జుతీశీం) 4ఎస్త్ర% ఇసుకలో కలుపుకొని వేసుకోవాలి. వరి నాటు వేసే వారం రోజుల ముందు నారు మడిలో కార్బోఫ్యూరాన్ 3 జి గులికలను ఒక గుంట నారు మడికి 400 గ్రా. ల చొప్పున వేసినచో వరి నారు పెట్టిన తర్వాత గొట్టం రోగం మరియు కాండం తొలిచే పురుగు రాకుండా అరికట్టవచ్చని తెల్పినారు. ప్రత్తి:భాస్వరం ఎరువులైన ఒక బస్తా %ణ్యూ%లేదా ఏదైనా ఒక కాంప్లెక్స్ ఎకరాకు విత్తిన 20 రోజుల లోపు పదనులో వేసుకోవాలి. ఆ తర్వాత కాంప్లెక్స్ ఎరువులను పై పాటుగా వేయకూడదు. 20, 40 ,60,80 రోజులకి 4దఫాలుగా యూరియా 25-30 కిలోలు ం పోటాష్ 10 -15 కిలోలు కలిపి వేసుకోవాలి. ప్రత్తిలో కలుపు నివారణకు క్విజలోఫాఫ్ ఇథైల్ (టర్గా సూపర్) 400 మి.లీ ం పైరితియెబాక్ సోడియం(హిట్ వీడ్) 250 మి.లీ లేదా ప్రొప క్విజఫాఫ్(ఎజిల్)ం పైరితియెబాక్ సోడియం(హిట్ వీడ్) 250 మి.లీ కలిపి ఒక ఎకరా విస్తీర్ణములో పిచికారి చేయాలి. ప్రత్తిలో రసం పీల్చే పురుగు నివారణకు:ప్రత్తి లో రసం పీల్చే పురుగుల కోసం నీలి, పసుపు రంగు జిగురు అట్టలను ఎకరాకు 8-10 చొప్పున వాడాలి. వచ్చదోమ, పెను,పై ముడత మొదలగు రసం పీల్చే పురుగు నివారణ కోసం కాండానికి పూత పూసే పద్ధతిని చేపట్టాలి. ఈ పద్ధతిలో మోనోక్రొటోఫాస్, నీరు 1:4 నిష్పత్తిలో మొదట 30 రోజుల వ్యవధిలో ఒకసారి తర్వాత 45 రోజులలో చేపట్టాలి. తిరిగి 60 రోజుల వ్యవధిలో ఫ్లోనికమిడ్, నీరు 1:20 నిష్పత్తిలో కలిపి కాండానికి పూత పూసే పద్ధతిని చేపట్టాలి. ఈ పద్ధతి వలన ఖర్చు తగ్గును మరియు మేలు చేసే మిత్ర పురుగులు రక్షించబడి పంటను పురుగుల బారినుండి రక్షించగలవు. ప్రత్తి లో గులాబీ రంగు పురుగు ఉధృతి తెలుసుకొనుటకు ఎకరాకు 4 చొప్పున లింగాకర్షకబుట్టలు అమర్చాలి. తొలిదశలో గ్రుడ్లు, చిన్న, చిన్న లార్వా లను చంపు మందులగు వేప సంబంధి [redacted] మార్చి, మార్చి వాడాలి. మొక్కజొన్న :పో [redacted] కలుపు నివారణకు టేంబోట్రియోన్ ద్రా [redacted] అట్రజిన్ 400 గ్రా.లు లేదా హాలో స [redacted] ం అట్రజిన్ 400 గ్రా.లు లేదా టోప్ర [redacted] ంఅట్రజిన్ 400 గ్రా.లు లేదా మీసో ట్రయోన్ ంఅట్రాజిన్ ( కలారీస్ ఎక్స్ ట్రా) 1400 మి.లి ఎకరాకు చొప్పున పిచికారి చేసుకోవాలి. ఘన రూపంలో సాంప్రదాయంగా లభించు రసాయనిక ఎరువులగు డి ఏ పి మరియు యూరియా మొక్కల వినియోగ సామర్థ్యం చాలా తక్కువగా 20 నుండి 40% మాత్రమే ఉన్నందున, వీటికి బదులుగా ద్రవ రూపంలో లభించు నానో డి ఏ పి మరియు నానో యూరియాప్లస్ వివిధ పంటలపై పిచికారి ద్వారా వాడినచో మొక్కల వినియోగ సామర్థ్యం ఆకుల ద్వారా చాలా ఎక్కువగా ఉండగలదు. రైతు సోదర సోదరీమణులకు విజ్ఞప్తి దుక్కి లో వేసుకునే సాంప్రదాయ రసాయనిక ఎరువులగు డి ఏ పి లేదా కాంప్లెక్స్ ఎరువులు లేదా ఎస్ ఎస్ పి, యూరియా, ఎంఓపి మొదలగు దుక్కిలో సిఫారసు చేసిన మేరకు వేసుకోవాలి. తరువాత పై పాటుగా వాడే సాంప్రదాయ ఎరువులకు బదులుగా ద్రవ రూపంలో లభించు నానో యూరియాప్లస్ మరియు నానో డిఏపి పంట పెరుగుదల దశలో అంటే పంట మొలకెత్తిన 30 -35 రోజులకు లేదా నాటిన 20 25 రోజులకు ఎకరాకు అర లీటర్ చొప్పున ఎకరాకు సరిపడా నీటిలో కలుపు కొని పంట ఆకులపై పిచికారి చేయాలి. రెండవ పిచికారి మొదటి పిచికారి చేసిన 15 నుండి 20 రోజుల తర్వాత తిరిగి రెండవసారి కూడా పిచికారి చేసుకోవచ్చును. దీనివలన సాంప్రదాయ ఎరువుల అవసరాన్ని 50% వరకుతగ్గించుకొనవచ్చును. ఇట్టి ద్రవ రూపంలో లభించు నానో యూరియాప్లస్ మరియు నానో డీఏపీ పంట బెట్ట పరిస్థితులు మరియు పంట జాలుబట్టిన సమయంలో కూడా పంటపై పిచికారి చేసినచో ఇట్టి ఎరువులను ఆకుల రంధ్రాల ద్వారా తీసుకొని పంట దిగుబడిని పెంచుటకు దోహదపడును. మార్కెట్లో లభించు నానో యూరియా ప్లస్ మరియు నానో డి ఏ పి ఎరువులను వివిధ పంటలలో, పండ్ల తోటలలో, కూరగాయ [redacted] . వరంగల్ సైంటిస్ట్ [redacted] ర్యక్రమంలో మండల [redacted] ాగభూషణం, ఏ ఈ ఓ [redacted] పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి...

### : ఎమ్మెల్యే కెపి. వివేకానంద్.



కుత్బుల్లాపూర్, జులై 26,(వుదయం ప్రతినిధి),పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ లో పనిచేసే పారిశుధ్ధ్య కార్మికులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్ (పీపీఈ కిట్లను) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పారిశుద్ధ్య కార్మికుల సేవ, శ్రమ వెలకట్టలేనిదని, పరిసరాల పరిశుభ్రతతో ప్రజలంతా ఆరోగ్యంగా ఉండేలా చూస్తూ కరోనా వంటి విపత్కర సమయంలో కూడా తమ సేవలు అందించిన పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం కూడా ఎంతో కీలకమని వారు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారన్నారు. పారిశుద్ధ్య కార్మికులు తమ వ్యక్తిగత రక్షణ కోసం ఈ కిట్లను వినియోగించుకొని జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ నరసింహ, ఏఎంహెచ్ఓ కవిత, ఎస్ఎఫ్ఏ లు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్గిల్ దివాస్ సందర్భంగా నివాళులు

ములుగు, జూలై 26(వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో దేశ రక్షణ కోసం కార్గిల్ యుద్ధంలో విరోచితంగా పోరాడి వీర మరణం పొందిన అమర జవాన్లకు కార్గిల్ దివాస్ సందర్భంగా శనివారం అమర జవాన్ స్థూపం వద్ద అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీసులు, విద్యార్థులుఘన నివాళులర్పించారు. మాజీ సైనికులు, దేశ రక్షణ కోసం పోరాడి మరణించిన ఆర్మీ జవాన్ల త్యాగాలను ఎప్పటికి మరిచిపోమని, వారి కుటుంబాలకు అండగా ఉంటామన్నారు.

### రాయికోడ్ ప్రాంతీయ ప్రజలకు ఎస్ఐ చైతన్య కిరణ్ ముఖ్య సూచనలు

నారాయణఖేడ్, జూలై 26(వుదయం ప్రతినిధి):గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల రాయికోడ్ మండలంలోని కూసూనూర్ గ్రామ శివారులో వాగు నీరు చేరడంతో రాయికోడ్ చౌరస్తా నుంచి రాఘపూర్ వెళ్ళే రహదారి పూర్తిగా నీటమునిగింది. ఈ దారిలో వాహనాలు వెళ్లేందుకు అవకాశం లేకపోవడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శనివారం రాయికోడ్ ఎస్ఐ చైతన్య కిరణ్ తెలిపారు.

## జన్నారం ఐకెపి నూతన ఏపీఎంగా లలిత కుమారి



జన్నారం, జూలై 26(వుదయం విలేకరి) జన్నారం మండల ఐకెపి నూతన ఏపీఎంగా లలిత కుమారి నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. జన్నారం ఐకెపి ఎపిఎంగా పనిచేస్తున్న బుచ్చయ్య జిల్లా కలెక్టరేట్ కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మందమర్రి మండల ఐకేపీ ఏపీఎంగా పనిచేస్తున్న లలిత కుమారి జన్నారం ఏపీఎంగా నియమితులయ్యారు. ఆమె రెండు, మూడు రోజుల్లో బాధ్యతలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు.

## ఎస్సీ ,ఎస్టీ అట్రాసి [redacted] విచారణ



తుంగతుర్తి/ శాలిగౌరారం, జూలై 26,(వుదయం ప్రతినిధి): నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండల పరిధిలోని అడ్లూరు గ్రామానికి చెందిన కడమంచి మహేందర్ (బేడ బుడిగ జంగం) ఎస్సి కులానికి చెందిన వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన జెట్టి వెంకటయ్య అతని కుమారుడు జెట్టి రామకృష్ణ దాడి చేసి దూషించిన సంఘటనలో స్థానిక శాలిగౌరారం పోలీస్ స్టేషన్లో కడమంచి మహేందర్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయమని కంప్లైంట్ చేయడం జరిగింది. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుపై నల్గొండ డిఎస్పి శివరాం రెడ్డి శనివారం [redacted] రం ఎస్సై డి సైదులు,

# నేటి రిటైల్ మార్కెట్ డిజిటల్ లావాదేవీలు, కృత్రిమ మేధల సమ్మేళనం!

– కేయూ ప్రొఫెసర్ బి. సురేష్ లాల్

హనుమకొండ, జూలై 26(వుదయం జిల్లా ప్రతినిధి) : పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి)హనుమకొండలో ఈ రోజు"డిజిటల్ ఎకానమీ ద ఇంపాక్ట్ ఆఫ్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఆన్ గ్లోబల్ మార్కెట్స్ "అనే అంశంపై ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ (ఐ సి ఎస్ ఎస్ ఆర్ ) హైదరాబాద్ వారి సహకారంతో ,కళాశాల ఎకనామిక్స్ విభాగం నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సు ఈ రోజు ముగిసింది.కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి అధ్యక్షత వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకతీయ ప్రొఫెసర్,సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ బి. సురేష్ లాల్ మాట్లాడుతూ ప్రపంచంలో నేటి రిటైల్ మార్కెట్ డిజిటల్ లావాదేవీలు కృత్రిమ మేధల ప్రభావంతో నిండి ఉన్నాయనీ,కంప్యూటర్ పరిజ్ఞానంతో నిత్యావసరాలను సులువుగా తీర్చే సాధనమే కృత్రిమ మేధ అని , ఈ అంశాన్ని సదస్సు ద్వారా తెలియజేయడం ద్వారా సదస్సు విజయవంతమైందని అన్నారు.గౌరవ అతిథిగా విచ్చేసిన మెదక్ డి ఈ ఓ ఆఫీస్ అసిస్టెంట్ డైరెక్టర్ విజయ మాట్లాడుతూ పింగిళి కళాశాలలో జరుగుతున్న జాతీయ సదస్సు ద్వారా కృత్రిమ మేధ




ప్రాధాన్యతను తెలియజేయడంలో సఫలీకృతమైనదని అన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ నూతన విద్యా విధానంలో భాగం అయినా డిజిటల్ లిటరసీకి అనుగుణంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ను అధ్యయనం చేయవలసిన అవసరం ఉందనీ,ప్రపంచ వ్యాప్తంగా నేటికీ రుగుతున్న ఆర్థిక లావాదేవీలు దీనికి నిదర్శనమని అన్నారు.సెమినార్ కన్వీనర్ డా. పి.పద్మ జాతీయ సదస్సు యొక్క ఉద్దేశ్యాన్ని,లక్ష్యాలను, ప్రాధాన్యతను తెలియజేసి రెండు రోజుల సెమినార్ రిపోర్టును అందించారు.జాతీయ సదస్సుకు 150 పరిశోధనా పత్రాలు రావడం నిజంగా గర్వించదగినదని,ఇది డిజిటల్ ఎకానమీ పై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం ప్రాదాన్యతను సూచిస్తుందని అన్నారు.సదస్సు నిర్వహణకు దిశానిర్దేశం చేసిన ప్రిన్సిపాల్ కు, సదస్సు నిర్వహణలో సహకరించిన బోధన బోధనేతర సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేస్తూ గతంలో తనకు గురువై నేడు ఈ కళాశాలలో సహాధ్యాపకురాలుగా ఉన్న ఉదయశ్రీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.సదస్సు కు విచ్చేసిన అతిథులను శాలువా,పుష్పగుచ్ఛం,జ్ఞాపిక లతో ఘనంగా సన్మానించారు.వివిధ కళాశాలల నుండి వచ్చిన ఉపన్యాసకులు,పరిశోధకులు,ఔత్సాహికులు టెక్నికల్ సెషన్ లో తమ పరిశోధన పత్రాలను సమర్పించగా వారికి అతిథుల చేతులమీదుగా సర్టిఫికేట్ లు అందించారు.వివిధ కళాశాలలనుండి వచ్చినమాలతీలత,రమణ,రవీందర్ మొదలైన సహాయాచార్యులు సదస్సు పై ఫీడ్ బ్యాక్ తెలియజేస్తూ ఈ సదస్సు భవిష్యత్తు అవసరాలను తీర్చే విధంగా సదస్సు చర్చల ఫలాలు ఉంటాయని అన్నారు.కార్యక్రమంలోవైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, ఐ క్యూ ఏ సీ కోఆర్డినేటర్ డా .సురేష్ బాబు,అకడమిక్ కో ఆర్డినేటర్ డా. ఎం.అరుణ,అధ్యాపకులు డా. సామ్యూల్ ప్రవీణ్ కుమార్,డా. కె . శ్రీనివాస్,డా. రామకృష్ణారెడ్డి,పి డి సుజాత, మధు, సారంగపాణి,యుగంధర్,బాలరాజు, లకన్ సింగ్,సువర్ణ,రాజేశ్వరి,శ్రీలత,ఉదయశ్రీ,ప్రశాంతి,జ్యోతి, రాజు,రాజిరెడ్డి, రాంరెడ్డి ,రమేష్ కుమార్,మమత,సునీత కవిత,అరుణ,సుమలత, సమత,రత్నమాల, లక్ష్మీ కాంతం,రేణుకవివిధ విభాగాల అధిపతులు మరియు బోధన బోధనేతర సిబ్బంది,ఇతర కళాశాల అధ్యాపకులు,పరిశోధకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో అవార్డు అందుకున్న తమలపాకుల సైదులు.

కోదాడ టౌన్ జూలై 26(వుదయం) కోదాడ పట్టణానికి చెందిన సూక్ష్మ కళాకారుడు, రెండుసార్లు ఇండియా బుక్ ఆఫ్ రికార్డు గ్రహీత తమలపాకుల సైదులుకు నార్త్ ఢిల్లీ కల్చరల్ అకాడమీ నేషనల్ అవార్డ్ వరించింది. కాగా ఈరోజు శనివారం హైదరాబాదులో జరిగిన త్యాగరాయ గాన సభ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రివర్యులు సముద్రాల



వేణుగోపాల చారి, విశ్రాంత న్యాయమూర్తి మధుసూదన్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. గతంలో సూక్ష్మ కళారూపాలు 501 బియ్యపు గింజలపై ఎనిమిది భాషల జాతీయ గీతం రాయడం జరిగిందని 13 మిల్లిలా చెస్ బోర్డు విత్ కాయిన్స్ వంటి ఎన్నో కళారూపాలు తాను తయారు చేసినందుకు గుర్తింపుగా తనకు అవార్డు రావడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. తమలపాకుల సైదులకు అవార్డు రావడం పట్ల పలువురు కోదాడ పట్టణ ప్రముఖులు అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.

# విద్యార్థినులు పూర్తి స్ఫూర్తి పొంది ఉన్నత లక్షాలు సాధించాలి.

**వరంగల్ జిల్లా హయ్యర్ ఎడ్యుకేషన్ నోడల్ అధికారి ప్రొఫెసర్ మల్లం నవీన్.**

వరంగల్ జూలై 26(వుదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా హయ్యర్ ఎడ్యుకేషన్ నోడల్ అధికారి ప్రొఫెసర్ మల్లం నవీన్ వర్ధన్నపేట ట్రైబల్ వెల్ఫేర్ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, ఐఏఎస్, ఆదేశాల మేరకు వర్ధన్నపేట ట్రైబల్ వెల్ఫేర్ బాలికల ఆశ్రమ పాఠశాలలో జీవన కౌశలాల పై స్ఫూర్తి ప్రోగ్రాం ను జిల్లా హయ్యర్ ఎడ్యుకేషన్ నోడల్ అధికారి ప్రొఫెసర్ మల్లం నవీన్ నిర్వహించినట్టు తెలిపారు. వారు మాట్లాడుతూ సమాజం లో ఉన్న మంచిని గ్రహిస్తూ తమ భావి జీవితానికి సోపానాలు ఏర్పాటు చేసుకోవాలని, మంచి విలువలతో కూడిన విద్యను పొందుతూ పెద్దలక్ష్యాల సాధన కోసం నిరంతరం శ్రమిస్తూ ముందుకు సాగాలని



సూచించారు. విద్యార్థులందరి శ్రేయసు కోసం అనునిత్యం కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్కి, తెలంగాణ ప్రభుత్వానికి జీవితంలో మీరు ఏదైనా సాధించి తీరాలని ఉన్నత ప్రమాణాలతో జీవితంలో అత్యున్న స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్, గురువులతో పాటు విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# సైనికుల త్యాగాలకు ప్రతిబింబం "కార్గిల్ దివస్"

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల జిల్లా జూలై 26(వుదయం ప్రతినిధి): సైనికుల త్యాగాలకు ప్రతిబింబం "కార్గిల్ దివస్" అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తాలో డి.సి.పి. ఎ.భాస్కర్, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్ లతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సైనికులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కార్గిల్ దివస్ కార్యక్రమాన్ని కార్మికుల త్యాగాలకు ప్రతిబింబమని, భావితరాలకు తెలిసే విధంగా జరుపుకుంటున్నామని తెలిపారు. 1999 లో నావీ, ఎయిర్ ఫోర్స్, ఆర్మీ సమిష్టిగా పోరాడి మన దేశ సరిహద్దులను కాపాడారని, ఆ సమయంలో పోరాడి అమరులైన సైనికుల త్యాగాలను స్మరించుకోవాలని తెలిపారు. భారత దేశాన్ని సరిహద్దులలో సైనికులు 365 రోజులు 24 గంటలు ప్రతి క్షణం కంటికి రెప్పలా కాపాడుతున్నారని,

దేశ ప్రజల రక్షణ కోసం అందరినీ వదిలి దేశ సేవలో ఉన్నారని తెలిపారు. నిరంతరం విధులు నిర్వహిస్తున్న సైనికులకు గౌరవంగా కార్గిల్ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొనాలని తెలిపారు. మాజీ సైనికులకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పోలీస్ అధికారులు, ఎన్.సి.సి. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ చౌరస్తాలో ఘోర ప్రమాదం

**ద్విచక్రవాహనంపై వెళ్తున్న తండ్రి, కుమార్తె మృతి**

రంగారెడ్డి జూలై 26(వుదయం ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ చౌరస్తాలో శనివారం ఉదయం ఘోర ప్రమాదం జరిగింది. ట్యాంకర్ లారీ ఢీకొట్టడంతో ద్విచక్రవాహనంపై వెళ్తున్న తండ్రి, కుమార్తె మృతి చెందారు.సీఐ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. షాద్‌నగర్‌కు చెందిన మచ్చేందర్.. శంషాబాద్ వర్ధమాన్ కళాశాలలో బీటెక్ చదువుతున్న తన కుమార్తె మైత్రిని కాలేజీకి పంపించేందుకు బైక్‌పై బస్టాప్‌కు బయలుదేరారు. షాద్‌నగర్ చౌరస్తా వద్దకు రాగానే



వీరి ద్విచక్రవాహనాన్ని ట్యాంకర్ లారీ ఢీకొట్టింది. మచ్చేందర్ ఘటనాస్థలిలోనే మృతి చెందగా, మైత్రికి తీవ్రగాయాలై లారీ టైర్ల మధ్యలో ఇరుక్కు పోయింది. కాపాడండి అంటూ మైత్రి చేసిన ఆర్తనాదాలు స్థానికులను కంటతడి పెట్టించాయి.ప్రమాదం జరిగిన వెంటనే అతి కష్టం మీద తన మొబైల్‌ను సమీపంలో ఉన్న ఓ వ్యక్తికి ఇచ్చి కుటుంబ సభ్యులకు ఫోన్ చేయాలని ప్రాధేయపడటం అక్కడి వారిని కన్నీరు పెట్టించింది. అదే సమయంలో స్నేహితురాలి నుంచి మైత్రికి ఫోన్లు రావడంతో.. స్థానికులు ప్రమాదం విషయం చెప్పి ఆమె బంధువులకు సమాచారం అందేలా చేశారు. కాసేపటికి మైత్రి కూడా కన్నుమూసిందని సీఐ తెలిపారు. లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# చట్టాలపై అవగాహనతో ఉజ్వల భవిష్యత్తు

**మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి సయ్యద్ ఉమర్.**



కోదాడ టౌన్ జూలై 26(వుదయం) విద్యార్థులు న్యాయ సేవల పై అవగాహన పెంచుకొని చదువుపై దృష్టి సారించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి సయ్యద్ ఉమర్ అన్నారు. శనివారం కోదాడ పట్టణంలో రేస్ ఐఐటి, మెడికల్ బాలికల కళాశాలలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశ నుండి చట్టాలపై అవగాహన పెంచుకుంటే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని ముఖ్యంగా కళాశాలలో యువత ఏమాత్రం తప్పటడుగు వేసిన భవిష్యత్తులో జీవితం అంధకారంగా మారే అవకాశం లేకపోలేదు అన్నారు. చట్టాలు, ఉచిత న్యాయ సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ర్యాగింగ్, మాదకద్రవ్యాల వినియోగం, ఫోక్సో చట్టాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకట రెడ్డి , బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నరసయ్య,సీనియర్ న్యాయవాది గట్ల నర్సింహారావు, టి.సీతారామరాజు, చలం ,దొడ్డ శ్రీధర్, జానీపాషా, కె.శరత్ కుమార్,ఆవుల మల్లిఖార్జున్, ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాస్, మండవ మధు, శివశంకర్ దుర్గాప్రసాద్,పారా లీగల్ వాలంటీర్లు, మండల లీగల్ సర్వీస్ సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి...

## పదేళ్లుగా ఎదురు చూస్తున్న రేషన్ కార్డుల కల నెరవేరింది...

## 62 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ...

## రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల జూలై 26 (వుదయం ప్రతినిధి) గత పదేళ్లుగా ఎదురి చూస్తున్న రేషన్ కార్డుల కల నెరవేరిందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు శనివారం ధర్మపురి నియోజకవర్గంలోని పెగడపల్లి మండలంలో రాజరాజేశ్వర కళ్యాణ మండపంలో అర్హులైన 4,468 లబ్దిదారులకు కొత్త రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ తో కలిసి పంపిణీ చేశారు 62 లక్షల 7 వేల 192 రూపాయల విలువ గల 62 కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలోని మండల పరిధిలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిర్వహించాలని ఆదేశించారు అలానే రేషన్ కార్డు రాని వారు కంగారు పడాల్సిన పని లేదని రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని కార్డు రాని వారు మీ సేవా లో కానీ లేదంటే ప్రజా పాలనలో మరో సారి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు తెలంగాణలో దాదాపు 10 సంవత్సరాల తర్వాత కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని పేర్కొన్నారు ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ కార్డులో కొత్త పేర్లను కూడా కలిపేందుకు అవకాశం కల్పించామని తెలిపారు





వాటన్నింటిని పరిశీలించిన తర్వాత అర్హులైన వారికి మళ్లీ కార్డులు పంపిణీ చేస్తామని వెల్లడించారు ఇప్పటికే ఎన్నోసార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికీ అందని కార్డులు ఇప్పుడు వారి చేతుల్లోకి రానుండటంతో లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వ ధాన్యం నిత్యావసర వస్తువులు తక్కువ ధరకు అందించేందుకు ఈ కార్డులు కీలకం కానున్నాయి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ దిశగా చేసిన మరో గొప్ప అడుగు అని పలువురు పేర్కొంటున్నారు తద్వారా మరిన్ని పేద కుటుంబాలు ప్రభుత్వ ప్రోత్సాహక పథకాల నుండి లబ్ధిపొందే అవకాశం కలుగనుంది ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత జగిత్యాల ఆర్డీఓ మధు సుధన్ డిఆర్డిఓ రఘువరన్ ఎంపిడిఒలు సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



వెల్దండ జూలై 26 (వు దయ0 ప్రతినిధి) మండల పరిధిలోని పోతే పెల్లి గ్రామానికి చెందిన బోయినిపల్లి గోపమ్మ ఆరోగ్యంతో మృతి చెందింది. తెలుసుకున్న కల్వకుర్తి మార్కెట్ ఛైర్మెన్ వావిళ్ళ ఉమా మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ మృతురాలి కుటుంబానికి 5000/- రూపాయలు అర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పోతేపల్లి గ్రామా మాజీ సర్పంచ్ వావిళ్ళ వెంకటమ్మ గారు, . సత్యనారాయణ, బుచ్చయ్య గౌడ్, కుమ్మరి అల్లాజీ, పెద్ద సైదయ్య, గణపతి, యాదగిరి, . సత్యనారాయణ, వెంకటయ్య, అక్కి తిరుపతి, కృష్ణయ్య, అక్కి శ్రీను, మహేష్, అక్కి శేఖర్తదితరులు పాల్గొని వారి కుటుంబానికి ప్రఘాడ సానుభూతి తెలిపారు

# త్రిశక్తి మాత ఆలయంలో అంగరంగవైభవంగా లక్షపుష్పార్చన ...

కోరుట్ల జూలై 26 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఝాన్సీ రోడ్ లో గల గణేశ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో శ్రీ త్రిశక్తి మాత ఆలయంలో శ్రావణమాసం మొదటి శుక్రవారం లక్ష పుష్పార్చన నిర్వహించారు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం లక్ష పుష్పార్చన కార్యక్రమం చేపట్టారు అనంతరం గణేశ నవదుర్గ మండలి అధ్యక్షులు కటుకం గణేష్ మాట్లాడుతూ శ్రావణ మాసం మహిళలకు అతి పవిత్రమైన మాసంగా పిలవ బడుతుందని అందులో భాగంగానే శ్రావణమాసం మొదటి శుక్రవారం ఆలయంలో లలిత సహస్రనామ పారాయణం నిర్వహించి అనంతరం లక్ష పుష్పార్చన నిర్వహించామని తెలిపారు దేవతలకు అత్యంత ప్రీతికరమైన మాసం లక్ష్మీదేవి ఎంతో ఇష్టమైన ఈ మాసంలో ప్రతిరోజు ఉదయం సాయంత్రం దీపారాధన చేయడం వల్ల దీర్ఘ సుమంగళి ప్రాప్తంతో పాటు అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని పెద్దగా ఉవాచ తిథిలతో కూడా సంబంధం లేకుండా అష్టమి నవమి అమావాస్య రోజుల్లో పూజలు పండుగలు చేసే మాసం ఈ శ్రావణమాసం మాత్రమే అందుకే దీన్ని అత్యంత శుభప్రదమైన మాసంగా భావిస్తారు ఈ శ్రావణమాసంలో శివకేశవులను నిష్టతో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారని కటుకం గణేష్ వెల్లడించారు శ్రావణ సోమవారం మంగళవారం శుక్రవారం శ్రావణ శనివారం ఇలా ఈ మాసంలో ప్రతిరోజు విశిష్టతతో కూడుకున్నదేనని వివరించారు ఈ మాసంలో చేసే పూజలు విశేషమైన ఫలితాలు ఇస్తాయని భక్తుల నమ్మకం ఈ శ్రావణమాసం లోనే



వ్రతాలు నోములు ఉపవాసాలు పూజలు ఆచరిస్తారు అందుకే ఈ మాసాన్ని ఆధ్యాత్మిక మాసం అని కూడా అంటారని కటుకం గణేష్ వివరించారు అంతేకాక శ్రావణమాసం మహిళలకు ఎంతో ప్రీతికరమైన పవిత్రమైన మాసం మహిళలు చేసే వ్రతాలు ఈ నెలలో ఎక్కువగా ఉంటాయి అందుకే ఈ నెలను వ్రతాల మాసం అని సౌభాగ్యాన్ని అందించే మాసమని పెద్దలు చెబుతారని ఆయన పేర్కొన్నారు గణేష నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి మాతా ఆలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమానికి విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని కటుకం గణేష్ తెలిపారు ఈకార్యక్రమంలో గణేష నవదుర్గ మండలి అధ్యక్షులు కటుకం గణేష్ ప్రధాన కార్యదర్శి గజ్జెల శంకర్ కోశాధికారి అడువాల ప్రభాకర్ సభ్యులు గాజుల రమేష్ లక్కంపల్లి విజయ్ చింతకింది సత్యనారాయణ కార్తీక్ ఆలయ అర్చకులు శివ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఆర్థోస్కోపీ సొసైటీ టాస్కాన్ 2025 2వ వార్షిక సదస్సు...




కోరుట్ల జూలై 26 (వుదయం ప్రతినిధి) తెలంగాణ ఆర్థోస్కోపీ సొసైటీ టాస్కాన్ 2025 2వ వార్షిక సదస్సు హైదరాబాద్ హైటెక్ సిటీ లోని హోటల్ ట్రైడెంట్ లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ విచ్చేశారు ఇట్టి సదస్సులో 40 కి పైగా జాతీయ ఫ్యాకల్టీలు 100కు పైగా స్థానిక నిపుణులు తదితరులు పాల్గొన్నారు

# ఎరువుల క్రయ విక్రయాలను ఆధార్ కార్డుతో ఎంట్రీ చేయాలి...

**రైతులకు అవసరమైన యూరియా ను మాత్రమే సరఫరా చేయాలి...**

**జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**

జగిత్యాల జూలై 26 (వుదయం ప్రతినిధి) ఎరువుల క్రయ విక్రయాలకు సంబంధించిన రికార్డులను తప్పనిసరిగా ఆధార్ కార్డుతో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ తెలిపారు శనివారం ధర్మపురి నియోజకవర్గంలోని పెగడపల్లి మండలం కేంద్రంలోని ప్యాక్స్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ బి సత్యప్రసాద్ యూరియా ఇతర ఎరువుల స్టాక్ వివరాలను ఎరువుల సరఫరా పై యూరియా ప్రతీ రైతుకి ఎన్ని



బస్తాలు సరఫరా చేస్తున్నారో పరిశీలించి వారి యొక్క భూమి వివరాలను తనిఖీ చేశారు ప్రస్తుతం రైతులు వేసిన పంటకు అవసరమైన యూరియాను మాత్రమే సరఫరా చేయాలని అధికారులకు సూచించారు ఎవరికైనా ఎక్కువ మొత్తంలో యూరియా బస్తాలు పంపిణి చేసినట్లయితే అట్టి సొసైటీ సిబ్బంది పై వ్యవసాయ శాఖ సిబ్బందిపై కఠిన చర్యలు తప్పని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జగిత్యాల ఆర్డీఓ మధు సుధన్ జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ తహశీల్దార్ రవీందర్ ఎంపిఓ శ్రీకాంత్ పాక్స్ కార్యదర్శి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## శాతవాహన యూనివర్సిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన మంత్రి

కరీంనగర్, జూలై 26(వుదయం ప్రతినిధి): కరీంనగర్ పట్టణంలోని శాతవాహన యూనివర్సిటీ లో శనివారం ఎగ్జామినేషన్ బ్రాంచ్ ఒకటో అంతస్తు , నూతన హాస్టల్ భవన శంకుస్థాపన చేసిన తెలంగాణ రవాణా, బి సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నవెంకటరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మా టీచర్ మాకే కావాలని పాఠశాలలో బైకడ్ చేసిన షాపూర్ విద్యార్థులు

ఆందోల్, జూలై 26(వుదయం ప్రతినిధి): నాగల్ గిద్ద మండలానికి చెందిన షాపూర్ పాఠశాలలో గత కొంతకాలంగా వర్క్ అడ్జెస్ట్మెంట్ కింద విధులు నిర్వహిస్తున్న బస్వా ప్రభు అనే టీచర్‌ను ఇరక్‌పల్లి లాస్కరి తండాకు బదిలీ చేశారు. దీంతో అక్కడి విద్యార్థులు ఆయన మళ్లీ మా పాఠశాలలోనే ఉండాలంటూ ఈరోజు పాఠశాల బహిష్కరణ చేశారు. తల్లిదండ్రులు కూడా టీచర్ మాకే కావాలని పై అధికారులను కోరుతున్నారు.

# మధిర లో బోడేపూడి సేవా సంస్థ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు



మధిర జూలై 26 (వుదయం ప్రతినిధి) సమతా ల్యాబ్ నిర్వాహకులు వాసిరెడ్డి సుందరయ్యమరియు ఇతర సిబ్బంది హాజరై మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ప్రతి నెల నాలుగో శనివారం స్థానిక బోడెపుడి భవన్ నందు షుగర్ బీపీ పేషెంట్లకు నెలకు సరిపడా మందులు100 రూపాయలుతోఇవ్వడంజరుగుతుంది. కంటి సమస్యలు ఉన్న రోగులకు మ్యాక్స్ విజన్ ఖమ్మం వారిచే ఉచిత పరీక్షలు కొన్ని ఉచిత ఆపరేషన్లు బోడెపూడి సేవా సంస్థ ద్వారా అందించడంజరుగుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకుంటున్నారనిమరింతమంది పేదలకు ఈ సేవలను అందించడానికి బోడెపుడి సేవానంస్థ సిద్ధంగా ఉన్నదని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ సభ్యులు పాపినేని రామ నరసయ్య, నరసింహారావు, పడకంటి మురళి, తేలపోలు రాధాకృష్ణ, తలుపుల సాంబయ్య, బోడెపూడి శేషగిరిరావు, జల్లా పద్మావతి,డాక్టర్ వల్లూరి రాంబాబు పాల్గొన్నారు.

# శనేశ్వర స్వామికి శ్రావణ విదియ తిలతైలా అభిషేక పూజలు

**-పరమశివునికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు**



నాగర్ కర్నూల్ జూలై 26(వుదయం ప్రతినిధి) శ్రీ విశ్వవసు సంవత్సరం శ్రావణ మాసం శుక్లా పక్షం శనివారం విదియ నాడు బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శనేశ్వర స్వామికి భక్తులచే తిల తైల అభిషేక, అర్చన, తదియ ప్రత్యేక పూజలు, అభిషేకలు వైభవంగా భక్తిశ్రద్ధలతో జరిగాయి. శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శని వారం శ్రావణ విదియ తిథి నాడు ప్రత్యేకంగా తిల తైల అభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠంవిశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ శ్రావణమాసంలో భక్తి పూర్వకంగా స్వామివారిని కొలచడం ఎంతో విశేష ఫలితం అన్నారు. భక్తులు ప్రతి మాసంలో శనివారం నాడు అష్టమి,నవమి, త్రయోదశి, చతుర్దశి,అమావాస్య తిథులు ఉన్న రోజు శనేశ్వర స్వామిని పూజించిన విశేష ఫలితం ఉంటుందన్నారు.ఇక్కడ గోన బుద్ధారెడ్డి కాలం నాటి బ్రహ్మ సూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే సామూహిక మహాన్యాస పూర్వక రుద్రాభిషేకపూజలు,అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు తెలిపారు.భక్తులు జమ్మి చెట్టుకు 19 ప్రదక్షణలు వేదమంత్రచరణల మధ్య చేశారు.గణపతి, నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచే నిర్వహించారు.అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీచేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు,కమిటీ సభ్యులు కేంచే రాజేష్ ప్రభాకరచారి, పుల్లయ్య, వీర శేఖర్, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ ఆర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కలెక్టర్ బాదావత్ సంతోష్ ను పరామర్శించిన టియూడబ్ల్యూజే-హెచ్ 143 నాయకులు

**-జనగాం జిల్లా సూరారంలో శాంతమ్మకు నివాళులు**




నాగర్? కర్నూల్? జూలై 26 (వుదయం ప్రతినిధి) జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాతృమూర్తి శాంతమ్మ రెండు రోజుల క్రితం తుది శ్వాస వదిలారు. స్వగ్రామమైన జనగామ జిల్లా సూరారంలో శనివారం నాగర్ కర్నూల్ జిల్లా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (హెచ్143) నాయకులు జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ ను పరామర్శించి ఆయన తల్లి శాంతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ను పరామర్శించిన వారిలో టియుడబ్ల్యూజే (హెచ్ 143) రాష్ట్ర సహాయ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్,"అడుగు" డిజిటల్ మీడియా చీఫ్ ఎడిటర్ డాక్టర్ మార్గం లక్ష్మీ నారాయణ, అడుగు డిజిటల్ మీడియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మార్గం సాయి సందీప్ తేజ, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (హెచ్ 143) నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు మునగాల చంద్రశేఖర్ రావు, జిల్లా కార్యదర్శి రాజేష్ గౌడ్, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు ఖానాపురం ప్రదీప్ కుమార్,నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు ఏటిగడ్డ వెంకటేష్ పులిజాల సత్యం తదితరులు పాల్గొన్నారు. బాదావత్ శాంతమ్మ మృతికి సంతాపం నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్ తల్లి బాధావత్ శాంతమ్మ మృతికి తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (హెచ్ 143)యూనియన్ నాయకులు నేడు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ సంతోష్ కు నేషనల్ కౌన్సిల్ సభ్యులు జెమినీ సురేష్, హెచ్ ఉమా శంకర్, నాగ శేషయ్య ఎస్ఏ రావుఫ్, వంగ శ్రీనివాస్ గౌడ్ జిల్లా గౌరవ అధ్యక్షులు బండారి శ్రీనివాసులు ,శేఖరాచారి. కొల్లాపూర్ సత్యనారాయణ, మహమ్మద్ సాజిద్, పులిజాల బాలస్వామి తదితరులు సంతాపం తెలియజేశారు.

# రైతులకు సరిపడా యూరియా గోదాంలో నిల్వ ఉంది.

**-ప్రభుత్వ ఎమ్మార్పీ రేటుకే యూరియా, డీఏపీలను రైతులకు విక్రయించాలి.**
**-సొసైటీ ద్వారా యూరియా విక్రయాలు చేస్తున్న ఇన్చార్జిలను ఆదేశించిన స్పెషల్ ఆఫీసర్.**





ఖానాపురం జూలై 26 (వుదయం ప్రతినిధి): రైతులకు సరిపడా యూరియా గోదాంలో నిల్వ ఉందని మండల స్పెషల్ ఆఫీసర్ సౌజన్య మండల రైతులకు తెలిపారు. మండలంలోని చెన్నారావుపేట సొసైటీ పరిధిలోని రాగంపేట గ్రామంలోని సొసైటీ గోదాంను సందర్శించి గోదాంలో నిల్వ ఉన్న యూరియాను, డిఏపిని స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతును ఉద్దేశించి స్పెషలాఫీసర్ మాట్లాడుతూ రైతులు పంటలకు సంబంధించిన యూరియాను ఒకేసారి తీసుకువెళ్లి స్టాప్ చేయకుండా పంటలకు ఎంత మేర అవసరమో అంత మేర మాత్రమే తీసుకెళ్తే కొరత అనేది ఉండదని రైతులకు స్పెషల్ ఆఫీసర్ తెలిపారు. అలాగే రైతులు మోతాదుకు మించి పంట పొలాల్లో యూరియాను అధికంగా వేస్తున్నారని దీనివల్ల పంటలకు మేలు చేసే క్రిమి కీటకాలు చనిపోయి పంటలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతుందని రైతులకు తెలుపుతూ, వ్యవసాయ శాఖ అధికారుల సలహా సూచన మేరకు మాత్రమే యూరియాను పంట పొలాలకు రైతులు వేయాలని అలాగే యూరియాకు బదులు నానో యూరియా, డిఏపిని పంటలకు వాడితే తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందవచ్చునని రైతులకు స్పెషల్ ఆఫీసర్ తెలిపారు. అలాగే సొసైటీ గోదాం వద్ద రైతులకు యూరియా డిఏపీలను అమ్ముతున్న ఇన్చార్జులు ప్రభుత్వ ఎమ్మార్పీ రేటుకంటే ఒక్క పైసా కూడా ఎక్కువ అమ్మినట్లయితే ఇన్చార్జిపై కఠిన చర్యలు తీసుకొనబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నంగునూరి రమేష్, వ్యవసాయ శాఖ అధికారి భోగ శ్రీనివాస్, ఏఈఓ ఆశాదీప్, సొసైటీ ఇన్చార్జి కొలగాని రాఘవులు, రైతులు అమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# సిపీఆర్ ట్రైనింగ్



జగిత్యాల జూలై 26 (వుదయం ప్రతినిధి) జగిత్యాల నర్సింగ్ కళాశాలలో రోటరీ క్లబ్ జగిత్యాల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆఫీ ప్రివెంటివ్ హెల్త్ క్లినిక్ సంయుక్తంగా నిర్వహిస్తున్న సిపీఆర్ ట్రైనింగ్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిపిఆర్ ట్రైనింగ్ విద్యార్థులు ఇష్టంతో నేర్చుకోవడం వల్ల సమాజానికి చాలా ఉపయోగం అత్యవసర సమయాల్లో చికిత్స చేసి ఒక ప్రాణధాత గా మారవచ్చునన్నారు నర్సింగ్ కళాశాల నిర్మాణానికి నా వంతుగా పూర్తి సహకారం అందించడం జరిగిందన్నారు మెడికల్ కాలేజీ హాస్టల్ కూడా త్వరలో పూర్తి కానుందని నర్సింగ్ కళాశాల లో కొన్ని సమస్యలు దృష్టికి వచ్చాయని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లిల్లీ మేరీ రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ సిరిసిల్ల శ్రీనివాస్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి సూర్యం బోడ్ల జగదీష్ రాజు డాక్టర్ సతీష్ డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ లవ కుమార్ వైద్యులు విద్యార్థులు ప్రొఫెసర్ లు అసిస్టెంట్ ప్రొఫెసర్ లు తదితరులు పాల్గొన్నారు

# సెప్టెంబర్ లో ఓపెన్ ఎస్ ఎస్ సి మరియు ఇంటర్ పరీక్షలు

**-జిల్లా కోఆర్డినేటర్ కంచర్ల శివప్రసాద్**



నాగర్ కర్నూల్ జూలై 26(వుదయం ప్రతినిధి): తెలంగాణ ఓపెన్ స్కూల్ ఎస్ ఎస్ సి ఇంటర్మీడియట్ పరీక్షలు సెప్టెంబర్ 2025 లో నిర్వహించుటకు గాను డైరెక్టర్ తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ హైదరాబాద్ వారు నిర్ణయించడం జరిగింది . 2025 -26 విద్య సంవత్సరంలో అడ్మిషన్ పొందిన మరియు గతంలో ఫెయిల్ అయిన విద్యార్థులు వారికి సంబంధించిన ఏఐ కో-ఆర్డినేటర్ ని సంప్రదించి నిర్ణిత సమయంలో ఫీజు చెల్లించ వలెను పరీక్ష రుసుముకు కేవలం మీసేవ మరియు టీఎస్ ఆన్లైన్ నందు మాత్రమే చెల్లించగలరు ఏమైనా సందేహాలు ఉంటే ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ కంచర్ల శివప్రసాద్ సెల్ నెంబర్ 988 5683314 కు ఫోన్ చేసి సంప్రదించగలరు ఫీజు వివరాలు ఎలాంటి ఫైన్ లేకుండా 28.7. 25 నుండి 5. 8.25 వరకు 25 రూపాయల ఫైన్ తో 6. 8.25 నుండి 10. 8.25 వరకు 50 రూపాయల ఫైన్ తో 11.8.25 నుండి 15. 8.25 వరకు ఈ మూడు పరిస్థితుల్లో కాకుండా అత్యవసర పరిస్థితుల్లో ఫీజు చెల్లించడానికి 16.8.25 నుండి 18. 8. 25 వరకు అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా కోఆర్డినేటర్ కంచర్ల శివప్రసాద్ శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు


# ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన

**-మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప**



అలంపూర్ జూలై 26 (వుదయం ప్రతినిధి) అయిజ మండలం ఉప్పల క్యాంప్ గ్రామంలో శనివారం అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగి దొడ్డి దొడ్డప్ప ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లు లేని ప్రతి పేదవాడి కల నెరవేర్చే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఆయన అన్నారు. అనంతరం ఐజ ఎస్ఐ శ్రీనివాసరావుతో పాటు వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటి, అలాగే ప్రతి ఇంటికి 6 మొక్కలు నాటి తెలంగాణ రాష్ట్రం పచ్చదనంతో కలకలలాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మంజుల, ఫీల్డ్ అసిస్టెంట్ తిమ్మప్ప, మాజీ సర్పంచ్ లక్ష్మన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్రెన్న, మైనర్ బాబు, బసవరాజు, కృష్ణారెడ్డి, మహేష్, లాల్ గౌడ్, రాజనందం, గ్రామ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# గట్టు తిమ్మప్ప స్వామి జాతరకి ఏర్పాట్లు



అలంపూర్ జులై 26 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం కిష్టాపురం గ్రామంలో గట్టుపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ గట్టు తిమ్మప్ప స్వామి జాతర జులై 29 తేదిన జరగనుండడంతో ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో బోరు మోటర్ మరమ్మతులు చేపట్టగా మోటర్ కేబుల్ వైర్ పనిచేయడంలేదని తెలుసుకున్న భూంపురం గ్రామానికి చెందిన పోలీస్ అధికారి తిమ్మప్ప వెంటనే వారి బంధువులు జి.నరేంద్రతో 210 మీటర్లు దాదాపు 20,000/-రు" విలువ గల బోరు మోటర్ కేబుల్ వైర్ ను దేవాలయం పూజారి రంగస్వామికి అందచేశారు. కిష్టాపురం, వెంకటాపురం గ్రామాల శ్రీశ్రీశ్రీ గట్టు తిమ్మప్ప స్వామిఅమ్మ వార్లలను సిఐ తిమ్మప్ప ఇంటి దేవునిగా కొలుస్తారు. ఆయన ప్రస్తుతం హైదరాబాద్ అల్వాల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డాక్టర్

**-రవి కుమార్ నాయక్**



నాగర్ కర్నూల్ జూలై 26(వుదయం ప్రతినిధి): శనివారం పాలెం, బిజినేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మరియు పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వడ్డేమాన్ సబ్ సెంటర్ నందు నిర్వహిస్తున్న ఇమ్మునైజేషన్ కార్యక్రమాన్ని, ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి చిన్నారికి వాక్సినేషన్ చేయులని, ముందుగానే తయారుచేసుకున్న లబ్దిదారుల వివరాల ప్రకారం వాక్సిన్ చేయించాలని ఏ ఒక్క చిన్నారిని వదిలేయొద్దని సూచించారు.బివాక్సిన్ నమోదు వివరాలను యూ విన్ ఆన్లైన్ పోర్టల్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, నీటి నిల్వలు లేకుండా, దోమలు పుట్టకుండా కుట్టకుండా చూసుకునెల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు డా. ప్రియాంక, డా. శివ, జిల్లా వాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, ఏపీఓ రాజేష్, ఫార్మసీ ఆఫీసర్ శ్రీనివాస్ ఏ.ఎన్.ఎమ్.లు, శ్వేత, వెంకటమ్మ, సుగుణ, మంగ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాల పాత భవనం కూల్చివేయాలి

**- పి డి ఎస్ యు డిమాండ్**




నారాయణపేట టౌన్ జూలై 26(వుదయం ప్రతినిధి) ప్రభుత్వ జూనియర్ కళాశాల పాత బిల్డింగ్ ను కూల్చివేయాలని పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్,జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల,పాత బిల్డింగ్ ను పడగొట్టాలని పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో సెంటర్ చౌక్ లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్. యు జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్, జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ గత దశాబ్దాలుగా నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అరకొరా వసతులతో కొనసాగుతుందన్నారు.ఆ బిల్డింగ్ పాతది కావడంతో కొన్ని క్లాస్ రూమ్స్ పెచ్చులు ఓడిపోవడం తో విద్యార్థులు భయాందోళనలకు గురవుతున్నారని అన్నారు.నూతనంగా గత 3 సంవత్సరాల కింద కొత్తగా కొన్ని క్లాస్ రూములను నిర్మాణం చేశారు.కానీ ఇప్పటికి కొన్ని క్లాసులు ఆ పాత బిల్డింగ్ లోనే కొనసాగుతున్నాయి. ఈ పాత బిల్డింగ్ ని పడగొట్టాలని గతంలో స్థానిక ఎమ్మెల్యేకు, జిల్లా కలెక్టర్ కు రాతపూర్వకంగా వినతిపత్రం అందచేసిన నేటికి స్పందించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా పాత భవనాన్ని కూల్చివేసి నూతన భవనం ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరి అయ్యాయని చెప్పారు తప్ప నేటికీ అమలు చేయడం లేదని వారు అన్నారు. విద్యార్థుల మూత్రశాలలు, మరుగుదొడ్లు కూడా లేని పరిస్థితి ఇక్కడ ఉందన్నారు.అకాల వర్షాలు పడుతున్న కారణంగా పై పెచ్చులూడిపోవడం గోడ దిమ్మెలు పడడంతో విద్యార్థులపై పడితే ప్రమాదం జరిగే అవకాశం. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పాత బిల్డింగ్ ని కూల్చివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో (పి.డి.ఎస్. యు)జిల్లా కోశాధికారి మహేష్,జిల్లా నాయకులు నందిని,సురేష్, కళాశాల అధ్యక్షుడు దత్తు, కార్యదర్శి స్వప్న,నాయకులు సుధాకర్,వెంకటేష్,వైశాలి,నవీనా,బాను ప్రియా,రాజేష్, హేమలత,అనిత, తార,ప్రశాంత్,అరుణ్,లింగేష్, మహేష్,అనిల్ తోపాటు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ సదస్సు లో పాల్గొన్న నర్సంపేట బిఆర్ఎస్వి అధ్యక్షులు దేవోజు హేమంత్.



నర్సంపేట జూలై 26 (వుదయం ప్రతినిధి): నర్సంపేట బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర ఆధ్వర్యంలో ఉప్పల్ మల్లాపూర్ వేదికగా జరుగుతున్న బిఆర్ఎస్వి రాష్ట్ర స్థాయి విద్యార్థి అవగాహన సదస్సు సమావేశంలో నర్సంపేట బీఆర్ఎస్వీ నాయకులు పాల్గొన్నట్టు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా నిర్మించనున్న బనకచర్ల ప్రాజెక్ట్ వలన తెలంగాణకు జరిగే అన్యాయాన్ని విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని %డ% అందజేసిన సంక్షేమ పథకాలను మరింత లోతుగా ప్రజల్లోకి తీసుకువెళ్లే విధంగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దగ్గరికి వస్తున్న నేటి వరకు ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయకుండా, ఎన్నికల సమయంలో విద్యార్థిని విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చి ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి విద్యార్థులను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్యార్థులు సరైన రీతిలో కాంగ్రెస్ పార్టీకి సమాధానం చెప్పాలని టిఆర్ఎస్వి రాష్ట్ర విద్యార్థుల సమావేశం వేదిక ద్వారా తీర్మానించినట్టు నర్సంపేట బి ఆర్ ఎస్ వి అధ్యక్షులు దేవోజ హేమంత్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నుండి వినయ్ కుమార్, కందికొండ తిరుపతి, కాలే రాజు, ఎర్నం మధుసూదన్, పొనకంటి రవీందర్ , బానోతు సురేష్ నాయక్, ఎండి బోలె పాషా తదితరులు పాల్గొన్నట్టు తెలిపారు.

# విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చు.

**-విద్యార్థిని విద్యార్థులు చదువుపై ప్రత్యేక దృష్టి సాధించాలి.**
**-మండల విద్యాశాఖ అధికారిని శ్రీదేవి.**





ఖానాపురం జూలై 26 (వుదయం ప్రతినిధి):విద్యార్థినీ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను సులువుగా చేరుకోవచ్చునని మండల విద్యాశాఖ అధికారిని డి శ్రీదేవి విద్యార్థులకు తెలిపారు. స్ఫూర్తి ప్రోగ్రాంలో భాగంగా మండల కేంద్రంలోని హై స్కూల్, బుధరావుపేట శివారు అయినపెల్లి మహాత్మ జ్యోతిరావు పూలే, అశోక్ నగర్ లోని కేజీబీవీలోని విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి భోగ శ్రీనివాస్, హై స్కూల్ హెచ్ఎం విజయ, కేజీబీవీ స్పెషలాఫీసర్ మేనక, మహాత్మ జ్యోతిరావు పూలే ప్రిన్సిపల్ జయశ్రీ, ఉపాధ్యాయ బృందం నాయుడు, రవి, రామ్మోహన్ రావు, సరిత, సిఆర్పి తండ రమేష్ విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బస్తాల రూపంలో ఉన్న డిఏపి, యూరియాను తగ్గించి ద్రవరూపలో ఉన్న డిఏపి,యూరియాను వాడాలి స్పెషల్ ఆఫీసర్ సౌజన్.



ఖానాపురం జూలై 26 (వుదయం ప్రతినిధి): ఇకనుంచి మండల రైతులు బస్తాల రూపంలో ఉన్న డిఏపిగాని యూరియాను తగ్గించి ద్రవ రూపంలో ఉన్న నానో ప్లస్ యూరియాగాని డీఐపీలను వాడాలని రైతులకు మండల స్పెషల్ ఆఫీసర్ సౌజన్య తెలిపారు. మండలంలోని ధర్మరావుపేట గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన ఏరువాక సాగుబడి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్ పాల్గొని మాట్లాడుతూ రైతులకు వివిధ పంటలపైన సమగ్ర యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి భోగ శ్రీనివాస్, ఏఈఓ అంకుష్ వలి, పంచాయతీ కార్యదర్శి అనితారెడ్డి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా వి వి వృద్ధుల పెన్షన్స్ సభను విజయవంతం చేయాలి.

**-జిల్లా ఇంచార్జ్ వంగూరి ఆనందరావు మాదిగ**



రాయపర్తి జులై 26 (వుదయం ప్రతినిధి ):తెలంగాణ రాష్ట్రంలో వృద్ధులు వితంతువులు వికలాంగులకు ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణం పెంచేచి ఇస్తామన్న వృద్ధుల వితంతువుల వికలాంగుల ఆసరా పెంచిందారుల పెన్షన్లను రాష్ట్రంలో వెంటనే అమలు చేయాలని వరంగల్ జిల్లా ఇంచార్జ్ ఆనందరావు మాదిగ అన్నారు. శనివారం రాయపర్తి మండలకేంద్రంలోనిగ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర వృద్ధులు వితంతువులు వికలాంగుల ఆసరా పెంచిందారుల మహాసభ ఎంఎస్పి రాయపర్తి మండల కో ఇన్చార్జి వశపాక కుమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన సభలో ఎంఎస్పీ జాతీయ నాయకులు వరంగల్ జిల్లా ఇన్చార్జి వంగూరు ఆనందరావు మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో 45 లక్షల మంది గా ఉన్న వృద్ధులు వితంతువులు వికలాంగులు ఆసరా పెన్షన్ దారులకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెంచి ఇస్తామన్న పెన్సిల్లు అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తున్న ఇంతవరకు ఇవ్వకపోవటం సరి అయినది కాదని అదేవిధంగా పక్క రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీ మేరకు ఆ రాష్ట్రంలో వృద్ధులకు వితంతువులకు ఆసరాపించిందారులకు పెన్షన్లను పెంచి ఇవ్వటం జరుగుతుందని అదేవిధంగా కండరాల నరహాల బలహీనతతో బాధపడుతున్న వారికి 15 వేల రూపాయలు పెన్షన్ అమలు చేస్తున్నాడని ఈ రాష్ట్రంలో మాత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెంచి ఇస్తామన్న పెన్షన్లు మాత్రం ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేసినారు. ఈనెల 29వ తేదీన మహా జననేత పద్మశ్రీ అవార్డు గ్రహీత సామాజిక ఉద్యమాల రథసారథి మందకృష్ణ మాదిగ వరంగల్ జిల్లా కేంద్రంలో జరుగు వృద్ధుల వితంతుల వికలాంగుల ఆసరా పెంచిందారుల జిల్లా మహాసభకు ముఖ్యఅతిథిగా వస్తున్నారని ఈ మహాసభ 100 ఫీట్ల రోడ్డు ప్రాంతంలోని శుభం గార్డెన్ ఫంక్షనాల్లో నిర్వహించడం జరుగుతుందని జిల్లాలోని ఆసరా పెంచిందారులు వికలాంగులు వృద్ధులు, వితంతువులు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చినారు. ఈ కార్యక్రమంలో వృద్ధులు వితంతువులు వికలాంగుల ఆసరాపించిందార్ల మహాసభలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు శ్రీధర్ అయిత కొమరయ్య చిర్ర ఎల్లయ్య ఎల్లమ్మ కుంట మైసమ్మ ఐత కొమరమ్మ తాటికాయల యాకమ్మ యాకోబ్బి రేష్మ తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి కల నెరవేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.

**-హర్షం వ్యక్తం చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు.**



చెన్నరావుపెట. జూలై. 26 ( వుదయం న్యూస్ ప్రతినిధి ) పేదోడి కళని నేడు ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేస్తుందని పల్లెల్లో ఇందిరమ్మ ఇండ్ల పండుగ సంబరాలు జరుగుతున్నాయని కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు అన్నారు .ఇందిరమ్మ ఇండ్లతో పేదోడి కల సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మండలంలోని కొనాపురం గ్రామంలో లో ఇందిరమ్మ లబ్ధిదారునికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్ ఆధ్వర్యంలో ఈ రోజు ఇందిరమ్మ గృహ నిర్మాణానికి ముగ్గు పోసి భూమి పూజ చేశారు..ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపిటిసి ఆవుల రాములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను ప్రతి పేద వాడికి అందించాలనే సంకల్పంతో ఉ ందని వారు అన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారి సహకారంతో నియోజకవర్గం లోని గ్రామాలలో ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ సంక్షేమ ఫలాలు అందుతాయని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయాలని వారు అన్నారు..పల్లె పల్లెల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి ఆర్థికంగా పేదోడి కలను నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు..ఊరూరా సంబరాలు చేసుకుంటున్నారని వారు అన్నారు..ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మండల నర్సింహ రావులు ఉప్పునూతుల లింగమూర్తి సీనియర్ నాయకుడు తాటికొండ బ్రహ్మయ్య కల్లెపు రవీందర్ పురం మల్లయ్య గొటుకుల సంపత్ తాటికొండ జనార్దన్ ఏఈ భవ్య శ్రీ కార్యదర్శి ప్రమీల గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఓపెన్ స్కూల్ లో పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి.

**-మండల విద్యాశాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్.**




అన్నపురెడ్డిపల్లి, జులై 26 : ( వుదయం ప్రతినిధి ): మండల పరిధిలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఓపెన్ స్కూల్ విధానం ద్వారా పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశాన్ని వినియోగించుకోవాలని శనివారం మండల విద్యాధికారి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు వుండేది ఆనంద కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 14 సంవత్సరములు నిండిన ఎవరైనా,ఓపెన్ స్కూల్ ద్వారా 10 వ తరగతి ప్రవేశం పొందచ్చు.15 సంవత్సరాల నిండిన వారు ఇంటర్ చదువవచ్చును అని తెలిపారు.గతం లో 10 లేదా ఇంటర్ ఫెయిల్ అయిన వారు కూడా సబ్జెక్ట్స్ ను బదలాయించుకునే వెసులుబాటు ఉందని తెలిపారు. దీనికి సంబంధిచిన గోడ పత్రికలు,కరపత్రాలు,సమగ్ర సమాచార సంపుటి లను ఆవిష్కరించారు. వివరాలకు G శంకర్ మహదేవన్ 8498884725 ఫోన్ ద్వారా కూడా సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమ O లో పాఠశాల ఉపాధ్యాయులు [illegible] ,ఎల్ ఎఫ్ ఎల్ హెడ్ మాస్టర్ గంగాధర్,సి సి ఓ రమణ,సి ఆర్ పి లు శిరీష,నాగమణి తదితరులు పాల్గొన్నారు

# రైతులకు మార్కెట్ విలువ ప్రకారంగా నష్టపరిహారం ఇవ్వాలి

**-ఏఐయుకేఎస్ జిల్లా కమిటీ డిమాండ్**







నారాయణపేట టౌన్ జూలై 26(వుదయం ప్రతినిధి) నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం కింద భూమి నష్టపోతున్న రైతులకు మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. నారాయణపేట జిల్లా ప్రథమ మహాసభలు జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో శనివారం నిర్వహించారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి గత కార్యక్రమాల రిపోర్టును మహాసభలో ప్రవేశపెట్టగా ప్రతినిధులు చర్చించి కార్యదర్శి నివేదికను ఆమోదించారు. అనంతరం గత ఉద్యమాన్ని సమీక్షించుకొని భవిష్యత్తు కార్యక్రమాల రూపకల్పనకై రైతు సంఘం నూతన కార్యవర్గ అధ్యక్షులుగా సి భగవంతు, ఉపాధ్యక్షులుగా వెంకటరెడ్డి, చెన్నారెడ్డి,కొండ నర్సింహులు, ప్రధాన కార్యదర్శిగా బి యాదగిరి, సహాయ కార్యదర్శులుగా బి నారాయణ, ఏ బాలకృష్ణ, ఏ రాములు, కోశాధికారిగా జి కృష్ణయ్య తో పాటు పదిమంది కమిటీ సభ్యులను రాష్ట్ర ఉపాధ్యక్షులు బి రాము ప్రవేశపెట్టగా సభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణపేట- మక్తల్- కొడంగల్ ఎత్తిపోతల పథకం కింద నష్టపోతున్న రైతుల భూములు కోల్పోతున్న రైతాంగానికి ప్రభుత్వం భూమికి భూమి లేదా బహిరంగ మార్కెట్ విలువ ప్రకారం గా నష్టపరిహారం చెల్లించాలన్నారు.రాష్ట్ర రైతంగానికి ఎరువులు, యూరియా కొరతను నివారించి, కృత్రిమ కొరత సృష్టిస్తున్న దళారి వ్యవస్థను అరికట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా రైతాంగానికి ఇచ్చిన హామీలు పూర్తిస్థాయి రుణమాఫీ, యాసంగి ధాన్యం పండించిన రైతులకు బోనస్ తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం కిసాన్ సమ్మాన్ యోజన పథకం ద్వారా ఆరువేల రూపాయల నుండి 12,000 రూపాయలకు పెంచి నూతన వ్యవసాయ మార్కెట్ విధానం బిల్లును రద్దుచేసి మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేసి అమలు చేయాలన్నారు.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ మాట్లాడుతూ నూతన ఆర్థిక విధానాలు, హరిత విప్లవం పేరిట రైతాంగానికి తీవ్రమైన పెట్టుబడి బారమవుతుందన్నారు.తాము పండించిన పంటల ద్వారా పెట్టుబడులు రాక రైతులు ఆత్మహత్యలకు గురవుతున్నారన్నారు వీటి నివారణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి సబ్సిడీలు అందిస్తూ పండిన పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలన్నారు. అనంతరం సోదర ప్రజా సంఘాల నాయకులు ఏ ఐ పి కె ఎం స్ జిల్లా అధ్యక్షులు సలీం, టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ, పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి సౌజన్య, అరుణోదయ జిల్లా అధ్యక్షులు రాములు, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు సాయికుమార్ నూతన కార్యవర్గాన్ని తమ సందేశం ద్వారా మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం నాయకులు సుభాష్, చంద్రాములు, అంజప్ప, తాయప్ప తదితరులతో పాటు వ్యవసాయ పనులు దండిగా ఉన్న మహాసభల విజయవంతానికై వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థిని విద్యార్థులు ప్రేమకు ఆకర్షితులు కాకుండా ఉండాలి.

**-యువత సన్మార్గంలో నడవాలి.**
**-ఎక్సైజ్ సూపర్డెంట్ మురళీధర్.**



ఖానాపురం జులై 26 (వుదయం ప్రతినిధి): విద్యార్థిని విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రేమకు ఆకర్షితులు కాకుండా ఉంటే చదువులో ఈజీగా ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చునని అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మురళీధర్ విద్యార్థులకు తెలిపారు. మండలంలోని బుధరావుపేట ఆదర్శ పాఠశాలలోని ఏర్పాటుచేసిన స్ఫూర్తి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జాతీయ నాయకుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఉన్నత స్థానాలను చేరుకోవాలని తెలుపుతూ చదువుపట్ల అశ్రద్ధ వహించి ప్రేమకు ఆకర్షితులై చదువును ఆగం చేసుకుని భవిష్యత్తుని నాశనం చేసుకోవద్దని విద్యార్థుల తల్లిదండ్రులను చదువులను మోసం చేయవద్దని విద్యార్థులకు తెలుపుతూ చదువులో ఉన్నత స్థానాలను చేరుకుంటే విద్యార్థులు కోరుకున్న జీవితాన్ని అనుభవించవచ్చని మీరు కన్న తల్లిదండ్రులను చదువు చెప్పిన గురువులను గౌరవించిన వారు అవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి, ఉపాధ్యాయ బృందము విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించిన

**-జిల్లా కలెక్టర్ బియం సంతోష్**



గద్వాల జూలై 26(వుదయం ప్రతినిధి) జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ బియం. సంతోష్ అధ్యక్షతన శనివారం గట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఇటిక్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జరిగిన మాతృ మరణాల పై, వైద్య సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి డాక్టర్. ఎస్కే సిద్దప్ప, వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో ఎక్కడా కూడా మాతృ మరణాలు జరగకుండా వైద్య సిబ్బంది,ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పని చేయాలని లేనిచో శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు.మాతృ మరణాలు జరగకుండా ఉండాలంటే వైద్యాధికారులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశలు,సమన్వయం చేసుకుంటూ గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు, త్వరితగతిన సేవలు అందించాలని సూచించారు. ఆర్ ఎమ్ పి.లు ప్రథమ చికిత్సలు మాత్రమే నిర్వహించాలని, డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు ఇవ్వరాదని ఒకవేళ ఇచ్చినచో అటువంటి ఆర్ ఎమ్ పి.లపై క్రిమినల్ కేసు బుక్ చేయమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి ని, జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బింగి దొడ్డి గ్రామంలో బాలింతకు డాక్టర్ ప్రెస్క్రిప్షన్ లేకుండా ఆర్ ఎమ్ పి.ఇంటిదగ్గర ఇంజక్షన్ వేయడం ద్వారా బాలింత మృతి చెందడం వల్ల, ఆ బాలింత మృతికి కారణమైన ఆర్ ఎమ్ పి. పై క్రిమినల్ కేసు బుక్ చేయమని కలెక్టర్ డి ఎమ్ ఎచ్ ఓ. ని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే వైద్యాధికారులు ఫీల్డ్ సూపర్వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు, హై రిస్క్ లక్షణాలు ఉన్న గర్భిణీ స్త్రీలను, బాలింతలను తప్పనిసరిగా గృహ సందర్శన చేసి మాతృ మరణాలను అరికట్టాలని ఈ సమీక్ష సమావేశంలో కలెక్టర్ వైద్య సిబ్బంది కి సూచించారు.జిల్లా వైద్యాధికారులు, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ బృందం జిల్లాల్లోని అన్ని ప్రైవేట్ హాస్పిటల్స్ విజిట్ చేసి, ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యం వారు స్టెరైజ్డ్ ఆపరేషన్ మెజర్స్ పాటిస్తున్నారా లేదా అని చూడాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రసూన రాణి, ఇటిక్యాల ప్రాథమిక కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాధిక, గట్టు ప్రాథమిక కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రమేష్, జిల్లా ఆస్పత్రి మెడికల్ సూపర్డెంట్ బి.ఇందిరా , డాక్టర్ నరహరి ఫిజీషియన్, డాక్టర్ లక్ష్మి గణికాలజిస్ట్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య సిబ్బంది, ఆఫీస్ సూపర్డెంట్ ముని ప్రసాద్ తిరుమలేష్ రెడ్డి (ఏ ఎస్ ఓ), నరసయ్య, హెల్త్ అసిస్టెంట్, సూపర్వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు ఆశాలు పాల్గొన్నారు.


# బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా రిజర్వేషన్ డే

**-భారతదేశంలో మొట్టమొదటిసారిగా వెనుకబడిన వర్గాలకు (కింది కులాలకు)**
**-50 శాతం రిజర్వేషన్ కల్పించిన మహనీయుడు చత్రపతి సావు మహారాజ్**
**-ఎల్.విజయ్ కాంత్**
**-బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు**



మహబూబాబాద్ జిల్లా డోర్నకల జూలై 26(వుదయం ప్రతినిధి) డోర్నకల్ : దేశంలో మొట్టమొదటిసారిగా రిజర్వేషన్ కల్పించిన మహానుభావుడు చత్రపతి సాహు మహారాజ్ అని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు లిఎల్.విజయ్ కాంత్లి అన్నారు.డోర్నకల్ మండల కేంద్రంలో శనివారం బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రిజర్వేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు,ముందుగా బహుజన సమాజ్ పార్టీ జిల్లా నాయకులు ఎల్.విజయ్ కాంత్ పాల్గొని చత్రపతి సాహు మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత సామాజిక వ్యవస్థలోని అసమానతలు తొలగించాలనే దృక్పథంతో చత్రపతి సాహూ మహారాజ్ గారు 1902 జులై 26 లోనే తన కోల్హాపూర్ సంస్థానంలో వెనుకబడిన వర్గాల ఎస్సీ,ఎస్టీ,బీసీ మరియు మతమైనారిటీ ప్రజలకి 50% రిజర్వేషన్ అమలు చేసి, భారతదేశ చరిత్రలోనే తొలి సామాజిక న్యాయ పురోహితుడుగా చత్రపతి సాహూ మహారాజ్ నిలిచారు. ఆయన నిర్ణయం బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్లు కల్పించడానికి నలభై సంవత్సరాల క్రితమే ఈ దేశంలో పేదలకు రిజర్వేషన్లు అమలు చేసిన మహనీయులు సాహు ఛత్రపతి సాహు మహరాజ్ అని అన్నారు.ఎవరి జనాభా ఎంతో,వారికి అంత వాటా అనే సామాజిక న్యాయ సూత్రాన్ని పాటిస్తూ దేశానికి ఆదర్శప్రాయంగా నిలిచారని అన్నారు. ఈ రిజర్వేషన్ల వలన ఎస్సీ ఎస్టీ బీసీ మరియు మత మైనార్టీ సమాజం నుండి వివిధ రంగాల్లో ఉద్యోగ ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడి ఆత్మగౌరవంతో జీవిస్తున్నాం.కానీ మనకు మన పిల్లలకు భవిష్యత్ తరాలకు రాజ్యాంగ పలాలు అందకుండా కుట్రలు కుతంత్రాలు చేస్తున్నారు మనువాద శక్తులు కావున భారత భారత రాజ్యాంగాన్ని కాపాడవలసిన బాధ్యత దేశ ప్రజలైన మన అందరి మీద ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో లికొండ్రు అరుణ్, బొట్ల ప్రవీణ్,బోట్ల వినోద్,కూరాకుల మల్లేష్, పందిరి సురేష్,మనోజ్,బండ్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు పాలనలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు గౌరవస్థానం



జయశంకర్ భూపాలపల్లి జులై 26(వుదయం ప్రతినిధి) మంథని నియోజకవర్గంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాలనలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు అరుదైన గౌరవస్థానం లభిస్తుందని అన్నారం మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మంచినీళ్లు దుర్గయ్య అన్నారు శనివారం ఆయన వుదయం ప్రతినిధి తో మాట్లాడుతూ స్వతంత్రం వచ్చాక మంథని నియోజకవర్గం లో ఎంతోమంది నాయకులు ప్రభుత్వ పరిపాలన కొనసాగించారని గత పాలకులకు భిన్నంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పరిపాలనలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు సముచిత స్థానంతో గౌరవంతో కూడిన పదవులను కేటాయిస్తున్నారని అన్నారు దానిలో భాగంగానే బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకుడైన కోట రాజబాబు కు భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా అవకాశం కల్పించారని కాటారం మార్కెట్ కమిటీ నియమకంలో బడుగు బలహీన వర్గాలలోని బీసీ ఎస్టీ ఎస్సీలకు అవకాశం కల్పించారని మరోవైపు మంథని, కమాన్ పూర్, మండలాల మార్కెట్ కమిటీ నియామకంలో సైతం బడుగు బలహీన వర్గాల ప్రజలకు అవకాశం కల్పించారని తెలిపారు కాటారం మార్కెట్ కమిటీ నియామకంలో ఉమ్మడి మహాదేవపూర్ మండలనికి చెందిన ముల్కల శ్రీనివాస్ రెడ్డి సూరారం, ఇర్షాద్ అహ్మద్, పోత రామకృష్ణ మహాదేవపూర్, గోమాస సడవలి సంద్రుపల్లి, పలిమెల మండలం నుండి దాసరి సంతోష్ లకు మార్కెట్ కమిటీలో డైరెక్టర్లుగా అవకాశం కల్పించారని మహాదేవపూర్ మండలానికి ప్రాధాన్యత ఇచ్చినందుకు మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు దుద్దిళ్ళ కుటుంబం పై బురద జల్లే అందుకే మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ప్రయత్నిస్తున్నాడని మండిపడ్డారు కాటారానికి చెందిన ఓ విద్యార్థినికి ఉ న్నత చదువు కోసం ఆర్థిక సాయం చేసినట్లు చేసి మంత్రి శ్రీధర్ బాబు పై ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు మంథని నియోజకవర్గాన్ని సరస్వతి నిలయంగా మార్చేందుకు ప్రతి వ్యక్తికి విద్య అందే విధంగా మంత్రి శ్రీధర్ బాబు కృషి చేస్తున్నారని దానిలో భాగంగానే అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు మంత్రి శ్రీధర్ బాబు పేరు జపం చేయకుంటే పుట్ట మధుకు దినచర్య గడవదని అందుకే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నాడని మంత్రి శ్రీధర్ బాబు పై ఆరోపణలు చేయకుండా ప్రజలలో ఆదరణ కలిగే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు

# కస్తూర్బా విద్యాలయంలో స్పాట్ అడ్మిషన్స్

బెల్లంపల్లి, జులై 26 (వుదయం ప్రతినిధి) మంచిర్యాల జిల్లా నస్పూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 10, అదేవిధంగా 6వ తరగతిలో కూడా కాలిగా ఉన్న 10 సీట్లకు స్పాట్ అడ్మిషన్ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఎస్. ఓ మౌనిక శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థినిలు ఈనెల 28న స్పాట్ అడ్మిషన్లు పొందవచ్చు అని తెలిపారు.






# బిజినెస్



## సామ్‌సంగ్ గెలాక్సీ ఓఎల్‌ఈడి ప్యానెల్ 5లక్షల మడతల కోసం చేసిన పరీక్షలో విజయం



సామ్‌సంగ్ డిస్ప్లే ఈరోజు దాని తాజా ఫోల్డబుల్ ఓఎల్‌ఈడి ప్యానెల్ 500,000 మడత మన్నిక పరీక్ష తర్వాత కూడా పూర్తిగా పనిచేస్తుందని వెల్లడించింది. ఇది దాని ఫోల్డబుల్ ఓఎల్‌ఈడి టెక్నాలజీ యొక్క అసాధారణ మన్నికను మరోసారి రుజువు చేసింది.గ్లోబల్ టెస్టింగ్, ఇన్స్పెక్షన్ మరియు సర్టిఫికేషన్ కంపెనీ బ్యూరో వెరిటాస్ ద్వారా ప్యానెల్ పరీక్షించబడింది మరియు ధృవీకరించబడింది. సామ్‌సంగ్ డిస్ప్లే దాని అంతర్గత మన్నిక పరీక్ష ప్రమాణాన్ని 200,000 నుండి 500,000 మడతలకు పెంచింది, ఇది దాని మునుపటి బెంచ్‌మార్క్ కంటే 2.5 రెట్లు ఎక్కువ, ఇది ప్యానెల్ యొక్క దీర్ఘకాలిక స్థిరత్వంపై దాని విశ్వాసాన్ని నొక్కి చెబుతుంది. ఈ ప్యానెల్ ఇటీవల విడుదల చేయబడిన సామ్‌సంగ్ గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7లో ఉపయోగించబడింది. బ్యూరో వెరిటాస్ వెల్లడించిన దాని ప్రకారం, ఈ పరీక్ష 13 రోజుల పాటు 25ీ%జ (77ీఖీ%) వద్ద నిర్వహించబడింది. ఈ ప్యానెల్ 500,000 మడతల తర్వాత కూడా పూర్తిగా పనిచేస్తూనే ఉంది. మొత్తం 500,000 మడతలు అంటే సగటు వినియోగదారులు రోజుకు 100 సార్లు తమ పరికరాన్ని మడతపెట్టడం వల్ల 10 సంవత్సరాలకు పైగా మరియు రోజువారీ 200 సార్లు కంటే ఎక్కువ మడతపెట్టడం చేసే అధిక ఫోన్ వినియోగదారులకు 6 సంవత్సరాలకు పైగా పనిచేస్తుంది . ఇది ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌ల జీవితకాలంలో మన్నిక ఇకపై పరిమితం చేసే అంశం కాదని రుజువు చేస్తుంది.బుల్లెట్‌ప్రూఫ్ గ్లాస్ డిజైన్ సూత్రాల ద్వారా ప్రేరణ పొందిన సామ్‌సంగ్ డిస్ప్లే యొక్క కొత్తగా అభివృద్ధి చేయబడిన షాక్-రెసిస్టెంట్ నిర్మాణం ద్వారా ఈ అద్భుతమైన మన్నిక సాధ్యమవుతుంది.సాంప్రదాయ బుల్లెట్ ప్రూఫ్ గాజులో బహుళ పొరల ద్వారా బలోపేతం చేయబడిన గాజు మరియు ప్లాస్టిక్ ఫిల్మ్‌లు ఉంటాయి, ఇవి ప్రభావంపై శక్తిని గ్రహించి వెదజల్లడానికి రూపొందించబడ్డాయి. బుల్లెట్ ఉపరితలంపైకి తాకినప్పుడు, బయటి గాజు పొర యొక్క స్థిరత్వం ప్రభావ శక్తిని ఎక్కువగా తీసుకుంటుంది, చొచ్చుకుపోవడాన్ని నిరోధిస్తుంది. సామ్‌సంగ్ డిస్ప్లే దాని బయటి యుటిజి (అల్ట్రా థిన్ గ్లాస్) మందాన్ని 50% పెంచడం ద్వారా మరియు దాని ఓఎల్‌ఈడి ప్యానెల్ లోపల ప్రతి పొరకు వర్తించే కొత్త హై-ఎలాస్టిక్ అంటుకునే పదార్థాన్ని ప్రవేశపెట్టడం ద్వారా ఈ భావనను వర్తింపజేసింది, ఇది మునుపటి పదార్థంతో పోలిస్తే నాలుగు రెట్లు ఎక్కువ రికవరీ పనితీరును అందిస్తుంది. ఈ మెరుగుదలలు ప్యానెల్ బాహ్య ప్రభావాన్ని గ్రహించే సామర్థ్యాన్ని గణనీయంగా మెరుగుపరుస్తాయి. అదనంగా, ప్యానెల్ అంతటా షాక్‌ను సమానంగా పంపిణీ చేయడానికి కొత్త చదును చేసే ఆకృతిని చేర్చారు. డిస్ప్లేకు మద్దతు ఇవ్వడానికి టైటానియం ప్లేట్‌ను స్వీకరించారు.




## ఎల్ఐసీలో అద్భుతమైన స్కీమ్స్!

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్‌లో రకకరాల పాలసీలు ఉన్నాయి. మంచి కవరేజీ అందించే పాలసీలు ఉండగా, మంచి రాబడి అందించే పాలసీలు కూడా ఉన్నాయి. పెట్టుబడిదారులకు తమ ఆదాయం పెంచుకునేందుకు ఎల్ఐసీలో పాలసీలు ఉన్నాయి. జీవన్ శిరోమణి పాలసీ అనేది నాన్-లింక్డ్, వ్యక్తిగత జీవిత బీమా పొదుపు పథకం. ఇది బాగా సంపాదించే, వారి పెట్టుబడిని కాపాడుకోవాలనుకునే వారి కోసం ప్రత్యేకంగా రూపొందించింది. మీరు రూ. 1 కోటి బీమా మొత్తంతో పాలసీ తీసుకుంటే,కనీస నెలవారీ ప్రీమియం రూ. 94,000. ఈ ప్లాన్‌లో, మీరు 4 సంవత్సరాలు ప్రీమియం చెల్లించాలి.

మీరు నెలవారీ, త్రైమాసిక, అర్ధ-వార్షిక లేదా వార్షిక ప్రాతిపదికన ప్రీమియం చెల్లించవచ్చు. ఎల్ఐసీ జీవన్ ఆనంద్ యోజన అనేది తక్కువ ప్రీమియంతో అద్భుతమైన రాబడిని ఇచ్చే టర్మ్ ప్లాన్. దీని ప్రత్యేకత ఏమిటంటే రోజుకు కేవలం రూ.45 పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు భవిష్యత్తులో రూ.25 లక్షల వరకు నిధిని సృష్టించవచ్చు. నెలవారీ ప్రీమియం రూ.1,358,.దీనిని మీరు వార్షిక, అర్ధ-వార్షిక, త్రైమాసిక లేదా నెలవారీ ప్రాతిపదికన జమ చేయవచ్చు. మీరు ఈ పాలసీలో బోనస్ ప్రయోజనాన్ని కూడా పొందుతారు. కానీ దీని కోసం కనీసం 15 సంవత్సరాలు పాలసీని కొనసాగించడం అవసరం. ఎల్ఐసీ జీవన్ ఆజాద్ పాలసీ అనేది నాన్-లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్, వ్యక్తిగత పథకం. ఇది ప్రారంభించినప్పటి నుండి ప్రజాదరణ పొందుతోంది. ఈ పథకంలో పెట్టుబడి కాలం 15 నుండి 20 సంవత్సరాలు. కనీస బీమా మొత్తం రూ. 2 లక్షలు. అలాగే గరిష్టంగా రూ. 5 లక్షలు. పాలసీ మెచ్యూరిటీ తర్వాత, బీమా కంపెనీ స్థిర మొత్తాన్ని ఏకమొత్తంగా చెల్లిస్తుంది. 90 రోజుల నుండి 50 సంవత్సరాల వయస్సు గల వ్యక్తులు ఈ పథకం ప్రయోజనాలను పొందవచ్చు. అంటే పాలసీని పిల్లల పేరుతో కూడా కొనుగోలు చేయవచ్చు. ఎల్ఐసీ జీవన్ ఉమాంగ్ పాలసీ అనేది నాన్-లింక్డ్, పార్టిసిపేటింగ్, హెూల్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్. ఇది రక్షణతో పాటు రెగ్యులర్ ఆదాయం ప్రయోజనాన్ని అందిస్తుంది. ప్రీమియం చెల్లింపు వ్యవధి పూర్తయిన తర్వాత, పాలసీదారుడు ప్రతి సంవత్సరం హామీ ఇచ్చిన మొత్తంలో 8% పొందుతారు. పాలసీ మెచ్యూరిటీ సమయంలో లేదా పాలసీదారుడి మరణం వద్ద ఏకమొత్తం మొత్తం ఇవ్వబడుతుంది. దీనితో పాటు, ఈ ప్లాన్‌లో రుణ సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. ఇది అవసరమైన సమయాల్లో ఆర్థిక సహాయం అందిస్తుంది. ఈ పాలసీ 100 సంవత్సరాల వరకు కవరేజీని అందిస్తుంది. ప్రీమియం చెల్లింపు వ్యవధి 15, 20, 25 లేదా 30 సంవత్సరాలు కావచ్చు. కనీస బీమా మొత్తం రూ. 2 లక్షలు. ఈ ప్లాన్ 3 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల వయస్సు గల వారికి అందుబాటులో ఉంటుంది.




## చరిత్ర సృష్టించిన భారత రైల్వే..!

భారత రైల్వే మరో చరిత్ర సృష్టించింది. రోజురోజుకు టెక్నాలజీలలో దూసుకుపోతోంది. ప్రయాణికుల ప్రయాణాన్ని మరింత మెరుగ్గా ఉండేందుకు సరికొత్త రైళ్లను అందుబాటులోకి తీసుకువస్తోంది. ఇప్పుడు హైడ్రోజన్‌తో నడిచే ఇంజన్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. భారత రైల్వే చరిత్ర సృష్టించింది. శుక్రవారం రైల్వేలు హైడ్రోజన్‌తో నడిచే రైలును విజయవంతంగా పరీక్షించాయి. చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో ఈ ట్రయల్ నిర్వహించారు. ఆగస్టు చివరి నాటికి భారతదేశంలో మొట్టమొదటి హైడ్రోజన్‌తో నడిచే రైలును నడపడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఇది జింద్-సోనిపట్ మధ్య దాదాపు 90 కి.మీ. దూరం నడుస్తుంది. ఈ హైడ్రోజన్ రైలును కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ధృవీకరించారు. టెస్ట్ రన్ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. దీనితో పాటు, దాదాపు 35 ఇలాంటి రైళ్లను నడపడానికి ప్రణాళిక ఉంది. ఇది నాన్-ఏసీ రైలు అవుతుంది. దీనికి 2 హైడ్రోజన్ ఇంధన శక్తి ఇంజిన్లు ఉంటాయి. దీనితో పాటు దీనికి 8 ప్యాసింజర్ కార్లు అంటే కోచ్‌లు ఉంటాయి. ఈ రైలును ఉత్తర రైల్వే జింద్-సోనిపట్ ట్రాక్‌పై నడుపుతుంది. దీని వేగం గంటకు 110 కిలోమీటర్లు ఉంటుంది. 1200 హార్స్‌పవర్ ప్రోటోటైప్ హైడ్రోజన్ ఇంజిన్‌ను ఐసిఎఫ్ అభివృద్ధి చేస్తోంది. ఈ రైలు తక్కువ దూరాలను కవర్ చేయడానికి అభివృద్ధి చేసింది. ఐసిఎఫ్ జనరల్ మేనేజర్ సుబ్బారావు డెక్కన్ హెరాల్డ్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. మొదటి పవర్ కారుగా పిలిచే దీనిని పరీక్షించామని చెప్పారు. రెండవ పవర్ కారును రాబోయే రెండు వారాల్లో పరీక్షిస్తారు. దీని తర్వాత, మొత్తం రైలును పరీక్షిస్తారు. ఇందులో 8 ప్యాసింజర్ రైళ్లు ఉంటాయి. ఆగస్టు 31 నాటికి మొదటి హైడ్రోజన్ ఆధారిత రైలును నడపాలని ప్లాన్ చేస్తున్నామని అన్నారు. తుది పరీక్షను ఉత్తర రైల్వే నిర్వహిస్తుంది. 2023లో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ రాజ్యసభకు తెలియజేశారు. భారత రైల్వేలు "హైడ్రోజన్ ఫర్ హెరిటేజ్" చొరవ కింద 35 హైడ్రోజన్-శక్తితో నడిచే రైళ్లను నడపాలని యోచిస్తున్నాయని అన్నారు. ప్రతి రైలుకు రూ.80 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు. కొండ మార్గాల్లో మౌలిక సదుపాయాలకు మద్దతు ఇవ్వడానికి ఒక్కో రూట్‌కు రూ.70 కోట్లు ఖర్చవుతుంది. ఉత్తర రైల్వేలోని జింద్-సోనిపట్ విభాగంలో నడపడానికి సిద్ధంగా ఉన్న హైడ్రోజన్ ఇంధన కణాలతో కూడిన డీజిల్ ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్‌ను తిరిగి అమర్చడానికి రూ.111.83 కోట్ల విలువైన పైలట్ ప్రాజెక్ట్ కూడా ప్రారంభించినట్లు చెప్పారు. హైడ్రోజన్ రైళ్ల ప్రారంభ రన్నింగ్ ఖర్చు ఎక్కువగా ఉండవచ్చు. కానీ కాలక్రమేణా అది తగ్గుతుందని భావిస్తున్నారు.

## 7వ త్రైమాసికంలో పిఎటి ప్రగతిని సాధించి యస్ బ్యాంక్




భారతదేశపు అతిపెద్ద ప్రైవేట్ రంగ రుణదాతల్లో ఒకటైన యస్ బ్యాంక్, గత ఏడాదితో పోల్చినప్పుడు ప్రాఫిట్ ఆఫ్టర్ టాక్స్ (పిఎటి) 59.4% ప్రగతి సాధించి, రూ. 801 కోట్ల తో 2026 ఆర్థిక సంవత్సరాన్ని గొప్పగా ప్రారంభించింది. బలమైన సిఎఎస్ఎ పెరుగుదల అంకెలు (10.8% వై-ఒ-వై), నాన్-ఇంట్రెస్ట్ ఇన్కం (ఎన్ఐఐ) 46.1% వద్ద వుండడంబీ రిటర్న్ ఆన్ అస్సెట్స్ (ఆర్ఒఎ) ఎగువకి పెరగడం, స్థిరమైన అసెట్ క్వాలిటీ మెట్రిక్స్ వుండడం కూడా ఈ ఉరువడికి దోహదం చేశాయి. వరసగా గత 7 త్రైమాసికాల్లోనూ యస్ బ్యాంక్ పిఎటి ఏకరీతిగా పెరుగుతూనే వుంది, అలాగే వరసగా నాలుగో త్రైమాసికంలోకూడా నిర్వహణా లాభంకూడా పెరిగింది, గత ఏడాదితో పోల్చినప్పుడు 53.4% పెరిగి రూ. 1,358 వద్ద నిలిచింది. గత ఏడాదితో పోల్చినప్పుడు సిఎఎస్ఎ డిపాజిట్లు 10.8% శాతం పెరగ్గా, సిఎసిఎ నిష్పత్తి 32.8% కి పెరిగింది. రిటైల్, బ్రాంచ్ బ్యాంకింగ్ ద్వారా చేసిన డిపాజిట్లు, బ్యాంక్ ప్రగతికి ఆధారంగా నిలిచేయి, గత ఏడాదితో పోల్చినప్పుడు అవి 20% మేరకు పెరిగేయి. అలాగే, గత తొమ్మిదేళ్ళ కాలంలో బ్యాంక్ డిపాజిట్లు 43% నుంచి 35% కి తగ్గినట్టు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్?బిఐ) చూపిస్తున్న కాలంలోనే, గత ఏడాదితో పోల్చినప్పుడు మొత్తంమీద డిపాజిట్లు 4,1% మేరకు పెరిగేయి. బ్యాంక్ తాలూకు వైవిధ్యమైన పోర్టుఫోలియోకి సూచిక అయిన వడ్డీ యేతర ఆదాయం (ఎన్ఐఐ), ట్రెజరీ ఆదాయం సాయంతో గత ఏడాదితో పోల్చినప్పుడు గణనీయంగా 46.1% పెరిగి రూ. 1,752 కోట్ల వద్ద నిలిచింది. బ్యాంక్ తాలూకు దీర్ఘకాల ఆరోగ్యానికి ఒక సూచిక అయిన ఆర్ఒఎ, 2025 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికలో 0.5%గా వున్నది 2026 ఆర్థికసంవత్సరం తొలి త్రైమాసికలో 0.8% శాతానికి పెరిగింది. సొత్తు నాణ్యతా ప్రమాణాలు స్థిరంగా వున్నట్టు చూపిస్తోంది, గ్రాస్ నాన్-పెర్ఫార్మింగ్ అసెట్స్ (జిఎన్ పిఎ) 1.6% వద్దబీ నాన్-పెర్ఫార్మింగ్ అసెట్స్ 02.3% వద్ద వుండగా, ప్రొవిజన్ కవరేజ్ రేషియో 80.2% కి చేరి మెరుగుదల కనిపించింది. అడ్వాన్సులు భరణీయమైన ప్రగతిని కనబరుస్తున్నాయి, వాణిజ్య బ్యాంకింగ్ (ఏటికేడాది 19% ప్రగతి), మైక్రో బ్యాంకింగ్ (ఏటికేడాది 11.2% ఎదుగుదల), మొత్తంగా ప్రగతి అంకెలకి గత ఏడాదితో పోల్చినప్పుడు 5% మేరకు దోహదం చేసేయి.

## సరికొత్త విజన్‌తో ముందుకొచ్చిన ఎన్ఐఏటీ..

ఇండియాలో ప్రతి సంవత్సరం లక్షల మంది విద్యార్థులు గ్రాడ్యుయేట్స్ అవుతున్నారు. 2024 ఆర్థిక సర్వేలో కేవలం 51 శాతం గ్రాడ్యుయేట్స్‌కి మాత్రమే ఉద్యోగావకాశాలు వచ్చిన్నట్లు తేలింది. అందుకే ఇప్పుడు ఇండియాలో చాలా యూనివర్సిటీలు ఒక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. ఇండియాలో ప్రతి సంవత్సరం లక్షల మంది విద్యార్థులు గ్రాడ్యుయేట్స్ అవుతున్నారు. 2024 ఆర్థిక సర్వేలో కేవలం 51 శాతం గ్రాడ్యుయేట్స్‌కి మాత్రమే ఉద్యోగావకాశాలు వచ్చిన్నట్లు తేలింది. అందుకే ఇప్పుడు ఇండియాలో చాలా యూనివర్సిటీలు ఒక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. NIATలో కొలాబరేట్ అవ్వడం, నెక్స్ట్ వేవ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్సుడ్ టెక్నాలజీస్ ఓ చక్కటి విజన్‌తో స్టార్ట్ అయింది. NIAT 3 వేలకు పైగా కంపెనీలకు అసలు ఎలాంటి అద్భుతాలు కావాలి.. వారిలో ఏ స్కిల్స్ ఉండాలని ఇన్‌సైడ్స్‌ని రిపోర్టుగా చేసి యూనివర్సిటీలకు ఇస్తోంది. ఇలాంటి మరిన్ని సొల్యూషన్స్ కోసం.. యూనివర్సిటీలతో NIAT కొలాబరేట్ అవుతోంది. NIAT తెస్తున్న ఈ సొల్యూషన్స్‌కు.. ఎడ్యుకేషన్ సెక్టార్స్‌లో ఎంతో పేరు తెచ్చిన సందీప్ సన్‌శెట్టి కూడా అభినందించారు. విద్యారంగంలో ఇలాంటి మార్పు రావాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం NEP 2020లో పాలసీ ప్రవేశ పెట్టింది. ఈ కొలబరేషన్స్‌లో భారత దేశం టెక్ ఫ్యూచర్‌కు ఒక మంచి స్టార్ లభించింది.

## అణుశక్తిని మానవాళి శ్రేయస్సుకే..

రెండో ప్రపంచ మహా యుద్ధం మానవ చరిత్రలో అత్యంత ఘోరమైన పరిణామాలను మిగిల్చింది. 1945లో జపాన్ దేశంలోని హిరోషిమా, నాగసాకి నగరాలపై అమెరికా సంయుక్త రాష్ట్రాలు వేసిన అణు బాంబుల ధ్వంసం లక్షలాది మంది అమాయక ప్రజల ప్రాణాలను హరించడమే కాదు, అక్కడి జీవ వ్యవస్థను శాశ్వతంగా ప్రభావితం చేసింది. ఈ ఘోర ఘట్టాల తరువాత అణుశక్తి అనే పదానికి ప్రపంచ వ్యాప్తంగా ఒక భయానక భావం ఏర్పడింది. ఇదే సమయంలో అదే శక్తిని మానవాభివృద్ధికి శాంతియుతంగా వినియోగించ వచ్చని విశ్వాసంతో, 1953 డిసెంబరు 8న అమెరికా అధ్యక్షుడు డ్వైట్ డి ఐజెన్ హవర్ ఐక్యరాజ్య సమితి ప్రధాన సభలో "శాంతి కోసం అణుశక్తి" అనే ప్రసంగం ద్వారా ఒక అభూత పూర్వమైన ఆలోచనను ప్రపంచ దృష్టికి తీసుకొచ్చారు. ఈ ప్రసంగం ప్రభావంతో అనేక దేశాలు అణుశక్తిని నియంత్రితంగా, శ్రేయస్సుకు అనుకూలంగా వినియోగించాలనే సంకల్పాన్ని పొందాయి.దీని ఫలితంగా 1956లో ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో 82 దేశాల ప్రతినిధులు సమావేశమై అంతర్జాతీయ స్థాయిలో ఒక అణుశక్తి సంస్థను ఏర్పరచాల్సిన అవసరాన్ని గుర్తించి దాని కోసం చట్టబద్ధంగా ఏర్పాట్లు చేశారు. ఈ చట్టం ప్రకారం 1957 జూలై 29న అనేక దేశాలు అంగీకార పత్రాలపై సంతకాలు చేయగా, అదే తేదీని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ ఆవిర్భావ దినంగా గుర్తించారు. ఆగష్టు 1, 1957న ఈ సంస్థ కార్యనిర్వాహకంగా తన విధులను ప్రారంభించింది. ఆస్ట్రియా రాజధాని వియన్నాలో ప్రధాన కార్యాలయం ఉన్న ఈ సంస్థ ప్రస్తుతం 178 దేశాలను సభ్యులుగా కలిగి ఉంది. అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకే పరిమితం చేయాలనే సంకల్పంతో ఈ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా అణుశక్తి వినియోగంపై పర్యవేక్షణ, నియంత్రణ, సహకారం వంటి కర్తవ్యాలను నిర్వర్తిస్తోంది. ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అణుశక్తిని నాశనానికి కాదు, మానవాళి శ్రేయస్సుకు ఉపయుక్తంగా మలచడం. విద్యుత్ ఉత్పత్తి, వ్యాధి నివారణ, వ్యవసాయ పరిశోధన, నీటి శుద్ధి వంటి అనేక రంగాలలో అణుశక్తిని వినియోగించేందుకు మార్గదర్శకత్వం కల్పించడం సంస్థ ధ్యేయంగా ఉంది. ఈ లక్ష్యాల సాధనకు ప్రపంచం లోని అణుశక్తి కేంద్రాలపై తనిఖీలు నిర్వహించడం, భద్రతా ప్రమాణాలను రూపొందించడం, సాంకేతిక సహకారాన్ని అందించడం, శాస్త్రీయ పరిశోధనలను ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. అణు పదార్థాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు, ఆయుధాల తయారీని నిరోధించేందుకు సంస్థ నిరంతరంగా చర్యలు తీసుకుంటోంది.ఈ సంస్థ అణుశక్తిని శాంతికోసం వినియోగించే దిశగా చేసిన విశేష కృషికి గుర్తింపుగా 2005లో నోబెల్ శాంతి బహుమతి లభించింది. ఇది ఈ సంస్థతోపాటు అప్పటి ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఎల్ బరదైకి కూడా వరించింది. అణుశక్తి వ్యాప్తిని నిరోధించడంలో, శాంతియుత అవసరాలకు దాన్ని వినియోగించడంలో, ప్రపంచ దేశాల మధ్య నమ్మకాన్ని పెంపొందించడంలో చేసిన కృషికి ఇది ప్రశంసాపాత్రమైన గుర్తింపు. భారత దేశం ఈ సంస్థలో 1957 నుంచే సభ్య దేశంగా కొనసాగుతోంది. భారత దేశానికి అణుశక్తి రంగంలో విశేష అనుభవం, స్వావలంబన ఉన్నప్పటికీ, అణుశక్తి వ్యాప్తిని నిరోధించే ఒప్పందంపై అభ్యంతరాలు ఉన్నందున దాని పక్కన నిలిచి, ఐఎఇఎతో సాంకేతిక, శాస్త్రీయ పరంగా సహకార బంధం కొనసాగిస్తూ ఉంది. 2008లో భారత దేశం అమెరికాతో శాంతియుత అణుశక్తి ఒప్పందం చేసుకున్న సందర్భంగా, ఐఎఇఎతో ప్రత్యేక పర్యవేక్షణ ఒప్పందానికి అంగీకరించింది. దీని ప్రకారం భారత దేశంలోని కొన్ని అణుశక్తి కేంద్రాలు ఈ సంస్థ పర్యవేక్షణకు లోబడి ఉన్నాయి.భారత దేశంలో ప్రస్తుతం 22 అణు విద్యుత్ కేంద్రాలు ఉన్నాయి. ఇందులో కొన్ని కేంద్రాలు అంతర్జాతీయ పర్యవేక్షణలో ఉన్నాయి. భారత అణుశక్తి శాఖ, భాభా అణు పరిశోధన సంస్థ, అణు విద్యుత్ సంస్థ, అంతరిక్ష పరిశోధన సంస్థ తదితర శాస్త్రీయ సంస్థలు ఐఎఇఎ సహకారంతో అనేక అంతర్జాతీయ పరిశోధన కార్యక్రమాలలో పాలుపంచుకుంటున్నాయి. వ్యవసాయ రంగంలో విత్తనాల అభివృద్ధి, కీటక నాశక పరిశోధనలు, నీటి పరిశుద్ధత విశ్లేషణ, వ్యాధి నిర్ధారణ పరికరాలు, క్యాన్సర్ చికిత్సల్లో న్యూక్లియర్ వైద్యం వంటివి ఈ సంస్థ సహకారంతో భారత దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాలుగా నిలిచాయి. ప్రపంచ వ్యాప్తంగా విద్యుత్ ఉత్పత్తిలో దాదాపు పదిశాతం వరకు అణుశక్తిపై ఆధార పడుతున్నది. శుద్ధమైన, కాలుష్య రహిత శక్తి మూలంగా అణు శక్తికి ప్రాధాన్యం పెరుగుతున్నది. కానీ, అణు ప్రమాదాల భద్రతపై పెరుగుతున్న ఆందోళనల నేపథ్యంలో ఐఎఇఎ భద్రతా ప్రమాణాలను మరింత కఠినతరం చేసింది. ఉక్రెయిన్‌లోని జాపోరిజ్యా అణుశక్తి కేంద్రంపై యుద్ధ భయాలు నెలకొన్న సందర్భంలో ఐఎఇఎ నేరుగా తన పరిశీలకులను పంపించి భద్రతా నివేదికలు అందజేయడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో నమ్మకాన్ని ఏర్పరిచింది. ఇరాన్ అణుశక్తి ఒప్పందం, ఉత్తర కొరియా అణు పరీక్షలపై పర్యవేక్షణ వంటి వ్యవహారాలలో కూడా సంస్థ తన పాత్రను బలంగా నిలబెట్టుకుంది. 1957 జూలై 29న స్థాపితమైన అంతర్జాతీయ అణుశక్తి సంస్థ నేడు శాంతికోసం శాస్త్రీయంగా, నియంత్రితంగా అణుశక్తిని వినియోగించే దిశగా విశ్వ వ్యాప్తంగా మార్గనిర్దేశకంగా నిలుస్తోంది. శాంతియుత ప్రయోజనాలకు అణుశక్తిని వినియోగించాలన్న సంకల్పాన్ని నెరవేర్చే దిశగా వ్యవహరించిన ఈ సంస్థ అణుశక్తికి కొత్త నిర్వచనాన్ని ఇచ్చింది.

# జాతీయం – అంతర్జాతీయం

## తప్పు చేశా.. సరి చేసుకుంటా



కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కులగణన చేయకుండా తప్పు చేశానని, ఇప్పుడు సవరించుకుంటానని ఏఐసిసి అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. ఢిల్లీలో శుక్రవారం ఏఐసిసి ఒబిసి మోర్చా నిర్వహించిన 'భాగిదారి న్యాయ సమ్మేళన్' కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఒబిసిల సమస్యలను లోతుగా అధ్యయనం చేయలేకపోయానని ఆవేదన చెందారు. ఒబిసిల హక్కులను సంపూర్ణంగా రక్షించలేకపోయామని ఆయన తెలిపారు. ఒబిసిల చరిత్ర, సమస్యలను తాను కొద్దిగా ముందుగానే తెలుసుకుని ఉంటే అప్పట్లోనే కులగణన చేపట్టి ఉండేవాడినని అన్నారు. అది కాంగ్రెస్ పార్టీ తప్పు కాదని, ముమ్మాటికీ తన తప్పేనని అన్నారు. కాబట్టి ఇప్పుడు ఆ తప్పును సరి చేసుకునే ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రైవేటు సంస్థల్లోనూ రిజర్వేషన్లు తీసుకుని రావాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. జనగణనతో పాటు కులగణన చేసినప్పుడే ఎక్స్‌రే, స్కానింగ్ నివేదిక వస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపట్టిన కుల గణన దేశానికే ఆదర్శమని ఆయన చెబుతూ ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభినందించారు. కులగణన డేటా దేశంలో కేవలం తెలంగాణలో ఉందని అన్నారు. తెలంగాణలో ఒబిసి, ఎస్‌సి, ఎస్‌టిల డేటా ఉందని, సరైన డేటా ఉన్నప్పుడే ఏదైనా చేయగలమని ఆయన వివరించారు. దేశ వ్యాప్తంగా కులగణన చేసే వరకూ విశ్రమించేది లేదన్నారు. అది తన శపథం అని ఆయన చెప్పారు. అవకాశాలు అందిపుచ్చుకునే సామర్థం అందరికీ రావాలని, కొందరికి తమ శక్తిని తెలుసుకోలేకపోవడమే సమస్య అని ఆయన తెలిపారు. దేశంలో దళితుల చరిత్రను డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అర్థం చేసుకున్నారని అన్నారు. ఒబిసిల చరిత్ర ఎక్కడ ఉంది? ఎవరు రాశారు? అని ఆయన ప్రశ్నించారు. ఒబిసిల చరిత్ర రాయకపోవడం వెనుక ఆర్‌ఎస్‌ఎస్ కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. ఒబిసి చరిత్రను ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి అణచి వేస్తున్నాయని ఆయన విమర్శించారు.

ఒబిసిలు అన్ని రంగాల్లో వివక్షకు గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ ఇండియాలో ఒబిసిలకు ప్రాధాన్యత లేదన్నారు. అదాని ఒబిసినా, మీడియా రంగంలో ఒబిసిలకు స్థానం ఎక్కడ ఉంది? అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. అభివృద్ధిలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని, ఇంగ్లీషు నేర్చుకుంటే అవకాశాలు చాలా మెరుగు అవుతాయని ఆయన తెలిపారు. బిజెపి నాయకులు ఇంగ్లీషును వ్యతిరేకించడం అవివేకమవుతుందని ఆయన విమర్శించారు. ప్రాంతీయ భాషలతో పాటు ఇంగ్లీషు కూడా ముఖ్యమేనని ఆయన తెలిపారు. ఇంగ్లీషును వ్యతిరేకిస్తున్న వారు తమ పిల్లలను ఎక్కడ చదివిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఇంగ్లీషును దళిత, గిరిజన విద్యార్థులకు దూరం చేసే కుట్ర జరుగుతున్నదని ఆయన ఆరోపించారు.

## థాయ్‌లాండ్–కంబోడియా ఘర్షణలు తీవ్రం..

థాయ్‌లాండ్, కంబోడియా దేశాల సరిహద్దుల్లో ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. దీంతో థాయ్‌లాండ్‌లోని భారత రాయబార కార్యాలయం.. భారతీయ పౌరులందరికీ కీలక ప్రయాణ సలహాను జారీ చేసింది. ఈ సరిహద్దు వివాదం కారణంగా ఇప్పటికే ప్రాణ నష్టం జరిగిందని చెప్పింది. ఒక సైనికుడితో పాటు మరో 15 మంది మరణించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు నిరాశ్రయులయ్యారు. దీంతో భారత రాయబార కార్యాలయం అప్రమత్తమైంది. ప్రస్తుతం నెలకొన్న అస్థిర పరిస్థితుల దృష్ట్యా, భారతీయులు అప్రమత్తంగా ఉండాలని.. ప్రస్తుతం థాయ్‌లాండ్ వెళ్లాలనుకునే వారు ఆ ఏడు ప్రాంతాలకు తమ ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని సూచించింది. భారత రాయబార కార్యాలయం ముఖ్యంగా ఏడు థాయ్ ప్రావిన్స్‌లకు ప్రయాణించవద్దని తన పౌరులకు గట్టిగా సలహా ఇచ్చింది. ఈ ప్రాంతాలలో ఉబోన్ రాచతాని, సురిన్, సిసాకెట్, బురిరామ్, సా కేవో, చాంతబురి, ట్రాట్ ఉన్నాయి. ఈ ప్రావిన్స్‌లు కంబోడియా సరిహద్దుకు సమీపంలో ఉండటంతో.. అక్కడ ఘర్షణలు తీవ్రమయ్యే అవకాశం ఉందని భారత రాయబార కార్యాలయం ఆందోళన వ్యక్తం చేసింది. తాజా ఉద్రిక్తతలకు ఇటీవలే థాయ్‌లాండ్‌లో జరిగిన ఒక ల్యాండ్‌మైన్ పేలుడు కారణమని తెలుస్తోంది. ఈ పేలుడులో ఐదుగురు థాయ్ సైనికులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ పేలుడుకు కారణం కంబోడియానేనని థాయ్‌లాండ్ నిందించగా.. కంబోడియా మాత్రం తమకు ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పింది. అది పాత ల్యాండ్‌మైన్ వల్ల జరిగి ఉండవచ్చని వాదిస్తోంది. ఈ ఆరోపణలు, ప్రతి ఆరోపణలు సరిహద్దులో పరిస్థితిని మరింత క్లిష్టతరం చేశాయి. పరిస్థితి చేయి దాటిపోతుండటంతో.. థాయ్‌లాండ్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. కంబోడియాలోని తమ రాయబారిని వెనక్కి పిలిపించింది. అంతేకాకుండా థాయ్‌లాండ్‌లోని కంబోడియా రాయబారిని బహిష్కరించింది.



## స్థానికత పేరుతో చట్టవిరుద్ధ బహిష్కరణలు

కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలో గల ఎన్డీఏ సర్కారు అవలంభిస్తున్న విద్వేషపూరిత రాజకీయాలపై పలు అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తున్నది. అమెరికాలోని న్యూయార్క్ కేంద్రంగా పని చేసే ప్రభుత్వేతర సంస్థ హ్యూమన్ రైట్స్ వాచ్ (హెచ్‌ఆర్‌డబ్ల్యూ) కూడా బీజేపీ ప్రభుత్వం తీరుపై ఆందోళనను వ్యక్తం చేసింది. తన రాజకీయ ప్రయోజనాల కోసం కాషాయ సర్కారు ముస్లింలను టార్గెట్ చేసుకుంటున్నదనీ, అక్రమ వలసదారుల పేరుతో వందలాది మంది బెంగాలీ ముస్లింలను బంగ్లాదేశ్‌కు బలవంతంగా పంపుతోందని ఆరోపించి ంది. భారత పౌరులతో పాటు బెంగాలీ ముస్లింలను దేశం నుంచి ఏకపక్షంగా బహిష్కరించటం ద్వారా వివక్షను పెంచుతోందని హెచ్‌ఆర్‌డబ్ల్యూ ఆసియా డైరెక్టర్ ఎలైన్ పియర్సన్ అన్నారు. హెచ్‌ఆర్‌డబ్ల్యూ.. ప్రధానంగా మానవ హక్కులపై పని చేస్తుంది. దీనిపై పరిశోధనలూ జరుపుతుంది. భారత్‌లో నెలకొన్న పరిస్థితులపై హెచ్‌ఆర్‌డబ్ల్యూ ఆందోళనను వెలిబుచ్చింది. భారత అధికారులు ప్రజలను చట్టవిరుద్ధంగా బహిష్కరించటాన్ని ఆపాలని డిమాండ్ చేసింది. బహిష్కరణకు గురైనవారిలో చాలా మంది బంగ్లాదేశ్ సరిహద్దు రాష్ట్రాల నుంచి వచ్చిన భారతీయ పౌరులు అని హెచ్‌ఆర్‌డబ్ల్యూ తెలిపింది. మే 7 నుంచి జూన్ 15 మధ్య కనీసం 1500 మంది ముస్లిం పురుషులు, మహిళలు, పిల్లలను బంగ్లాదేశ్‌కు బహిష్కరించారనీ, వీరిలో మయన్మార్ నుంచి వంద మంది రోహింగ్యా శరణార్థులూ ఉన్నారని బోర్డర్ గార్డ్ బంగ్లాదేశ్ రిపోర్ట్‌ను ఉటంకిస్తూ హెచ్‌ఆర్‌డబ్ల్యూ వివరించింది. ఈ విషయంలో మాత్రం భారత్ నుంచి ఎలాంటి అధికారిక గణాంకాలూ లేకపోవటం గమనార్హం.

## మరో విమానం ప్రమాదం..

ఇటలీలో ఘోర విమానం ప్రమాదం చోటుచేసుకుంది. ఒక చిన్న విమానం హైవేపై కూలింది. ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందగా, మరో ఇద్దరు గాయపడ్డారు. బ్రెసికా సిటీ సమీపంలో ఈ ఘటన జరిగింది. చిన్న తరహా అల్ట్రాలైట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఉన్నట్టుండి రోడ్డుపై కుప్పకూలింది. దీంతో విమానం కూలిన తర్వాత భారీగా మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో పైలట్ సహా ఇద్దరు మృతిచెందారు. మరో ఇద్దరు గాయపడ్డారు. బహుశా విమానం కంట్రోల్ తప్పి ఉంటుందని, ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేద్దామనుకున్న సమయంలో.. ఆ ఫ్లైట్ నోస్‌డైవ్ చేసి ఉండొచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కిందకు డైవ్ చేసిన ఆ విమానం హైవేను ఢీకొట్టింది. ఫ్రేషియా ఆర్జీ అల్ట్రాలైట్ విమానాన్ని కార్బన్ ఫైబర్‌తో తయారు చేశారు. వింగ్ వెడల్పు 30 ఫీట్లు ఉంటుంది. చాలా వేగంగా ఆ విమానం రోడ్డును ఢీకొనడం సీసీటీవీ ఫుటేజీలో రికార్డయింది. విమానం పేలిన సమయంలో ఇద్దరు బైకర్లు గాయపడ్డారు.

## మాల్దీవులకు రూ. 4,850 కోట్ల లైన్ ఆఫ్ క్రెడిట్



మాల్దీవులకు భారత్ రూ.4850 కోట్ల లైన్ ఆఫ్ క్రెడిట్‌ను ప్రకటించింది. అలాగే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలు ప్రారం భించింది. ఈ విషయాన్ని ఆ దేశ పర్యటనలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెల్లడించారు. రెండు రోజుల పర్యటన కోసం శుక్రవారం ఉదయం మాల్దీవులకు నరేంద్ర మోడీ చేరుకున్నారు. వెలెనా ఎయిర్‌పోర్టులో మాల్దీవుల అధ్యక్షులు మహ్మద్ ముయిజ్జు, ఇతర కీలక మంత్రులు మోడీకి ఘన స్వాగతం పలికారు. సైనికుల మాల్దీవులకు నుంచి మోడీ గౌరవ వందనం స్వీకరించారు. అలాగే విమానాశ్రయంలో తనను కలిసి ప్రవాస భారతీయులతో మోడీ మాట్లాడారు. అనంతరం అధ్యక్షుడు ముయిజ్జుతో ద్వైపాక్షిక చర్చల్లో మోడీ పాల్గొన్నారు. మంత్రుల స్థాయిల్లోనూ చర్చలు జరిగాయి. ముయిజ్జుతో భేటీ అనంతరం మోడీ మీడియాతో మాట్లాడుతూ భారత్–మాల్దీవుల మధ్య సంబంధాలు చరిత్ర కంటే పురాతనమైనవని, సముద్రమంత లోతైనవని అని వ్యాఖ్యానించారు. ఇరు దేశాలు కేవలం ఇరుగు–పొరుగు దేశాలు మాత్రమే కాదని, సహ ప్రయాణీకుల అని కూడా చెప్పారు. ఇరుదేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన చర్చలు ప్రారంభమైనట్లు తెలిపారు. ద్వైపాక్షిక పెట్టుబడుల ఒప్పందం ఖరారుకు ఇరు దేశాలు కృషి చేస్తునట్లు తెలిపారు. రక్షణ, భద్రతా రంగంలో పరస్పర సహకారం పరస్పర విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. మాల్దీవులు తన రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేసుకోవడానికి భారత్ ఎల్లప్పుడూ మద్దతు ఇస్తుందని తెలిపారు.

## పార్లమెంట్‌లో ఇక మాటల యుద్ధం



న్యూఢిల్లీ : ఆపరేషన్ సిందూర్ పై జూలై 28 లోక్ సభలో విస్తృతస్థాయి చర్చ జరగనున్నది. సోమవారం నాడు చర్చను రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ ప్రారంభిస్తారు. మంగళవారం నా డు రాజ్యసభ ఇదే అంశంపై చర్చ చేపడుతుం ది.పార్లమెంటు వర్షాకాలం సమావేశాలు ప్రా రంభమైనప్పటినుంచీ ప్రతిపక్షాలు ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు గట్టిగా పట్టు బడుతున్నా యి. శుక్రవారంనాడు జరిగిన అఖిలపక్షం స మావేశం తర్వాత ప్రతిపక్షాల డిమాండ్‌పై ప్రతిష్టంభన తొలగిపోయింది. ఆపరేషన్ సిందూర్, ఇతర అంశాలపై స్పీకర్ నిర్ణయం మేరకు చ ర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించింది. లోక్ సభలో జరిగే చర్చలో హెూం మంత్రి అమిత్ షా, విదేశాంగమంత్రి ఎస్ జైశంకర్, బీజేపీ ఎంపీలు అనురాగ్ ఠాకూర్, నిషికాంత్ దూబే పాల్గొంటారని పార్టీ వర్గాలవారు తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ లోక్ సభలో చ ర్చ సందర్భంగా జోక్యం చేసుకునే అవకాశం ఉంది. అలాగే రాజ్యసభలోనూ చర్చ సందర్భం గా ప్రధాని మాట్లాడే అవకాశం ఉంది. మంగళవారం నాడు రాజ్యసభలో ఆపరేషన్ సిందూర్ పై జరిగే చర్చలోరక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్, విదేశాంగమంత్రి ఎస్ జైశంకర్ తోపాటు పలువురు ఎంపీలు పాల్గొంటారు. లోక్ సభలో ప్రతిపక్షనాయకుడు రాహుల్ గాంధీ, సమాజ్ వాదీ పార్టీ నాయకుడు అఖిలేశ్ యాదవ్ పాల్గొంటా రు. తెలుగు దేశం పార్టీ పార్టీ నుంచి లావు శ్రీ కృష్ణదేవరాయలు, జిఎం హరీష్ బాలయోగి ఆ పరేషన్ సిందూర్‌పై మాట్లాడే అవకాశం ఉంది. ఆపరేషన్ సిందూర్ పై జూలై 28న సోమవారం నాడు లోక్ సభలో 16 గంటలు, జూలై 29న మంగళవారంనాడు రాజ్యసభలో 16 గంటలు చర్చ జరుగుతుందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖమంత్రి కిరెన్ రిజిజు తెలిపారు. అఖిల పక్షం సమావేశంలో ప్రతిపక్షాలు ఆపరేషన్ సిందూర్, బీహార్ లో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ, ఇతరఅంశాలపై చర్చించాలని కోరాయని, అయితే అన్ని అంశాలనూ కలిసి చర్చించలేమని మంత్రి రిజిజు అన్నారు.

## తెలంగాణ, ఏపీలకు సుప్రీంకోర్టులో చుక్కెదురు

న్యూఢిల్లీ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లలో అసెంబ్లీ సీట్లు పెంచేందుకు నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ నిర్వహించేలా కేంద్రప్రభుత్వాన్ని ఆదేశించాలని దాఖలైన పిటిషన్ ను సుప్రీంకోర్టు శుక్రవారంనాడు తిరస్కరించింది. జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది. కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూకశ్మీర్ తో పోలిస్తే, రాష్ట్రాలలో డీలిమిటేషన్ కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉన్నాయనే వాదనను కూడా ధర్మాసనం తిరస్కరించింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26ను అమలు చేసేలా కేంద్రానికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ కె. పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు ఈ తీర్పు ప్రకటించింది. ఈ సందర్భంగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పాలన విషయంలో గల తేడాను కూడా ధర్మాసనం ప్రస్తావించింది.

జమ్మూ కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం జమ్మూ కశ్మీర్ ను కేంద్రపాలిత ప్రాంతంగా తిరిగి ఏర్పాటు చేయడం వల్ల రాజ్యాంగంలోని 7వ భాగంలోని 3వ అధ్యాయంలోని నిబంధనలు వర్తించబోవని జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలో మాత్రమే డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలను మినహాయించడం రాజ్యాంగ విరుద్ధమన్న వాదనను కూడా కోర్టు తిరస్కరించింది. రాజ్యాంగం ఆర్టికల్ 170(3) ప్రకారం డీలిమిటేషన్ కోసం వచ్చిన పిటిషన్ ను స్వీకరించడానికి వీలు లేదని కోర్టు పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం లోని సెక్షన్ 25 డీలిమిటేషన్ కు సంబంధించిన రాజ్యాంగం ఆర్టికల్ 170కి లోబడి ఉందని, దీని ప్రకారం 2026 లో చేపట్టనున్న జనాభా లెక్కల షెడ్యూల్ గణాంకాలను ప్రచురించిన తర్వాత మాత్రమే డీలిమిటేషన్ నిర్వహించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

అంతకు ముందు విచారణ సందర్భంగా పిటిషనర్ తరుపు న్యాయవాది తన వాదనలను వినిపిస్తూ, ఏపీ, తెలంగాణాలను మినహాయించి, కొత్తగా ఏర్పడిన జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలోనే అసెంబ్లీ, పార్లమెంటరీ నియోజకవర్గాల డీలిమిటేషన్ చేపట్టడం అసమంజసం, రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు.

## కూలిపోయిన స్కూల్ భవనం.. సంఘటన ఏడుగుకి చేరిన మృతుల సంఖ్య

రాజస్థాన్ లోని ఝూలావాడ్ జిల్లాలో పిప్లోడి గ్రామంలో పాఠశాల పైకప్పు ఒక్కసారిగా కూలిపోయింది. ఏడుగురు విద్యార్థులు చనిపోయారు. విద్యార్థులు 7.45 గం.లకు ప్రార్థన చేయడానికి సిద్ధవుతున్న సమయంలో 6,7 తరగతులపై ఉన్న పైకప్పు కూలిపోయింది. 28 మంది తీవ్రంగా గాయపడ్డారు. శిథిలాల కింద 35 మంది చిన్నారులు చిక్కుకుపోయారు. దీంతో ఉపాధ్యాయులు, స్థానికులు జాగ్రత్తపడి చిక్కుకుపోయిన విద్యార్థులను బయటకు తీశారు. వీరిలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయాయి. 9 మంది గాయపడ్డారు. గాయపడిన వారిని పోలీసులు ఐసియు లో ఉన్నారని చెప్పారు. శిథిలావస్థలో పాఠశాల భవనం ఉందని చాలాసార్లు అధికారులకు తెలిపినా పట్టించుకోలేదని స్థానికులు విమర్శించారు. విద్యార్థులు చనిపోవడంతో తల్లిదండ్రులు తీవ్ర మనోవేదనకు గురైయ్యారు. పాఠశాలల విషయంలో ఇకనైనా ఇలాంటివి జరగకుండా ఉండాలంటే ప్రభుత్వం జాగ్రత్త తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## దోషి నిర్ధారణ చేసేది కోర్టులే.. యూట్యూట్ వీడియోల ఆధారంగా కాదు



న్యూఢిల్లీ: ప్రముఖ మహిళా రాజకీయ నాయకురాలి పరువుకు నష్టం కలిగించే వీడియోను ప్రచారం చేసిన కేరళకు చెందిన జర్నలిస్టు నందకుమార్ టిపిని సుప్రీం కోర్టు ధర్మాసనం శుక్రవారం విచారించింది. నందకుమార్ తన యూట్యూబ్ ఛానెల్ " క్రైమ్ ఆన్‌లైన్" పై వీడియో ప్రసారం చేయడాన్ని తప్పు పట్టింది. "మీ యూట్యూట్ వీడియోల ఆధారంగా ప్రజలను దోషులుగా చేయాలనుకుంటున్నారా ? యూట్యూబ్ ఆధారంగా దోషి లేదా నిర్దోషి నిర్ధారణ కారు. ఆ పని కోర్టులు చేస్తాయి." అని జస్టిస్‌లు బివి నాగరత్న, కెవి విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. " యూట్యూబ్‌లో ఏదైనా మంచి విషయం చెప్పండి. ఎందుకు ఈ క్రైమ్‌ఆన్‌లైన్ పెట్టారు ? కేరళలో ఏదైనా మంచి జరుగుతుంటే దాని గురించి మాట్లాడండి " అని ధర్మాసనం సూచించింది. అగ్ర న్యాయస్థానం ఈలోగా జర్నలిస్టు నందకుమార్ ఈ కేసులో యాంటిసిపేటరీ బెయిల్‌ను కోరగా, కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరును పొడిగించింది. మహిళ నిరాడంబరతను అవమానించడం, బెదిరింపులు, ఎలక్రానిక్‌గా అశ్లీల కంటెంట్‌ను వ్యాప్తి చేయడమే కాకుండా, గౌరవానికి భంగం కలిగించే ఉద్దేశంతో ఉండడంపై భారతీయ న్యాయసంహిత నిబంధనల ప్రకారం నందకుమార్ అరెస్టు అయ్యారు. ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ సెక్షన్ 67 ప్రకారం కూడా కేసు నమోదైంది. నందకుమార్‌కు యాంటిసిపేటరీ బెయిల్ మంజూరు చేయడానికి కేరళ హైకోర్టు జూన్ 9 న నిరాకరించడమే కాక, పోలీసులకు లొంగిపోవాలని ఆదేశించింది. దీన్ని సవాలు చేస్తూ నందకుమార్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు.

## ఆహార నాణ్యతలపై 6వేలకు పైగా ఫిర్యాదులు



న్యూఢిల్లీ: కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రైల్వే వ్యవస్థలను ప్రయివేటు పరంపై ఉన్న దృష్టి.. ట్రైన్‌లో మౌలిక సదుపాయలపై లేదని స్పష్టమైంది. అందుకు నిదర్శం పార్లమెంట్ లో ఆ శాఖ మంత్రి వెల్లడించిన వివరాలతో కేంద్ర ప్రభుత్వం డొల్లతనం వెలుగులోకి వచ్చింది. ఆహారంలో బొద్దింక వచ్చిందనో, పాచిపోయిన ఫుడ్ పెట్టారనో కంప్లెయింట్స్ ఇస్తుంటారు. ఇలాంటి ఫిర్యాదులపై కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కీలక విషయాన్ని పంచుకున్నారు. 2024–25లో రైళ్లలో అందించే ఆహార నాణ్యతపై ప్రయాణికుల నుంచి 6 వేలకు పైగా ఫిర్యాదులు అందినట్లు వెల్లడించారు. ఈ మేరకు రాజన్యసభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. సీపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్.. రైళ్లలో ఆహార నాణ్యత, కంపెనీలకు కాంట్రాక్టుల కేటాయింపులో పారదర్శకత వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన వివరాలు తెలియజేయాలని కోరారు. ఆయన అభ్యర్థనపై స్పందించిన రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్.. 2024–25లో రైళ్లలో ఆహార నాణ్యతపై 6,645 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. అందులో 1,341 కేసుల్లో ఆహార సరఫరాదారులకు జరిమానా విధించినట్లు చెప్పారు. మరో 2,995 కేసుల్లో కాంట్రాక్టులకు హెచ్చరికలు చేశామని, 1,547 కేసుల్లో తగిన సలహాలు ఇచ్చినట్లు చెప్పారు. మిగతా 762 కేసుల్లో తగిన చర్యలు తీసుకున్నట్లు రాజ్యసభలో కేంద్ర మంత్రి లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు.

## జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్.. ముగ్గురు మృతి

మావోయిష్టుల శాంతి ప్రతిపాదనలపై బీజేపీ ప్రభుత్వం స్పందించకుండా ఆపరేషన్ కగార్ పేరుతో అడవుల్లో తుపాకుల మోతతో హల్ చల్ చేస్తుంది. తాజాగా జార్ఖండ్‌లోని గుమ్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి.

ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందారు. శనివారం ఉదయం గుల్మా జిల్లాలోని ఘాగ్రా అడవుల్లో భద్రతా బలగాలు గాలింపు చేపట్టాయి. ఈ క్రమంలో ఇరు పక్షాలకు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. దీంతో భద్రతా దళాల కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు చనిపోయారు. వారిని సీపీఐ (మావోయిస్టు)కు చీలిక వర్గం జేజేఎంపీకి చెందిన వారిగా గుర్తించారు. ఆ ప్రాంతంలో ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్నదని ఐజీ మిచెల్ ఎస్ రాజు వెల్లడించారు. ఈ నెల 16న కూడా జార?ండ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు. బొకారో జిల్లాలోని గోనియా ప్రాంతంలో ఉన్న బిర్హోర్డెరా అడవుల్లో మావోయిస్టులు సమావేశమయ్యారన్న సమాచారంతో సీఆర్‌పీఎఫ్ బలగాలు కూబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా బలగాలను చూసిన మావోయిస్టులు వారిపై కాల్పులు జరిపారు. దీంతో జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులతోపాటు ఓ సీఆర్‌పీఎఫ్ జవాన్ చనిపోయారు.

# చక్కని ఆరోగ్యం

## ఉపవాసంతో ఇన్ని లాభాలా..?



భారతీయ సంప్రదాయంలో ఉపవాసం అనేది ఒక ముఖ్యమైన ఆచారం, దీనికి శాస్త్రీయ ఆధారాలు కూడా ఉన్నాయి. ఈ సమయంలో ఆహారం తీసుకోకుండా దేవుని స్మరించుకొంటూ ఉంటారు. ఇది అన్ని మతాలవారు ఆచరిస్తూ ఉంటారు. ముఖ్యంగా హిందువులు ఎక్కువగా పాటిస్తారు. ఉపవాసం ఒక మతపరమైన ప్రతిజ్ఞ, దీనిలో ఆహారం తీసుకోవడం మానేస్తారు. ఇది సాధారణంగా పండుగలు లేదా ప్రత్యేక సందర్భాలలో పాటిస్తారు. ఇది ప్రతి నెలలో రెండుసార్లు వచ్చే ఏకాదశి నాడు ఉపవాసం చేస్తారు కొందమంది. శివ భక్తులు సోమవారాల్లో ఉపవాసం ఉంటారు. విష్ణు భక్తులు గురువారాల్లో ఉపవాసం ఉంటారు. శ్రావణ మాసంలో చాలామంది ఉపవాసం ఉంటారు. ఉపవాసం అనేది శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. కొన్ని సందర్భాలలో, ఇది వ్యాధి నివారణకు కూడా ఉపయోగపడుతుంది. ఉపవాసం సమయంలో, జీర్ణవ్యవస్థకు విశ్రాంతి లభిస్తుంది, ఇది శరీరంలోని ఇతర భాగాలపై దృష్టి పెట్టడానికి అనుమతిస్తుంది. ఉపవాసం శరీరంలో శక్తిని ఆదా చేస్తుంది, ఇది రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. ఉపవాసం జీవక్రియ రేటును పెంచుతుంది, ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది మరియు మధుమేహం వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఉపవాసం మెదడు పనితీరును మెరుగుపరుస్తుందని, జ్ఞాపకశక్తిని పెంచుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఉపవాసం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని, రక్తపోటు మరియు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇది శరీరంలోని మలినాలను తొలగించడానికి, కణాల పునరుత్పత్తికి సహాయపడుతుంది. ఒక నిర్దిష్ట సమయం వరకు మాత్రమే ఆహారం తీసుకోవడం, మిగిలిన సమయంలో ఉపవాసం ఉండటం ఒక రకమైన ఉపవాసం. దిన్ని అడపాదడపా ఉపవాసం అంటారు. అదే అదే సంప్రదాయ ఉపవాసం అంటే మతపరమైన ఆచారాల ప్రకారం ఉపవాసం ఉండటం. ఉదాహరణకు, ఏకాదశి, నవరాత్రి మరియు ప్రదోష వ్రతం వంటివి. చాలామంది పాటించే ఉపవాసం ఇదే. ఉపవాసం పాటించేటప్పుడు గుర్తుంచుకోవలసిన విషయాలు విషయానికి వస్తే.. మీరు ఏదైనా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లయితే, ఉపవాసం ప్రారంభించే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. ఉపవాసం సమయంలో తగినంత నీరు త్రాగడం చాలా ముఖ్యం. మీరు ఉపవాసం నుండి విరమించేటప్పుడు, తేలికపాటి ఆహారంతో ప్రారంభించి, క్రమంగా సాధారణ ఆహారానికి మారడం మంచిది.

## నీటిని మరిగిస్తే బ్యాక్టీరియా చనిపోతుందా..?

నీరు మన ఆరోగ్యంలో ఒక ముఖ్యమైన భాగం.. కానీ అందులో ఉండే సూక్ష్మక్రిములు కొన్నిసార్లు తీవ్రమైన వ్యాధులకు కారణమవుతాయి. అటువంటి పరిస్థితిలో, ప్రజలు తరచుగా మరిగే నీళ్ళు సురక్షితమైన మార్గం అని నమ్ముతారు. నీరు మన జీవితానికి చాలా అవసరం.. కానీ కొన్నిసార్లు అందులో హానికరమైన బ్యాక్టీరియా, వైరస్‌లు, పరాన్నజీవులు ఉండవచ్చు. ఈ సూక్ష్మక్రిములు మురికి నీరు, పైపులైన్ లీకేజీ లేదా అపరిశుభ్రమైన నిల్వ కారణంగా వృద్ధి చెందుతాయి. బ్యాక్టీరియా కలిగిన నీటిని తాగడం వల్ల విరేచనాలు, టైఫాయిడ్, కలరా, ఫుడ్ పాయిజనింగ్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అలాంటి నీటిని ఎక్కువసేపు తాగడం వల్ల శరీర రోగనిరోధక శక్తి బలహీనపడి తీవ్రమైన ఇన్ఫెక్షన్లు వస్తాయి. దీని ప్రభావం పిల్లలు, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్నవారిలో మరింత ప్రమాదకరంగా ఉంటుంది. శుభ్రమైన నీరు తాగడం వల్ల మన మొత్తం ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. స్వచ్ఛమైన నీరు శరీరం నుండి విషాన్ని బయటకు పంపి జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది చర్మాన్ని హైడ్రేటెడ్ గా, ప్రకాశవంతంగా ఉంచుతుంది.. ఇంకా శరీర ఉష్ణోగ్రతను నియంత్రిస్తుంది. శుభ్రమైన నీరు తాగడం వల్ల మూత్రపిండాలు సరిగ్గా పనిచేయడానికి సహాయపడుతుంది. మూత్ర సంక్రమణ వంటి సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. దీనితో పాటు, ఇది శక్తి



స్థాయిలను నిర్వహిస్తుంది.. ఇది రోజువారీ పనిలో సహాయపడుతుంది. శరీరానికి బ్యాక్టీరియా లేని నీరు అందినప్పుడు.. రోగనిరోధక శక్తి బలంగా మారుతుంది.. వ్యాధులను నివారిస్తుంది. కాబట్టి, ఎల్లప్పుడూ శుభ్రమైన,

సురక్షితమైన నీటిని తాగడం అలవాటు చేసుకోవాలి. నీటిని 1-3 నిమిషాలు మరిగించినప్పుడు, చాలా క్రిములు, వైరస్‌లు చనిపోతాయి.. తద్వారా నీరు త్రాగడానికి అనుకూలంగా ఉంటుంది. అయితే, మరిగించడం వల్ల అన్ని బ్యాక్టీరియాలు చనిపోతాయని చెప్పడం పూర్తిగా సరైనది కాదు. కొన్ని బ్యాక్టీరియా బీజాంశాలు.. రసాయన కలుషితాలు మరిగించడం ద్వారా తొలగించబడవు. మరిగించిన నీటిని శుభ్రమైన పాత్రలో సరిగ్గా నిల్వ చేయడం కూడా ముఖ్యం.. ఎందుకంటే అది మళ్ళీ కలుషితమైతే, దాని ప్రయోజనాలు పోతాయి. అందువల్ల, వేడినీటితో పాటు, నీటి సరఫరా, నిల్వ పరిశుభ్రతపై కూడా శ్రద్ధ వహించాలి.

## రేగు పండ్లు ప్రయోజనం తెలిస్తే వదలరు!

రేగు పండ్లు మీ ఎముకలకు చాలా మంచి పండ్లు. రేగు పండ్లలో విటమిన్ కె, పొటాషియం, బోరాన్, మెగ్నీషియం ఉంటాయి. ఇవి ఎముక సాంద్రతను కాపాడుకోవడానికి సహాయపడతాయి. రేగు పండ్లు చాలా ప్రయోజనకరమైన పండ్లలో ఒకటి. అయినప్పటికీ అవి కొంచెం ఖరీదైనవి. నిజం ఏమిటంటే చాలా మంది ఈ ఎర్రటి, జ్యుసి పండ్లను దాని అధిక ధర కారణంగా కొనరు. అయితే, రేగు పండ్లు యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్‌తో సహా అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మీరు రోజుకు ఒక రేగు పండు తింటే ఎన్నో ఉపయోగాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. దీని ఆరోగ్య ప్రయోజనాలు ఏంటో తెలుసుకుందాం.

జీర్ణక్రియ: రేగు పండ్లు జీర్ణక్రియకు ఉత్తమమైన పండ్లలో ఒకటి. ఎందుకంటే వాటిలో చాలా ఫైబర్ ఉంటుంది. ఇది ముఖ్యంగా మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. ఒక రేగు పండ్లలో దాదాపు



1 గ్రాము ఫైబర్ ఉంటుంది. ఇందులో ఎక్కువ భాగం కరిగేది. ఇది మలబద్ధకాన్ని నివారించడానికి సహాయపడుతుంది. వర్షాకాలంలో సంభవించే ఉబ్బరం, కడుపు అసౌకర్యానికి రేగు పండ్లు తినడం చాలా మంచిది. చక్కెర: వాటి తీపి రుచి ఉన్నప్పటికీ, రేగు పండ్లు తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటాయి, అంటే అవి రక్తంలో చక్కెరలో అకస్మాత్తుగా పెరుగుదలకు కారణం కావు. రేగు పండ్లు మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా మంచివని వైద్యులు సూచిస్తున్నారు. ఎందుకంటే వాటిలో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, సహజ చక్కెరలు పుష్కలంగా ఉంటాయి. ప్రతిరోజూ ఒక రేగు పండు తినడం, ముఖ్యంగా భోజనంతో పాటు, రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో సహాయపడుతుంది. చర్మానికి: ఆరోగ్యకరమైన, మెరిసే చర్మం కోసం, రేగు పండ్లు తినడం చాలా మంచిది. విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు వీటిలో అధికంగా ఉండటం దీనికి కారణం. అలాగే, విటమిన్ సి కొల్లాజెన్ ఉత్పత్తికి మద్దతు ఇస్తుంది. ఇది మీకు ఆరోగ్యకరమైన చర్మాన్ని ఇస్తుంది. ఎముకలకు: రేగు పండ్లు మీ ఎముకలకు చాలా మంచి పండ్లు. రేగు పండ్లలో విటమిన్ కె, పొటాషియం, బోరాన్, మెగ్నీషియం ఉంటాయి. ఇవి ఎముక సాంద్రతను కాపాడుకోవడానికి సహాయపడతాయి. రేగు పండ్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మీ ఎముకలు బలపడతాయి. ప్రతిరోజూ కాల్షియం అధికంగా ఉండే ఆహారాలు తిని, శరీరంలో కాల్షియం స్థాయిలను నిర్వహించడానికి ఇబ్బంది పడే వారికి ఇది చాలా మంచిది.

## లిక్విడ్ డైట్ ఫాలో అవుతున్నారా..?

ఈ మధ్య కాలంలో చాలా మంది రకరకాల డైట్‌లు చేస్తున్నారు. అయితే వైద్యుల సూచనల మేరకే డైట్ ఫాలో అవ్వాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడానికి సమతుల్య ఆహారం, తగినంత నిద్ర, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం చాలా ముఖ్యం. ఈ రోజుల్లో ఫిట్‌నెస్ పేరుతో సోషల్ మీడియాలో అనేక రకాల డైట్ ట్రెండ్‌లు వైరల్ అవుతున్నాయి. వాటిలో ఒకటి "లిక్విడ్ డైట్''. ఇటీవల తమిళనాడులోని కన్యాకుమారిలో 17 ఏళ్ల యువకుడు ఈ డైట్‌ను పాలో అయి మరణించాడు. వైద్య సలహా లేకుండా ట్రెండింగ్ డైట్‌ను అనుసరించడం ఎంత ప్రమాదకరమూ అనేదానికి ఈ సంఘటన నిదర్శనంగా నిలుస్తుంది. లిక్విడ్ డైట్ యొక్క ఉద్దేశ్యం జ్యూస్‌లు, స్మూతీలు, సూప్‌లు, షేక్‌లు లేదా మెడికల్ సప్లిమెంట్‌లు వంటివి మాత్రమే తీసుకోవడం. సాధారణంగా ఈ డైట్‌ను శస్త్రచికిత్సకు ముందు లేదా కొన్ని ఆరోగ్య పరిస్థితులలో వైద్యుడి పర్యవేక్షణలో ఫాలో అవుతారు. కానీ సోషల్ మీడియాలో ఇది బరువు తగ్గడానికి బెస్ట్ పద్ధతిగా ప్రచారం



జరుగుతోంది. దీంతో చాలా మంది దీనిని ఫాలో అవుతున్నారు. ఈ రకమైన డైట్ అందరు పాటించడానికి కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. సోషల్ మీడియాలో వచ్చిన సమాచారం ఆధారంగా డైట్ తీసుకోవడం మంచిది కాదని సూచిస్తున్నారు. ముందుగా ఎవరికి వారు తమ శరీరం గురించి తెలుసుకోవాలి. శరీరానికి ఏది మంచిదో డాక్టర్ ద్వారా తెలుసుకుని దాన్ని మాత్రమే ఫాలో అవ్వాలని చెబుతున్నారు. లిక్విడ్ డైట్‌లో తగినంత మొత్తంలో ఫైబర్, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వు, అవసరమైన విటమిన్లు, మినరల్స్ ఉండవని డాక్టర్లు అంటున్నారు. దీని కారణంగా శరీరానికి పూర్తి పోషకాహారం లభించదు. ప్రోటీన్ లేకపోవడం వల్ల కండరాలు బలహీనపడటం ప్రారంభమవుతుంది. లిక్విడ్ డైట్ రోగనిరోధక శక్తిని కూడా ప్రభావితం చేస్తుందని వైద్యులు చెబుతున్నారు. శరీరానికి అవసరమైన పోషకాలు లభించనప్పుడు, రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. ఇది మళ్లీ మళ్లీ అనారోగ్యానికి గురయ్యే ప్రమాదాన్ని పెంచుతుంది. శరీరంలో ఎలక్ట్రోలైట్ల సమతుల్యత అవసరం. ద్రవ ఆహారం ఈ సమతుల్యతను దెబ్బతీస్తుంది. ఇది హృదయ స్పందన రేటు, రక్తపోటు, నరాల పనితీరును ప్రభావితం చేస్తుంది. దీనితో పాటు, ఈ సమస్యలు కూడా సంభవించవచ్చు

## యాలకులు బొడ్డు కొవ్వును కరిగించేస్తుంది.!

యాలకులు గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. యాలకులు రక్తపోటును నియంత్రిస్తాయి. రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. ఇది గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. డయాబెటిక్ రోగులు తమ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించుకోవడం చాలా ముఖ్యం. డయాబెటిక్ రోగులు రోజూ రెండు నుండి మూడు యాలకులను నమిలితే, వారు తమ రక్తంలో చక్కెర స్థాయిలను సులభంగా నియంత్రించుకోవచ్చు. వంటగదిలో సుగంధ ద్రవ్యాలు ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన బహుమతి. ఉత్తమ ఔషధ గుణాలు కలిగిన సుగంధ ద్రవ్యాలలో యాలకులు ఒకటి. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ బి6, నియాసిన్ ఉంటాయి. యాంటీఆక్సిడెంట్ గుణాలు సమృద్ధిగా ఉన్న యాలకులు శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. ఇందులో ఉండే ముఖ్యమైన నూనెలు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. శ్వాసకోశ వ్యవస్థకు ప్రయోజనకరంగా ఉంటాయి. యాలకులను ప్రతిరోజూ ఖాళీ కడుపుతో నమిలి తింటే, అది అద్భుతమైన మౌత్ ఫ్రెషనర్‌గా పనిచేస్తుంది. యాలకులలో ఉన్న యాంటీ బాక్టీరియల్ లక్షణాలు నోటిలోని బ్యాక్టీరియాను తొలగిస్తాయి. యాలకులు గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. యాలకులు రక్తపోటును నియంత్రిస్తాయి. రక్త



ప్రసరణను మెరుగుపరుస్తాయి. ఇది గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. డయాబెటిక్ రోగులు తమ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించుకోవడం చాలా ముఖ్యం. డయాబెటిక్ రోగులు రోజూ రెండు నుండి మూడు యాలకులను నమిలితే, వారు తమ రక్తంలో చక్కెర స్థాయిలను సులభంగా నియంత్రించుకోవచ్చు. యాలకులు తీసుకోవడం వల్ల జీవక్రియ పెరుగుతుంది. ఇది శరీర కొవ్వును నియంత్రిస్తుంది. ఇది ఆకలిని నియంత్రిస్తుంది. బరువు తగ్గడంలో సహాయపడుతుంది. దీని వినియోగం అతిగా తినడాన్ని నియంత్రిస్తుంది.

## డయాబెటిస్ ఉన్నవారు స్వీట్ కార్న్ తినొచ్చా?



స్వీట్ కార్న్, పేరుకు తగ్గట్టే తియ్యగా, రుచిగా ఉంటుంది,కేవలం రుచికరమైన చిరుతిండిగానే కాదు, స్వీట్ కార్న్ మన ఆరోగ్యానికి ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తుంది. పోషకాల గని అయిన ఈ అద్భుతమైన గింజలు జీర్ణక్రియ నుండి క్యాన్సర్ నివారణ వరకు అనేక రకాలుగా మన శరీరానికి మేలు చేస్తాయి. దాని అద్భుతమైన ఆరోగ్య రహస్యాలు తెలుసుకుంటే మీరు ఆశ్చర్యపోతారు. స్వీట్ కార్న్, పేరుకు తగ్గట్టే తియ్యగా, రుచిగా ఉంటుంది. అయితే ఇది కేవలం నాలుకకు రుచిని అందించే ఆహారం మాత్రమే కాదు, మన శరీరానికి ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలను చేకూర్చే ఒక పోషకాల గని. ఇందులో మెగ్నీషియం, ఐరన్, కాపర్, జింక్ వంటి కీలక పోషకాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి శరీరంలోని అనేక జీవక్రియలు సజావుగా సాగేందుకు దోహదపడతాయి. స్వీట్ కార్న్ లో ఫైబర్ శాతం చాలా ఎక్కువ. ఇది జీర్ణక్రియను మెరుగుపరచి, మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. క్రమంగా, ఇది మీ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇందులోని శక్తివంతమైన పోషకాలు మీ రోగనిరోధక శక్తిని బలోపేతం చేసి, అనేక రకాల వ్యాధుల బారి నుండి శరీరాన్ని రక్షిస్తాయి. ఎముకల బలానికి, కిడ్నీల ఆరోగ్యానికి, మరియు గుండె సక్రమంగా పనిచేయడానికి స్వీట్ కార్న్ ఎంతగానో సహాయపడుతుంది. ముఖ్యంగా, బరువు పెరగాలని కోరుకునే వారికి స్వీట్ కార్న్ ఒక అద్భుతమైన ఎంపిక. ఒక కప్పు స్వీట్ కార్న్‌లో సుమారు 342 క్యాలరీలు ఉంటాయి. ఇది ఆరోగ్యకరమైన రీతిలో బరువు పెరగడానికి తోడ్పడుతుంది. స్వీట్ కార్న్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు కొన్ని రకాల క్యాన్సర్‌లను నిరోధించడంలో, ముఖ్యంగా కోలన్ క్యాన్సర్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది క్యాన్సర్ నివారణకు ఒక సహజమైన మార్గంగా చెప్పవచ్చు. డయాబెటిస్ ఉన్నవారు కూడా స్వీట్ కార్న్‌ను మితంగా తీసుకోవడం ద్వారా ప్రయోజనం పొందవచ్చు. ఇందులో ఉండే ఫైటోకెమికల్స్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. కాబట్టి, మీ రోజువారీ ఆహారంలో స్వీట్ కార్న్‌ను చేర్చుకోవడం ద్వారా మీరు మెరుగైన ఆరోగ్యాన్ని, వ్యాధుల నుండి రక్షణను పొందవచ్చు. ఇది కేవలం ఒక రుచికరమైన చిరుతిండి మాత్రమే కాదు, మీ ఆరోగ్యానికి ఓ పటిష్టమైన వరం.

## అంజీర్‌తో నమ్మలేని ఆరోగ్య ప్రయోజనాలు..!

హైబీపీని కంట్రోల్ చేయడానికి అంజీర్‌ను తీసుకోవడం మంచిది. ఇందులో విటమిన్ సి, విటమిన్ ఈ, విటమిన్ ఏ సమృద్ధిగా ఉంటుంది. చర్మ సమస్యలను నయం చేసి చర్మ ఆరోగ్యానికి తోడ్పడుతుంది. అంజీర్‌ను తీసుకోవడం వల్ల అనేక సమస్యలు తగ్గుతాయి. ఆరోగ్యంగా ఉండొచ్చు. అలాగే యాక్టివ్‌గా కూడా రోజంతా ఉండడానికి సహాయం చేస్తుంది. అంజీర్ పండులో డైటరీ ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. తద్వారా దీర్ఘకాలిక మలబద్ధక సమస్యకు కూడా ఇది ఎఫెక్టివ్ రెమిడీ. వెయిట్ లాస్ జర్నీలో ఉన్నవారు నానబెట్టిన అంజీర్ తినండి.

ఇది బరువు తగ్గడానికి ఉపయోగపడుతుంది ఎందుకంటే ఇందులో క్యాలరీలు తక్కువ. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, పొటాషియం వంటి పోషకాలు రక్తపోటును



నియంత్రిస్తుంది. తద్వారా మీ గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. అంజీర్‌లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఇది షుగర్ వ్యాధిగ్రస్థుకు మంచిది. ఇందులో కాల్షియం, మెగ్నీషియం ఉంటుంది ఎముకలకు బలం. నానబెట్టిన అంజీర్‌ను చిన్నారులకు పెట్టడం వల్ల పిల్లలకి చాలా ప్రయోజనాలు కలుగుతాయి. గర్భిణీలు కూడా వీటిని తీసుకోవడం వల్ల ఐరన్ లోపం నుంచి బయట పడతారని నిపుణులు చెబుతున్నారు. అంజీర్ లో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. మెగ్నీషియం, ఐరన్ వంటివి ఇందులో పుష్కలంగా ఉంటాయి. ఇవి కండరాలను బలంగా మార్చుతాయి. అంజీర్ తీసుకోవడం వల్ల ఫైబర్ బాగా ఎక్కువగా ఉంటుంది. పేగులకి మంచిది. జీర్ణ సమస్యలను తొలగిస్తుంది. ఎముకలు ఆరోగ్యంగా, బలంగా ఉండడానికి అంజీర్‌ను తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఇందులో కాల్షియం సమృద్ధిగా ఉంటుంది.

ఇది ఎముకలను బలంగా మార్చుతుంది. బ్లడ్ షుగర్ లెవెల్స్‌ను కంట్రోల్‌లో ఉంచడానికి ఇది బాగా ఉపయోగపడుతుంది. షుగర్ ఉన్న వాళ్లు అంజీర్ తీసుకోవడం మంచిది. పొటాషియం ఇందులో ఎక్కువ మోతాదులో ఉంటుంది. హైబీపీని కంట్రోల్ చేయడానికి అంజీర్‌ను తీసుకోవడం మంచిది. ఇందులో విటమిన్ సి, విటమిన్ ఈ, విటమిన్ ఏ సమృద్ధిగా ఉంటుంది. చర్మ సమస్యలను నయం చేసి చర్మ ఆరోగ్యానికి తోడ్పడుతుంది. అంజీర్‌ను తీసుకోవడం వల్ల అనేక సమస్యలు తగ్గుతాయి. ఆరోగ్యంగా ఉండొచ్చు. అలాగే యాక్టివ్‌గా కూడా రోజంతా ఉండడానికి సహాయం చేస్తుంది.




# సినిమా



## పరువాల అందాలతో ఆకట్టుకుంటున్న సోనాల్ చౌహాన్



## 'మేఘాలు చెప్పిన ప్రేమ కథ' ట్రైలర్ రిలీజ్

మత్తు వదలరా ఫేం.. టాలీవుడ్ యువ నటుడు నరేష్ అగస్త్య ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మేఘాలు చెప్పిన ప్రేమ కథ' ఈ సినిమాకు విపిన్ దర్శకత్వం వహిస్తుండగా.. ఆగష్టు 22న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే సినిమా లవ్ కమ్ మ్యూజికల్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతుంది. తన అమ్మమ్మ కన్న కలలను మనవడు నేరవేర్చడానికి ఏం చేశాడు అనేది ఈ సినిమా స్టోరీ. ఉమా దేవి కోటా నిర్మించిన ఈ చిత్రానికి మోహనా కృష్ణ అద్భుతమైన విజువల్స్ అందించగా, జస్టిన్ ప్రభాకరన్ సంగీతం సమకూర్చారు. రబియా ఖాటూన్ కథానాయికగా నటిస్తుండగా.. రాధికా శరత్ కుమార్, విరాజిత, తులసి, సుమన్, తనికెళ్ల భరణి, ఆమని వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.



## బిడ్డ కోసం అప్పుడే మొదలుపెట్టేశారు

మెగాహీరో వరుణ్ తేజ్ త్వరలో తండ్రి కాబోతున్నాడు. ఈ ఏడాది మే నెలలో తన భార్య లావణ్య త్రిపాఠి ప్రెగ్నెన్సీతో ఉన్న విషయాన్ని బయటపెట్టాడు. అప్పటినుంచి ఓవైపు సినిమా చేస్తూనే మరోవైపు భార్యతో ఎప్పటికప్పుడు టూర్స్ వేస్తూనే ఉన్నాడు. ఇకపోతే పుట్టబోయే బిడ్డ కోసం ఇప్పటినుంచే షాపింగ్ కూడా మొదలుపెట్టేశారు. ఈ విషయాన్ని స్వయంగా లావణ్య త్రిపాఠినే బయటపెట్టింది. నాగబాబు కొడుకు వరుణ్ తేజ్. 'ముకుంద' సినిమాతో హీరోగా పరిచయమయ్యాడు. ఫిదా, కంచె లాంటి చిత్రాలతో ఆకట్టుకున్నాడు. ఎఫ్ 2, ఎఫ్ 3 మూవీస్‌తో హిట్స్ కొట్టాడు. కానీ తర్వాత నుంచి సినిమాలైతే చేస్తున్నాడు గానీ సక్సెస్ కాలేకపోతున్నాడు. గతేడాది 'మట్కా'తో వచ్చాడు కానీ ఫలితం లేకుండా పోయింది. ప్రస్తుతం ఓ హారర్ కామెడీ చిత్రం చేస్తున్నాడు. అసలు విషయానికొస్తే తనతో కలిసి సినిమాలు చేసిన హీరోయిన్ లావణ్య త్రిపాఠిని ఆరేడేళ్ల పాటు ప్రేమించిన వరుణ్ తేజ్.. 2023 నవంబరులో పెళ్లి చేసుకున్నాడు. ఈ మే నెలలో తాము తల్లిదండ్రులు కాబోతున్న విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. ఇప్పుడు రాబోయే బేబీ కోసం షాపింగ్ చేయడం లాంటివి చూస్తుంటే మరో నెలరోజుల్లో గుడ్ న్యూస్ చెబుతారేమో అనిపిస్తుంది.




## విజయ్ దేవరకొండ, సందీప్ వంగా, గౌతమ్.. 'కింగ్‌డమ్ బాయ్స్ పాడ్‌కాస్ట్' వచ్చేసింది

టాలీవుడ్ స్టార్ కథానాయకుడు విజయ్ దేవరకొండ మరో వారం రోజుల్లో(జూలై 31) కింగ్‌డమ్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించగా.. సితార ఎంటర్‌టైనమెంట్స్‌పై నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ చిత్రంలో భాగ్యశ్రీ భోర్సే కథానాయికగా నటిస్తుంది.. సత్యదేవ్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. జూలై 31న ఈ సినిమా రాబోతుండడంతో ప్రమోషన్స్ మొదలుపెట్టింది చిత్రయూనిట్. ఇందులో భాగంగా చిత్రబృందం ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 'కింగ్‌డమ్ బాయ్స్ పాడ్‌కాస్ట్' పేరుతో ఒక ప్రత్యేక ఇంటర్వ్యూను విడుదల చేసింది. ఈ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో దర్శకుడు గౌతమ్ తిన్ననూరితో పాటు దర్శకుడు సందీప్ రెడ్డి వంగా, విజయ్ దేవరకొండ ఉన్నారు. ఈ పాడ్ కాస్ట్‌లో కింగ్‌డమ్ సినిమా విషయాలతో పాటు సందీప్ అప్‌కమింగ్ ప్రాజెక్ట్ స్పిరిట్, విజయ్ అప్‌కమింగ్ చిత్రాలపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తుంది.



## 'కింగ్‌డమ్' డబ్బింగ్ పూర్తి చేసిన భాగ్యశ్రీ భోర్సే

రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ కథానాయకుడిగా, గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రాబోతున్న పాన్ ఇండియా చిత్రం 'కింగ్‌డమ్స జూలై 31న రాబోతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్న విషయం తెలిసిందే. ఇందులో విజయ్ దేవరకొండ స్పై ఏజెంట్‌గా కనిపించబోతున్నాడు. భాగ్యశ్రీ భోర్సే కథానాయికగా నటిస్తుంది. సితార ఎంటర్‌టైనమెంట్స్‌పై నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. అయితే ఈ సినిమాలో తన పాత్రకు సంబంధించి నటి భాగ్యశ్రీ భోర్సే డబ్బింగ్ పూర్తి చేసుకుంది. ఆమె డబ్బింగ్ స్టూడియోలో ఉన్న ఒక చిత్రాన్ని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ఈ విషయాన్ని అభిమానులతో పంచుకున్నారు.

# బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ప్రమోషన్ లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

వెంట మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, నారాయణ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు కూడా సింగపూర్ లో పర్యటించనున్నారు. 27వ తేదీ ఉదయం 6 గంటలకు సింగపూర్ ఎయిర్ పోర్టుకు చేరుకోనున్న సిఎం చంద్రబాబు బృందం...పర్యటనలో తొలి రోజు మధ్యాహ్నం 2:00 గంటలకు ఓవిస్ ఆడిటోరియంలో జరిగే తెలుగు డయాస్పోరా ఫ్రం సౌత్ ఈస్ట్ ఏషియా కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ సమావేశానికి సింగపూర్‌తో పాటు మలేషియా, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, థాయ్‌లాండ్ తదితర దేశాల నుంచి తెలుగు పారిశ్రామిక వేత్తలు, వివిధ కంపెనీల ప్రతినిధులు, పెట్టుబడుదారులు, ఉద్యోగులు హాజరవుతారు. ఏపీ ఎన్ఆర్టీ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'తెలుగు డయాస్పోరా'కు దాదాపు 1,500 మంది ప్రతినిధులు హాజరు కానున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నిరుద్యోగ యువతకు భారత్ తో పాటు వివిధ దేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడంపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రులను ఏపీ అభివృద్ధిలో భాగస్వామ్యం వహించేలా చేయటం , ఏపీ నుంచి ఎగుమతులు పెంచడానికి ఎన్నారైల ద్వారా అవసరమైన ప్రణాళికలు అమలు, నైపుణ్యాభివృద్ధి కల్పన ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన వంటి అంశాలపై తెలుగు డయాస్పోరా సమావేశం దృష్టి సారించనుంది. అలాగే తెలుగు డయాస్పోరా వేదిక నుంచి జీరో పావర్టీ మిషన్ లో భాగమైన పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని తెలుగు పారిశ్రామిక వేత్తలు, ఎన్ఆర్ఐలను సీఎం చంద్రబాబు కోరనున్నారు.

సింగపూర్ కు చేరుకున్న అనంతరం తొలి గంట నుంచే ముఖ్యమంత్రి వివిధ పారిశ్రామిక వేత్తలు, సింగపూర్ లో భారత హై కమిషనర్ లతో వరుసగా భేటీ కానున్నారు. విమానాశ్రయం నుంచి బస చేసే హోటల్ కు చేరుకున్న అనంతరం ముఖ్యమంత్రి సింగపూర్ లోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులేతో భేటీ కానున్నారు. అనంతరం 11:30 గంటలకు సింగపూర్ లోని ప్రముఖ సంస్థ సుర్బనా జురాంగ్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు ఎవర్‌సెండాయ్ ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ తన్ శ్రీ డాటో ఏ.కె. నాథన్ తో పెట్టుబడుల అంశంపై చర్చించనున్నారు. సాయంత్రం భారత హైకమీషనర్ నివాసంలో విందు సమావేశానికి ముఖ్యమంత్రి పాల్గొనున్నారు.

పర్యటనలో రెండో రోజు జూలై 28 తేదీన సింగపూర్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ మంత్రితో సీఎం చంద్రబాబు భేటీ కానున్నారు. నగరాలు, పట్టణ ప్రాంతాల్లో సుస్థిరాభివృద్ధి ప్రణాళికలపై అధ్యయనం కోసం సింగూర్ లోని బిడదారి ఎస్టేట్ ను ముఖ్యమంత్రి బృందం సందర్శించనుంది. సస్టైనలబుల్ అర్బన్ డెవలప్మెంట్ పై నిర్వహించే రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సు లోనూ సీఎం బృందం పాల్గొనుంది. యువతకు క్రీడలపై ఆసక్తి కలిగించేలా సింగపూర్ నిర్మించిన స్పోర్ట్స్ స్కూల్ ను కూడా ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు సందర్శించనున్నారు. పోర్ట్ ఆధారిత పారిశ్రామికీకరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పోర్టు ఆధారిత ఎకో సిస్టం తదితర అంశాలను కూడా పరిశీలించేందుకు సీఎం చంద్రబాబు బృందం టువాస్ పోర్టులో పర్యటించనుంది. పెట్టుబడిదారులతో నెట్‌వర్కింగ్ కోసం ఆంధ్రప్రదేశ్ - సింగపూర్ బిజినెస్ ఫోరం నిర్వహించే రోడ్‌షో కార్యక్రమంలోనూ మ్యుమంత్రి పాల్గొంటారు.

ముఖ్యమంత్రి బృందం జూలై 29 తేదీన ఏఐ సింగపూర్, ఎస్ఐఏ ఇంజనీరింగ్, కేప్పెల్ , జీఐసీ లాంటి ప్రముఖ సంస్థలతో వరుసగా భేటీ కానుంది. ఐటీ, ఫిన్ టెక్ బిజినెస్ రౌండ టేబుల్ లో 10కి పైగా అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశమై చర్చలు జరుపనున్నారు. అనంతరం సింగపూర్ దేశ అధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నంతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ కానున్నారు. అలాగే సింగపూర్ మాజీ ప్రధాన మంత్రి లీ హ్సియన్ లూంగ్‌తో సమావేశం అవుతారు. సింగపూర్ లోని జురాంగ్ పెట్రోకెమికల్ ఐలాండ్ సందర్శించి పారిశ్రామిక అభివృద్ధి మోడల్‌పై అధ్యయనం చేస్తారు. అలాగే సింగపూర్ లోని ప్రముఖ కంపెనీల సీఈఓల రౌండ్ టేబుల్ సమావేశంలో పోర్టులు, మౌలిక సదుపాయాలపై ముఖ్యమంత్రి చర్చించనున్నారు.

నాలుగో రోజు పర్యటనలో భాగంగా జూలై 30 తేదీన సీఎం కేపిటా ల్యాండ్, సుమితోమో మిట్సుయి బ్యాంక్, టెమసెక్ సంస్థలతో సీఎం సమావేశం అవుతారు. సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్‌తో సీఎం భేటీ కానున్నారు. జూలై 31 తేదీ సింగపూర్ హోం మంత్రి కే.షణ్ముగంతో పాటు స్థానిక ప్రతినిధులతో సమావేశం కానున్న సీఎం అదే రోజు రాత్రి హైదరాబాద్ కు తిరుగు ప్రయాణం అవుతారు.

ఐదు రోజుల సింగపూర్ పర్యటనలో సీఎం చంద్రబాబు మొత్తం 29 కార్యక్రమాలకు హాజరు కానున్నారు. అందులో 6 ప్రభుత్వ భేటీలు, 14 వన్-టు-వన్ సమావేశాలు. 4 సందర్శనలు, 3 రౌండ్ టేబుల్ సమావేశాలు, 2 డయాస్పోరా, రోడ్‌షో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా ఐటీ, పరిశ్రమలు, అర్బన్ డెవలప్‌మెంట్, క్రీడలు, నౌకాశ్రయాలు, ఫిన్‌టెక్ రంగాల్లో అనేక అంతర్జాతీయ భాగస్వామ్య అవకాశాలపై ముఖ్యమంత్రి చర్చలు జరుపుతారు. ఈ పర్యటన రాష్ట్రానికి అంతర్జాతీయ పెట్టుబడుల రాకకు గేట్‌వేగా నిలవనుంది. క్రీడారంగం అభివృద్ధి, పోర్ట్ ఆధారిత పరిశ్రమల అభివృద్ధికి ముందడుగు పడనుంది.

# లొంగిపోయిన అగ్ర మావోయిస్టులు..

-మొదటిపేజీ తరువాయి

కమలేశ్, ప్రస్తుతం తూర్పు బస్తర్ డివిజనల్ కమిటీకి ఇన్‌చార్జ్‌గా పనిచేస్తూ, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీలో %గ్గాజవీ% హోదాలో ఉన్నారు. చత్తీస్‌గఢ్‌లో పలు ఆపరేషన్లలో వీరు కీలకంగా వ్యవహారించారు. మావోయిస్టు పార్టీ వైఫల్యాలు, కేంద్ర కమిటీ విధానాలపై విసుగు చెంది, ఈ సిద్ధాంతం ఇక చెలామణి అవ్వదని గ్రహించి లొంగిపోయినట్లు మావోయిస్టులు చెప్పారు. కమలేష్‌పై ఆంధ్రప్రదేశ్‌లో రూ.20 లక్షల రివార్డు, అరుణపై రూ.5 లక్షల రివార్డు ఉంది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మీడియాతో మాట్లాడారు. లొంగిపో యిన మావోయిస్టు దంపతులకు తక్షణ ఉపశమనంగా ఒక్కొక్కరికి రూ.20,000 చొప్పున చెక్కులను అందచేశామని తెలిపారు. అల్లురి సీతారామరాజు జిల్లాలో ఆపరేషన్ బృందాలు మావోయిస్టుల ఆయుధాలు, డంప్ స్వాధీనం చేసుకుందని చెప్పుకొచ్చారు. వీటిలో మొత్తం 18 ఆయుధాలు ఉన్నాయని.. రైఫిళ్లు, 606 లైవ్ రౌండ్లు, 37 కిలోల కార్డెక్స్ వైర్లు, ఇతర పరికరాలు ఉన్నాయని వెల్ల డించారు. ఖచ్చితమైన ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఇటీవల ప్రజల్లో బాగా చైతన్యం వచ్చిందని.. పోలీసు బలగాలు ఎప్పటికప్పుడు జాయింట్ ఆపరేషన్‌లు నిర్వహిస్తున్నాయని వెల్లడించారు. ఏపీ పోలీసులు ఫీల్డ్ లెవల్లో బాగా పని చేసి మంచి ఫలితాలు చూపించారని చెప్పుకొచ్చారు. వయలెన్స్ పోతేనే ఎక్కడైనా అభివృద్ధి సాధ్యమవుతుందని.. అందుకే వీటిపై ప్రధానంగా దృష్టి పెట్టామని ఉద్ఘాటించారు. గతంలో లొంగిపోయిన మావోయిస్టులకి కూడా నేడు రివార్డులు అందజేస్తున్నామని ప్రకటించారు. మావోయిస్టులు పునరాలోచన చేయాలని సూచించారు ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా.

హింసాత్మక ఘటనలతో సాధించేదేమీ లేదని స్పష్టం చేశారు. ఏపీ ఇప్పుడు అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఉద్ఘాటించారు. మావోయిస్టులు మీ కుటుంబ సభ్యుల గురించి ఆలోచించాలని సూచించారు. మావోయిస్టులు జన జీవన స్రవంతిలోకి వస్తే... ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ మధ్య కాలంలో ఐదుసార్లు ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయని గుర్తుచేశారు. ఈ ఆపరేషన్లలో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందగా, వారిలో కేంద్ర కమిటీ సభ్యుడు ఉదయ్, ఏపీ మావోయిస్టు కమిటీ సభ్యులు అరుణ, జగన్, డివిజనల్ మావోయిస్టు కమిటీ కార్యదర్శి రమేశ్ ఉన్నారని గుర్తుచేశారు. అలాగే వీరి నుంచి 8 ఆయుధాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. %ఖ+% కేడర్‌లో ఇప్పటివరకు నలభై ఏడుమంది మావోయిస్టులు లొంగిపోయారని చెప్పుకొచ్చారు. విధుల్లో అద్భుత ఫలితాలు సాధించిన పోలీసు అధికారులకు అభినందనలు తెలిపారు. %ఖ+% కేడర్‌లో పనిచేస్తున్న మావోయిస్టులు అందరూ లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. సరెండర్ పాలసీ ప్రకారం మావోయిస్టుల లొంగుబాటుకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ సహకరిస్తోందని అన్నారు. మావోయిస్టులపై ఉన్న రివార్డ్‌తో పాటు, ఇంటి స్థలం, ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తామని తెలిపారు. ప్రస్తుతం మావోయిస్టు పార్టీలో వివిధ రాష్ట్రాల్లో పనిచేస్తున్న ఇరవై మంది ఏపీ వారు ఉన్నారని గుర్తుచేశారు. అందులో అయిదు మంది %గ్గాజవీ% హోదాలో ఉన్నట్లు తమకు సమాచారం ఉందని చెప్పారు. మావోయిస్టులు తమకు లొంగిపోకుండా సోషల్ ప్రాబ్లమ్ అని ఇంకా చెప్పడమనేది సరికాదని.. ఏపీలో ఎక్కడా ఇప్పుడు మావోయిస్టులు లేరని తెలిపారు. ఏపీ అభివృద్ధిలో మావోయిస్టులు భాగస్వామ్యం కావాలని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా విజ్ఞప్తి చేశారు.

**గంజాయి రవాణాను చాలావరకు అరికట్టాం: డీజీపీ హరీష్ కుమార్ గుప్తా**

గంజాయిపై ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా కీలక వ్యాఖ్యలు చేశారు. గంజాయి రవాణా చేసే వారిపై క్విట్ ఎన్డీపీఎస్ కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు. గంజాయి రవాణాను చాలావరకు అరికట్టామని అన్నారు. గంజాయి సాగును పూర్తిగా నివారించి, ప్రత్యామ్నాయ పంటలు వేసేలా ప్రోత్సాహిస్తున్నామని తెలిపారు. ఈ విధానం వల్ల చాలామంది గంజాయికి దూరంగా ఉంటున్నారని చెప్పుకొచ్చారు. ఏపీని గంజాయి రహిత రాష్ట్రంగా మార్చేలా పని చేస్తున్నామని వెల్లడించారు. గంజాయి అమ్మినా, కొన్నా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆధారాలు లేని ఆరోపణలపై తాము స్పందించమని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పేర్కొన్నారు

# బెజవాడ మెట్రో డిటైల్స్

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ, విశాఖ మెట్రో ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ వచ్చింది. జూలై 25న ప్రాజెక్టులకు టెండర్లు పిలుస్తోంది ప్రభుత్వం. ఈ క్రమంలో ప్రజలకు దీనిపై ఆసక్తి నెలకొంది. విజయవాడ మెట్రోలో ఏయే రూట్లలో వెళ్తాయి? విజయవాడ మెట్రోను పరిశీలిస్తే ఇది 66.2 కిలోమీటర్లు. దీన్ని ఫేజ్ 1ం, ఫేజ్ 1ః, ఫేజ్ 2ః మూడు భాగాలు చేశారు.

ఫేజ్ 1ం: గన్నవరం బస్టాండ్ నుంచి విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ వరకు ఉంటుంది. దీని పొడవు 25.9కి.మీ. ఇందులో 23 కిలోమీటర్లు ఎలివేటెడ్ మెట్రో ఉంటుంది. అంటే హైదరాబాద్‌లో ఉన్నట్టు రోడ్డు పైన పిల్లర్లు వేసి ఆ పైన రైలు ట్రాక్ ఉంటుంది. 2.9 కిలోమీటర్ల మేర మాత్రం అండర్ గ్రౌండ్ మెట్రో ఉంటుంది. యోగాశ్రం, గన్నవరం ఎయిర్ పోర్టు, కీసరపల్లి దగ్గర అండర్ గ్రౌండ్ మెంట్రో ఉంటుంది.

ఫేజ్ 1ం రూట్, స్టాప్స్.. గన్నవరం బస్టాండ్, గన్నవరం, యోగాశ్రం, గన్నవరం ఎయిర్ పోర్టు, కీసరపల్లి, వేల్పూరు, గూడవల్లి, శ్రీచైతన్య కాలేజ్, నిడమానూరు రైల్వే స్టేషన్, నిడమానూరు, ఎనికేపల్లి, ఎంబీటీ

సెంటర్, ప్రసాదంపాడు, రామవరప్పాడు రింగ్, గుణదల, పడవలరేవు, మాచవరం డౌన్, సీతారాంపురం సిగ్నల్, బీసెంట్ రోడ్, రైల్వే స్టేషన్ ఈస్ట్, రైల్వే స్టేషన్ సౌత్, పండిట్ నెహ్రూ బస్ స్టేషన్. (అంటే ఒక రకంగా ఇది ఏలూరు రోడ్ రూట్ )

ఫేజ్ 1ః : విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి పెనమలూరు వరకు ఉంటుంది. దీని పొడవు 12.5 కి.మీ. మొత్తం ఎలివేటెడ్ కారిడార్ ఉంటుంది. భూగర్భంలో ఏమీ ఉండదు.

ఫేజ్ 1ం రూట్, స్టాప్స్ : పండిట్ నెహ్రూ బస్టాండ్, విక్టోరియా



మ్యూజియం, మున్సిపల్ స్టేడియం. టిక్కల్ రోడ్, బెంజ్ సర్కిల్, ఆటో నగర్, అశోక్ నగర్, కృష్ణా నగర్, కానూరు సెంటర్, తాడిగడప, పోరంకి,

పెనమలూరు వరకు ఉంటుంది. (అంటే ఇది ఒక రకంగా బందర్ రోడ్ రూట్). ఫేజ్ 1 మొత్తం 38.4 కిలోమీటర్లు

ఫేజ్ 2 : ఫేజ్-2 విషయానికి వస్తే విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి అమరావతి రిజర్వాయర్ స్టేషన్ వరకు ఉంటుంది. దీని పొడవు 27.8 కిలోమీటర్లు. ఇందులో కేవలం 4.7 కిలోమీటర్లు మాత్రమే ఎలివేటెడ్ కారిడార్. మిగిలిన 23.1 కిలోమీటర్ల రైలు మాత్రం అండర్ గ్రౌండ్ లోనే ఉంటుంది. అంటే బస్టాండ్ నుంచి అమరావతిలోకి ఎంట్రీ అయ్యేవరకు ఎలివేటెడ్ రాడార్ ఉంటుంది. అమరావతిలో మొత్తం అండర్ గ్రౌండ్ కారిడార్. ఫేజ్ 2లో కృష్ణానది మీద బ్రిడ్జిని కూడా నిర్మించాల్సి ఉంటుంది. ఫేజ్ 2 రూట్, స్టాప్స్ : విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్, మహానాడు, కృష్ణా కెనాల్ జంక్షన్, పొల్కంపాడు, ఉండవల్లి సెంటర్, ఉండవల్లి, వెంకటపాలెం (తూర్పు), వెంకటపాలెం (పశ్చిమం), తాళ్లాయపాలెం, మందడం, ఉద్ధండరాయునిపాలెం, లింగాయపాలెం, ది స్క్వేర్ స్టేషన్, సెంట్రల్ పార్క్ స్టేషన్, సెరిమోనియల్ స్పేస్ స్టేషన్, అసెంబ్లీ స్టేషన్, ఎఫ్ జీ స్టేషన్, జీహెచ్‌స్టేషన్, అమరావతి రిజర్వాయర్ స్టేషన్

ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ప్రకారం.. విజయవాడ మెట్రో ఫేజ్ 1, ఫేజ్ 2 మొత్తం కలిపి 66.2 కిలోమీటర్లు. ప్రస్తుతం దీంట్లో ఫేజ్ 1 మీద ముందుకు వెళ్లనుంది ప్రభుత్వం. దీనికోసం రూ.10,118 కోట్ల అంచనా వ్యయంతో ప్రాజెక్టుకు టెండర్లు పిలవనుంది. దీన్ని ఎప్పటిలోపు కంప్లీట్ చేయాలి? అనే అంశం టెండర్లలో పొందుపరచనుంది ప్రభుత్వం.

మూడేళ్లలో పూర్తి

మెట్రో రైల్ ప్రాజెక్ట్ ను రానున్న మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి పి. నారాయణ తెలిపారు. 2014 ఏపీ రీఆర్గనైజేషన్ యాక్ట్ ప్రకారం విశాఖపట్టణం, విజయవాడలలో మెట్రో రైల్ ప్రాజెక్టులు చేపట్టాల్సి ఉందన్నారు. ఫీజుబులిటీ రిపోర్టు స్టడీ చేయడానికి ఆరు నెలలు సమయం పట్టిందన్నారు. కేంద్రం అనుమతించిన మేరకు మెట్రో రైల్ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.విశాఖపట్టణంలో మెట్రో రైల్ కు టెండర్లు ఇవ్వడం జరిగిందని, నేడో, రేపో విజయవాడ మెట్రోకు టెండర్లు పిలవటం జరుగుతుందని నారాయణ తెలిపారు. కేంద్రం మెట్రో రైల్ నిర్మాణానికి పాలసీ మార్చిందని మారిన పాలసీ ప్రకారం మెట్రో నిర్మాణం చేపట్టాల్సి ఉందన్నారు. అందుకనుగుణంగా నిన్న జరిగిన కేబినెట్ భేటీలో మెట్రో రైల్ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ వాటాగా 20 శాతం, కేంద్రం వాటాగా 20, మిగతాది కేంద్రం అనుమతితో సాఫ్ట్ లోన్ ను 30 సంవత్సరాల కాలపరిమితితో తక్కువ వడ్డీ రేటుకు అంతర్జాతీయ సంస్థల నుంచి కేంద్రం అందించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం పీజుబులిటీ చేపట్టి మెట్రో రైల్ నిర్మాణాన్ని చేపట్టకుండా పక్కన పడేసిందన్నారు. మా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఈ ప్రాజెక్టును చేపట్టడం జరుగుతుందన్నారు. మెట్రో రైళ్ల నిర్మాణాలను బెంగళూరు, హైద్రాబాద్, నాగపూర్ తదితర ప్రాంతాల్లో చేపట్టడం జరిగిందని నారాయణ తెలిపారు.

## ప్రమాదంలో రాష్ట్ర ఆర్థిక స్థిరత్వం

-మొదటిపేజీ తరువాయి

పన్నేతర ఆదాయాలు) అత్యంత మందగమనం చూపించాయని అన్నారాయన. జీఎస్‌టీ, సేల్స్ టాక్స్ ఆదాయాలు గత సంవత్సరం ఇదే కాలంతో పోల్చితే తక్కువగా ఉన్నాయని తెలిపారు. ఆదాయాలు లేకపోగా శరవేగంగా అప్పులు పెరుగుతున్నాయ్ ప్రభుత్వ విధానాలతో ఏపీ అప్పుల్లో కూరుకుపోయింది మొదటి త్రైమాసికంలో రాష్ట్రంపై ఆర్థిక ఒత్తిడి ఏర్పడింది ఏపీలో ఆర్థిక స్థిరత్వం, నిర్వహణ సరిగా లేనేలేదు విభజనతో మొదలైన సమస్య మరింత తీవ్రరూపం దాల్చింది ఏపీలో అవినీతి విపరీతంగా పెరిగిపోయింది ఖజానాకు రావాల్సిన ఆదాయం రాకుండా పోతోంది పన్ను ఆదాయం, పన్నేతర ఆదాయాలు పేలవంగా ఉన్నాయి గతేడాది త్రైమాసికంతో పోలిస్తే ఈ ఏడాది.. జీఎస్‌టీ ఆదాయాలు, అమ్మకపు పన్ను ఆదాయాలు తక్కువగా ఉన్నాయి కొన్ని శాఖల్లో అత్యంత అధ్వాన్నమైన వృద్ధిరేటు ఉంది రాష్ట్ర సొంత ఆదాయాలు కేవలం 3.47 శాతం మాత్రమే పెరిగాయి కేంద్రం నుంచి వచ్చే ఆదాయాలతో సహా మొత్తం ఆదాయాలు 6.14 శాతం మాత్రమే పెరిగింది అప్పులు మాత్రం మూడు నెలల్లో ఏకంగా.. 15.61శాతం వేగంతో పెరిగాయి ఇది ఏపీపై ఆర్థిక ఒత్తిడికి సంకేతం అని జగన్ అన్నారు. అలాగే.. చంద్రబాబు ప్రభుత్వం ఖర్చులు, సొంత ఆదాయాలపై కాకుండా అప్పులపై ఆధారపడుతున్నాయని, ఇది ఆర్థిక స్థిరత్వానికి ప్రమాదకరంగా మారిందని జగన్ అభిప్రాయపడ్డారు. వైఎస్సార్‌సీపీ హయాంలో అప్పులపై చంద్రబాబు చేసిన తప్పుడు లెక్కల ప్రచారం(రూ.14 లక్షల కోట్లంటూ..) గురించి తెలిసిందే. అంతేకాదు.. ఆ సమయంలో ఏపీ మరో శ్రీలంక అయిపోతోందంటూ గగ్గోలు పెట్టారాయన. అయితే మొత్తంగా జగన్ ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో చేసిన అప్పులు రూ.3,39,580 కోట్లు మాత్రమేనని కూటమి ప్రభుత్వంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. ఇంకోవైపు.. ప్రతీ మంగళవారాన్ని అప్పుల వారంగా మార్చేసుకున్న చంద్రబాబు, కేవలం 12 నెలల్లోనే 1,37,546 లక్షల కోట్ల అప్పు చేయడం విశేషం.

## ఏపీ మద్యం కేసు..

## నిందితుల నివాసాల్లో సిట్ సోదాలు

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో దూకుడు పెంచారు సిట్ అధికారులు. హైదరాబాద్‌లో శనివారం జులై 24) పలు ప్రాంతాల్లో కీలక సోదాలు నిర్వహించారు. జగన్‌కు చెందిన భారతీ సిమెంట్స్‌లో సోదాలు ప్రారంభించారు సిట్ అధికారులు. సిట్ ఇప్పటికే అరెస్టు చేసిన బాలాజీ గోవిందప్ప భారతీ సిమెంట్స్‌లో డైరెక్టర్‌గా ఉండటంతో ఆ కంపెనీలో సోదాలు చేపట్టారు. రాజ్ కసిరెడ్డికి చెందిన రీసోర్స్ వన్ కంపెనీలో కూడా సిట్ సోదాలు చేశారు. ఇప్పటికే అరెస్టు అయిన చాణక్యకు చెందిన టీ గ్రిల్ రెస్టా రెంట్‌లో కూడా సోదాలు ప్రారంభించారు సిట్ అధికారులు. కార్యాలయాల్లో సోదాలతో పాటు ఎవరెవరూ ఎక్కడెక్కడ సమావేశం అయ్యారు, ఎన్నిసార్లు భేటీ అయ్యారనే అంశాలపై సాంకేతిక ఆధారాలతో సిట్ అధికారులు సోదాలు నిర్వహించారు. బంజారాహిల్స్ భారతి సిమెంట్ కార్యాలయంలో తనిఖీలు కొనసాగుతున్నాయి. భారతి సిమెంట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసులో డాక్యుమెంట్లని సిట్ అధికారులు పరిశీలిస్తున్నారు. ఆరుమందితో కూడిన సిట్ బృందం సోదాలు నిర్వహిస్తున్నారు. ఏపీ లిక్కర్ స్కాం భారతి సిమెంట్ కేంద్రంగా నడిచిందని అనుమానాలు రావడంతో అధికారులు తనిఖీలు చేపట్టారు. రూ.3500 కోట్ల స్కామ్ వ్యవహారంలో విచారణ కొనసాగుతోంది. హైదరాబాద్‌లో ఆరు డెన్లకు భారతి సిమెంట్ నుంచే ముడుపులు తరలించినట్లు గుర్తించారు. భారతీ సిమెంట్‌లో మద్యం సరఫరా కంపెనీలు, డిస్టలరీల యజమానులతో సమావేశాలు నిర్వహించినట్లు అధికారుల విచారణలో తేలింది. ఈ సమావేశాల అనంతరం ముడుపులను భారతీ సిమెంట్ కంపెనీలో అందజేసినట్లు సిట్ అధికారులు గుర్తించారు.

## రాబోయే రెండు రోజులు ఏపీలో వర్షాలే.. వర్షాలు

విశాఖపట్నం: వాయుగుండం క్రమంగా బలహీనపడి ప్రస్తుతం జార్ఖండ్ పరిసర ప్రాంతంలో కొనసాగుతుంది. ఇది మరింతగా బలహీన పడుతోందని విశాఖపట్నం వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఉత్తర బంగాళఖాతంపైన ఉన్న ఉపరితల ఆవర్తనం అల్పపీడనంగా మారిందని వెల్లడించారు. మరోవైపు విదర్భ నుంచి చత్తీస్‌ఘడ్ మీదుగా ఉత్తర బంగాళఖాతం వరకు ద్రోణి కొనసాగుతోందని వివరించారు. వీటి ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే రెండు రోజులు పలుచోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. ఒకటి, రెండు ప్రాంతాల్లో భారీ నుంచి అతీ భారీ వర్షాలు పడే ఆవకాశం ఉందని విశాఖపట్నం వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. శ్రీకాకుళం, అల్లూరి, మన్యం, ఏలూరు జిల్లాలో శనివారం భారీ నుంచి అతీ భారీ వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పారు. ఉత్తరకోస్తాలో విస్తారంగా వర్షాలు పడే అవకాశం ఉందని... ఒకటి రెండుచోట్ల అతీభారీ వర్షాలు కురుస్తాయని అన్నారు. దక్షిణ కోస్తాలో పలుచోట్ల వర్షాలు పడతాయని... ఒకటి, రెండుచోట్ల భారీ వర్షాలు పడతాయని తెలిపారు. ఉత్తరకోస్తా తీరం వెంట బలమైన ఈదురు గాలులు ఉంటాయని... ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని, మత్స్యకారులు వేటకు వెళ్లకూడదని విశాఖపట్నం వాతావరణ శాఖ అధికారులు సూచించారు.

## వందనం...అయోమయం

-మొదటిపేజీ తరువాయి

తల్లుల ఖాతాల్లోకి తల్లికి వందనం నగదు ఇంకా జమకాక పోవడంతో తల్లిదండ్రులు రాష్ట్ర వ్యాప్తంగా అనేక జిల్లాల్లో ఆందోళన చెందుతున్నారు. గ్రామ సచివాలయం సిబ్బందికి వెళ్లి ఫిర్యాదు చేసినా తాము ఫిర్యాదును రెయిజ్ చేశామని, కొద్దిరోజులు ఓపిక పట్టాలని సచివాలయ సిబ్బంది చెబుతున్నారు.అయినా సరే తల్లికి వందనం పథకం నగదు జమ కావడంతో ఆలస్యం అవుతుండటంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన సూపర్ సిక్స్ లో ఒకటైన తల్లికి వందనం పథకం ఇంకా కొంతమంది తల్లుల ఖాతాలోకి జమ కాక పోవడాన్ని ప్రశ్నిస్తున్నారు.సచివాలయం దగ్గరికి వెళ్లి తల్లికి వందనం నగదు మాకు జమ కాలేదని అడిగితే కొంతమందికి విద్యుత్తు బిల్లు మూడు వందల యూనిట్లు దాటడం అని చూపిస్తుందని చెబుతున్నారు. అయితే అత్యధికంగా వచ్చిన విద్యుత్తు బిల్లులకు సంబంధించి విద్యుత్తు శాఖ అధికారుల వద్దకు వెళ్లి అడిగితే వారు మాత్రం అక్కడ అప్ డేట్ అయిందని చెబుతున్నారు. తల్లిదండ్రులు కరెంట్ ఆఫీస్ లో క్లియరెన్స్ సర్టిఫికెట్ తీసుకుని మరలా సచివాలయం దగ్గరికి వచ్చి సమర్పించినా కానీ నగదు జమ కావడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సచివాలయంలో ఇంకా నగదు ఎందుకు జమ కాలేదని అడిగితే తాము గ్రీవెన్స్ పెట్టామని, అది అలాగే ఉందని చెబుతున్నారు. విద్యుత్తు శాఖ సిబ్బంది దీనికి సంబంధించిన డేటా ప్రభుత్వానికి ఇంకా అందించారో లేదు తెలియదంటున్నారు. గ్రీవెన్స్ లో మాత్రం కంప్లైంట్ అలాగే ఉండటంతో నగదు జమ కావడం లేదు. దీనిపై ప్రజాప్రతినిధులతో పాటు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఇంటికి వస్తున్న ఎమ్మెల్యేలను నిలదీస్తున్నారు

## పెద్ద ప్రయత్నంలో సీఎం

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భారీ ఆశలు పెట్టుకున్నారు. ఇప్పుడే నిర్మాణపనులు ప్రారంభమయ్యాయి. ప్రధానినరేంద్ర మోదీ రీ లాంచ్ చేసిన తర్వాత అమరావతి పనులు వేగం అందుకున్నాయి. ఇక ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దేందుకు చంద్రబాబు అన్ని రకాలుగా ప్రయత్నిస్తున్నారు. శాశ్వత భవనాల నిర్మాణాన్ని మొదటిదశ పనులను మూడేళ్లలో పూర్తి చేయాలని నిర్ణయించారు. ఇక ఈ లోపు అమరావతికి అవసరమైన సొబగులు అద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ప్రధానంగా అంతర్జాతీయ ప్రమాణాలతో రాజధాని ఉండేందుకు చంద్రబాబు డ్రీమ్ ప్రాజెక్టుకు వేగంగా అడుగులు పడుతున్నాయి.అందులో భాగంగా అమరావతిలో అంతర్జాతీయ ఎయిర్ పోర్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నారు. ప్రస్తుతం విజయవాడకు గన్నవరం ఎయిర్ పోర్టు ఉన్నప్పటికీ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అమరావతిలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అలాగే అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంను నిర్మించాలని కూడా డిసైడ్ అయ్యారు. ఇందుకోసం మరో నలభై వేల ఎకరాల భూమిని రైతుల నుంచి సేకరించే లక్ష్యంగా అడుగులు పడుతున్నాయి. రైతులతో ప్రభుత్వం చర్చలు జరుపుతుంది. రైతులు కూడా తమ భూములను ల్యాండ్ పూలింగ్ కింద ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారు. అదే జరిగితే మొత్తం డెబ్భయి వేలఎకరాల్లో రాజధాని అమరావతి నిర్మాణం జరుగుతుంది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.